

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 210 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, నవంబర్,5, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## ఎడారి నగరంలో ఐపీఎల్-2025 మెగా వేలం..!

- ఇటీవలే రిటెన్షన్ జాబితాలు ప్రకటించిన ఐపీఎల్ ఫ్రాంచైజీలు
- పెద్ద సంఖ్యలో ఆటగాళ్ల విడుదల
- నవంబరు చివరి వారంలో ఐపీఎల్ వేలం!




న్యూఢిల్లీ, నవంబర్,4 :
ఐపీఎల్-2025 సీజన్ కోసం ఆటగాళ్ల మెగా వేలం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇటీవలే ఐపీఎల్ ఫ్రాంచైజీలు రిటెన్షన్ జాబితాలు ప్రకటించడం, పలువు రు స్టార్ ఆటగాళ్లను జట్ల నుంచి రిలీజ్ చేయడం వంటి పరిణామాలతో... ఈసారి వేలం ప్రక్రియ మహా రంజుగా సాగనుంది. కాగా, ఐపీఎల్ మెగావేలం-2025 ఈ ఏడాది డిసెంబరులో ఉంటుందని నిన్న మొన్నటి వరకు వార్తలు వచ్చాయి. తాజాగా అందిన సమాచారం ప్రకారం ఐపీఎల్ వేలం ఈ నెలాఖరులో జరగనుంది. సౌదీ అరేబియా రాజధాని నగరం రియాద్ ఈ వేలం కార్యక్రమానికి ఆతిథ్యమివ్వ నుందని తెలుస్తోంది.

# రైతులు, ప్రజలను కలవనున్న రేవంత్



- ఈ నెల 8వ తేదీ నుంచి మూసీ పరీవాహక ప్రాంతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర
- మూసీ ప్రక్షాళన నేపథ్యంలో పాదయాత్రకు ప్రాధాన్యత
- యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోనున్న సీఎం
- రైతులు, ప్రజలను కలవనున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్,4, తెలంగాణ పత్రిక :
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 8వ తేదీ నుంచి పాదయాత్ర చేపట్ట నున్నారు. మూసీ ప్రక్షాళన నేపథ్యంలో ఆయన పాదయాత్రకు మరింత ప్రాధాన్య త ఏర్పడింది. నవంబరు 8న రేవంత్ రెడ్డి పుట్టినరోజు కాగా... ఆ రోజు న యాద గిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం అనంతరం ఆయన వలి గొండ మండలంలోని మూసీ గ్రామాల్లో పాదయాత్ర చేపట్టనున్నారు. పాదయాత్ర సమయంలో మూసీ పరీవాహక ప్రాంతంలోని రైతులు, ప్రజలను రేవంత్ రెడ్డి కలవనున్నారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకోనున్నారు. వారి నుంచి సల హాలు, సూచనలు కూడా స్వీకరిస్తారు. ఈపాదయాత్రలో జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొననున్నారు.

## మార్చి లోపు బకాయిలు చెల్లిస్తాం..

### మాజీ సర్పంచ్‌ల బకాయిలపై ప్రకటన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

- సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవరం లేదన్న మంత్రి
- వారి బకాయిలకు ప్రభుత్వమే గ్యారెంటీ అని హామీ
- మార్చి లోపు బకాయిలు చెల్లిస్తామన్న మంత్రి



హైదరాబాద్,నవంబర్,4, తెలంగాణ పత్రిక :
మాజీ సర్పంచ్‌ల బకాయిలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవస రం లేదని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి బకాయిలకు ప్రభుత్వమే గ్యారెంటీ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాజీ సర్పం చ్‌లు రాజకీయ పార్టీల ఉచ్చులో పడవద్దని సూచించారు. సర్పంచ్‌లకు వచ్చే మార్చిలోపు బకాయిలు చెల్లిస్తా మని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని... కానీ, ఆనాడు సర్పం చ్‌ల ఆత్మహత్యలకు కారణమైన వారే ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. భారీ వర్షాల కారణంగా వరదలు వచ్చినప్పుడు మన వద్ద రూ.10 వేల కోట్ల నష్టం సంభవిస్తే... కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందన్నారు.

## త్వరలో రేషన్ కార్డుల జారీ

- ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన
- పేదవారు, బహు పేదవారి కేటగిరీ కింద
- తొలుత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న మంత్రి
- త్వరలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని వెల్లడి
- రెండో విడతలో రేషన్ కార్డు ఉంటేనే ఇళ్లు ఇస్తామని స్పష్టీకరణ...



హైదరాబాద్, నవంబర్,4, తెలంగాణ పత్రిక :
ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రేషన్ కార్డు లేకపోయినప్పటికీ పేదవారు, బహు పేద వారికేటగిరీ కింద మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. త్వరలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని వెల్లడించారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలన్నారు. అప్పుడే స్థానిక పరిస్థితులపై పట్టు కలిగి ఉంటారన్నారు. సాధ్యమైనంత త్వరగా వారు పని చేస్తున్న గ్రామంలోనే ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల అజమాయిషీ ఉండాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో పెన్షన్‌కు అర్హులైన వికలాంగులను గుర్తించాలన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కమిషన్ ఏర్పాటు

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆర్.కృష్ణయ్య
- కృష్ణయ్య, దానం నాగేందర్ ఆధ్వర్యంలో సీఎంను కలిసిన బీసీ సంఘాల నేతలు
- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘాల నేతలు



హైదరాబాద్,నవంబర్,4, తెలంగాణ పత్రిక :
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో బీసీ సంఘాల నేతలు కలిశారు. మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో పలువురు బీసీ సంఘాల నేతలు సీఎంను కలిశారు. ముఖ్యమంత్రికి వారు శాలువా కప్పి సన్మానించారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బి.వెంకటేశం తదితరులతో సీఎం నిన్న రాత్రి సమావేశమయ్యారు. ప్రత్యేక కమిషన్ ఏర్పాటుపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఆగ్రాలో కుప్పకూలిన మిగ్-29 యుద్ధ విమానం

పంజాబ్‌లోని అదంపూర్ నుంచి ఆగ్రాకు వెళ్తున్న జెట్ ఫైటర్
ఆగ్రా సమీపంలో పొలాల్లో కుప్పకూలిన విమానం - సురక్షితంగా బయటపడిన పైలెట్



ఆగ్రా,నవంబర్,4 : ఉత్తర ప్రదేశ్‌లోని ఆగ్రా సమీపంలో మిగ్-29 జెట్ ఫైటర్ విమానం కూలిపోయింది. ఈ మేరకు అధికారులను ఉటంకిస్తూ ఏఎన్ఐ మీడియా సంస్థ వెల్లడించింది. ఈ మిగ్-29 విమానం పంజాబ్‌లోని అదంపూర్ నుంచి ఆగ్రాకు వెళుతోంది. అయితే ఆగ్రా సమీపంలో ఈ విమానం పొలాల్లో కూలిపోయింది. విమానంలో మంటలు చెలరేగాయి. అయితే పైలట్ మాత్రం సురక్షితంగా బయటపడ్డాడు. పొలాల్లో పడిన విమానం నుంచి మంటలు వస్తుంటే స్థానికులు అక్కడ గుమికూడిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

# హరీశ్ రావు అరెస్ట్

- మాజీ సర్పంచ్‌ల నిరసనకు హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతల మద్దతు
- హరీశ్ రావును, బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అన్యాయంగా అరెస్ట్ చేశారంటూ స్టేషన్ ఎదుట నిరసనకు దిగిన హరీశ్ రావు



హైదరాబాద్,నవంబర్,4, తెలంగాణ పత్రిక :
మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. మాజీ సర్పంచ్‌ల నిరసనకు ఆయన మద్దతు తెలిపారు. హైదరాబాద్‌లోని తిరుమలగిరి రోడ్డుపై హరీశ్ రావు,బీఆర్ఎస్ నాయకులు నిరసనకు దిగారు. విషయం తెలియడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు హరీశ్ రావును, ఇతర బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. తమను అన్యాయంగాఅరెస్ట్ చేశారంటూవారు స్టేషన్ ఎదుటకూడా నిరసనకు దిగారు. ఈ సందర్భంగాహరీశ్ రావు మాట్లాడుతూ... మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేసి నిర్బంధించడం దుర్మార్గమైన చర్యఅన్నారు. అర్ధరాత్రి పూట దొంగలను, టెర్రరిస్టులను అరెస్ట్ చేసినట్లు మాజీ సర్పంచ్ లను అరెస్ట్ చేయడమేమిటని ప్రశ్నించారు. సర్పంచ్‌లమీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు చేసి,భార్య పిల్లల ఒంటి మీదున్న మీద బంగారం అమ్మిమరీ వారు పనులు చేశారన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగితే ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తోందని ధ్వజమెత్తారు. కేసీఆర్‌సీఎంగాఉన్నప్పుడు గ్రామాలఅభివృద్ధికి సర్పం చ్‌లు ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. ఉత్తమమైన గ్రామా లకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు.

## తెలంగాణలో.. టెట్ నోటిఫికేషన్ విడుదల

- నోటిఫికేషన్‌ను విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ
- ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష
- టెట్ పేపర్-1కు డీఈడీ, టెట్ పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు

హైదరాబాద్,నవంబర్,4, తెలంగాణ పత్రిక :
తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవ చ్చు. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లై న్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం గతంలో తెలిపింది. అందులో భాగంగానే ఈ ఏడాది మే 20 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించిన విష యం తెలిసిందే. ఇప్ప టికే ఫలితాలు కూడా విడుదల అ య్యాయి. ఇక రెండో టెట్ కు నవంబర్‌లో నోటిఫికేషన్ జారీ చేస్తామని గతంలో ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో నే ఈరోజు నోటిఫి కేషన్ విడుదల చేసింది. టెట్ పేపర్-1కు డీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు కాగా... టెట్ పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు.

# హైదరాబాద్ లో కోటి దీపోత్సవం..

- ఈ నెల 9 నుంచి 25 వరకు ఎన్టీవీ- భక్తి టీవీల ఆధ్వర్యంలో నిర్వహణ
- ఎన్టీఆర్ గ్రౌండ్స్ లో రోజూ సాయంత్రం దీపోత్సవం - చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్,4, తెలంగాణ పత్రిక :
ఏటా కార్తీక మాసంలో హైదరాబాద్ లో జరిగే కోటి దీపోత్సవ మహాయజ్ఞం ఈ నెల 9న ప్రారంభం కానుంది. నగరంలోని ఎన్టీఆర్ గ్రౌండ్స్ లో ప్రతీ రోజు సాయంత్రం 5.30 గంటలకు నవంబర్ 25వ తేదీ వరకు కొనసాగనుంది. ఎన్టీవీ-భక్తి టీవీ యాజమాన్యం ఈ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. దీపపు కాంతులు, వేద పండితులు, స్వామీజీల ప్రవచనామృతాలు, ప్రత్యేక అర్చనలు, దేవదేవుల కల్యాణాలు, లింగోద్భవం, కల్యాణ కమనీయాలతో రోజుకో ప్రత్యేక కార్యక్రమంతో




వీక్షకులను భక్తి పారవశ్యంలో ముంచెత్తనుంది. ఏటా వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. శివకేశవులని ఒకే వేదికపై కోటీదీపాల మధ్య దర్శించుకునే యోగమే కోటి దీపోత్సవం అని చెప్పారు. ఈ దీపయజ్ఞంలో వివిధ పీఠాధిపతులు, మహాయోగులు, ఆధ్యాత్మికవేత్తలు ప్రవచనాలు చెబుతారని తెలిపారు.

## ఏళ్లుగా రాజకీయాల్లో ఉండి అవమానాలు ఎదుర్కొంటున్నాం

- కాంగ్రెస్‌లో చేరికలపై మరోసారి స్పందించిన సీనియర్ నేత జీవన్ రెడ్డి అధికారంలోకి రావడానికి మేం కష్టపడితే ఇప్పుడు
- నోటికాడి పళ్లెం లాక్కున్నట్లుగా ఉందని వ్యాఖ్య
- కాంగ్రెస్‌లో చేరే ఎమ్మెల్యేల కోసం పాతవారిని పక్కన పెట్టవద్దన్న సీనియర్ నేత
- ఏళ్లుగా రాజకీయాల్లో ఉండి అవమానాలు ఎదుర్కొంటున్నామని ఆవేదన



హైదరాబాద్,నవంబర్,4, తెలంగాణ పత్రిక :
కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి తాము,కార్యకర్తలం ఎంతో కష్టపడితే నోటికాడి పళ్లెం లాక్కున్నట్లుగా తమ పరిస్థితి మారిందని సీనియర్ కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో చేరే ఎమ్మెల్యేల కోసం పాతవారిని పక్కనపెట్టడం సరికాదని పార్టీ పెద్దలకు సూచించారు. తాముఎన్నోఏళ్లుగా రాజకీయాల్లో ఉండి...ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామన్నారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు పదేళ్లు సర్వ శక్తులు ఒడ్డారన్నారు.

**ముఖ్యమంత్రికి జీవన్ రెడ్డి లేఖ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన్యాయపరమైనచిక్కులు తలెత్తకుండా ఉండేందుకుతెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగాఏర్పాటు చేసిన కమిషన్‌పై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు




**హుజురాబాద్ నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)**రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నాడు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జీడి మల్లేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎం ఎస్ పి (మినిమం సపోర్ట్ ప్రైస్) ధరకు 500 రూపాయలు బోనస్ కలిపి కొంటామని చెప్పి అధికారంలోకి వచ్చాక నేడు సన్న రకం వరి ధాన్యాన్నికి మాత్రమే 500 రూపాయల బోనస్ ఇస్తామని దొడ్డు రకం వరి ధాన్యానికి బోనస్ ఇవ్వలేమని చెప్పి రైతులను మోసం చేశారని జీడి మల్లేష్ మండిపడ్డాడు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా దొడ్డు రకం వరి ధాన్యానికి కూడా 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, కానీ వరి కోతలు ప్రారంభమై రైతులు దిక్కుతోచని స్థితిలో తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు వరి ధాన్యం అమ్ముకునే దుస్థితి రాష్ట్రంలో తయారైందని, దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడమేనని మల్లేష్ ఆరోపించారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అన్నకి ఇది నిదర్శనం అని అన్నారు. వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ప్రతి గింజలు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించి, గన్ని సంచులు, సుతిలు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మల్లేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ కోరే రవీందర్ పల్లపు రవి మేక సుధాకర్ రెడ్డి ఇటికాల స్వరూప మోడం రాజు బూరుగుపల్లి రామ్ రాచపల్లి ప్రశాంత్ ఏ రామస్వామి ముకుందం సుధాకర్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ యాంసాని సమ్మయ్య ఏ సృజన శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వీడాలి మంచి సమాజం నిర్మించాలి”







ప్రతి ఒక్కరు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనీ, ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగించాలని మత్తును వీడాలనీ మంచి సమాజం నిర్మాణం కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. వనజ కుమారి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 4ప్రభుత్వ ఎల్లారెడ్డిపేట మండలంలోని జూనియర్ కళాశాలలో సాయంత్రం ప్రహరీ క్లబ్ , జాతీయ సేవా పథకం, పోలీసు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పొగ తాగడం వల్ల నోరు, గొంతు, ఊపిరి తిత్తుల క్యాన్సర్ వ్యాధితో పాటు 13 రకాల ఇతర క్యాన్సర్లు వస్తాయనీ మానుకోవాలనీ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని అన్నారు లైన్స్ క్లబ్ మెంబర్ దుంపెన రమేష్ మాట్లాడుతూ మద్యం సేవిస్తే కాలేయం, క్లోమం దెబ్బ తింటాయనీ, సంబంధాలు దెబ్బ తింటాయి అనీ , డ్రగ్స్ తీసుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని మానుకోవాలనీ ఆరోగ్యం కాపాడుకోవాలని నశాముక్తి భారత్ కావాలనీ మెడిటేషన్ చేయాలి విలువలు నేర్చుకోవాలనీ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. వనజ కుమారి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, లైన్స్ క్లబ్ మెంబర్ దుంపెన రమేష్, ఉపన్యాసకులు క్యాతం సత్యనారాయణ, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, ఆర్. గీత ,కొడి ముంజ సాగర్, చిలుక ప్రవళిక, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, షాహినా సుల్తానా విద్యార్థులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లోని 3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న

## జనరల్ వైకుంఠ దామం పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 4( తెలంగాణ పత్రిక )** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం డివిజన్లోని మూడు కోట్ల వ్యయం తో చేపడుతున్న వైకుంఠధామం పనులను జిహెచ్ఎంసి అధికారులు డి ఈ వెనల్ కుమార్ గౌడ్ ,ఏఈ వినీత రావు తో కలిసి పర్యవేక్షించడం జరిగిందిఅనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ వచ్చే వారంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే వైకుంఠధామం శంకుస్థాపన కార్యక్రమం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో చర్చించి శంకుస్థాపన కార్యక్రమాన్ని లాంచనంగా చేపడతామని తెలిపారు,చిల్కానగర్ జనరల్ స్మశాన వాటికలో మూడు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులలో ఎటువంటి నాణ్యత లోపాలు లేకుండా ఉండే విధంగా, లేటెస్ట్ టెక్నాలజీతో అన్ని వసతులు ఉండే విధంగా– ఏర్పాటు చేస్తున్నామని తెలుపుతూ వైకుంఠధామం నిధులకు ప్రత్యేక చొరవ తీసుకొని నిధుల కేటాయింపు చేసే విషయంలో పెద్ద ఎత్తున సహకరించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారుకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి , కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, మల్లికార్జున్ నగర్ అధ్యక్షులు అశోక్ చారి, బొల్లం లక్ష్మణ్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ కాంట్రాక్టర్ చంద్రశేఖర్ మొదలగువారు పాల్గొన్నారు,

## పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్

## చేస్తూ సీఎం క్యాం కార్యాలయం ముట్టడి కి పిలుపు

### తాజా మాజీ సర్పంచుల అరెస్టు సరికాదు

### ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అని

### తాజా మాజీ సర్పంచు లు ప్రభుత్వానికి హెచ్చరిక




**మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 4** వెల్దుర్తి మండల వ్యాప్తంగా తాజా మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు తమకు రావలసిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజు చలో సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచులు పిలుపునిచ్చారు ఈ నేపథ్యంలో తెల్లవారుజామునే తాజా మాజీ సర్పంచులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ అక్రమ అరెస్టులను తాజా మాజీ సర్పంచులు ఖండించారు ఉద్యమాన్ని అంచు వేయడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కక్ష సాధింపు చర్య చేపట్టడం చాలా బాధాకరమని బస్వాపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ ధర్మారం మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి జలాల్పూర్ మాజీ సర్పంచ్ కృష్ణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 4):** ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. అందులో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ వైరా రోడ్డు ఎస్.ఆర్ గార్డెన్స్ లో నిర్మల హైస్కూల్ సూరపనేని శేషుకుమార్(లేటు)–నిర్మల కుమారుడు యోగిరామ్–నవీన వివాహ వేడుకకు నామ, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వర రావు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ లో పార్క్ రెస్టారెంట్ లో ఖమ్మం పిఆర్ ఈఈ గుర్రాల వెంకటరెడ్డి మనవడు రిధాన్ రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుక లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, నామ సేవ సమితి సభ్యులు రాజేష్, రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# కుల మార్పిడి చేస్తేఅధికారులపై క్రిమినల్ కేసులు పెడతాం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి5** మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలో మదారి కురువ ( ఎస్సి ) కులమునకు చెందినవారు స్థానిక తహసిల్దార్ తిరుపతయ్యను సోమవారం మహ్మదాబాద్ మండల తాహ సిల్దార్ కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కుల గణన కార్యక్రమంలో కురువ మదారి లేదా మదాసి కురువ కులస్తులను ఇతర కులాలలో చేరిస్తే అట్టి ఉద్యోగి పైన చట్టపరంగా సెక్షన్ 167 169 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తాం అని వినతి పత్రాన్ని సమర్పించారు. దీనితోపాటు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపిన ప్రతులు కూడా మండల తాహ సిల్దార్ కి అందజేశారు. 1950 రాజ్యాంగంలో గుర్తించబడినప్పటికీ ఇప్పటివరకు కుల ధ్రువీకరణము పొందని ఏకైక కులము మదాసి కురువ కులము అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మదారి కురువ నాయకులు బేడీ గోపాల్, రాములు,తిరుపతయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాటిబండ్ల కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 4):** ఖమ్మం కార్పొరేషన్ బ్యాంక్ కాలనీకి చెందిన ప్రముఖ డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్ మాతృమూర్తి పాటిబండ్ల రాణి ప్రమీల ఆదివారం ఉదయం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి చేరుకుని రాణి ప్రమీల చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుని, సుదర్శన్, రత్నాకర్ మరియు ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, పాటిబండ్ల ప్రసాద్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# చెక్ అందజేసిన కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి

**దుబ్బాక ప్రతినిధి,నవంబర్04(తెలంగాణ పత్రిక):**దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లపూర్ రెండవ వార్డ్ లో సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డ్ కౌన్సిలర్ గొనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి ఆ వార్డుకు చెందిన బాధితుడు తొగుట ఆగయ్య కు రు 20500 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ పథకం చాలా ఉపయోగకరంగా ఉంది అన్నారు.గత ప్రభుత్వం రైతులను ఎంతో ఆదుకుందన్నారు.రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి రోజులు గడుస్తున్నా వడగాల్లు అకాల వర్షాలు కురవడంతో రైతులు ఎంతో నష్టపోతున్నారనిఅన్నారు. ప్రజా పాలన అంటే ఇదేనా కాంగ్రెస్ పాలనలో రైతులు ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తొగుట శ్రీను తదిరులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంతెలంగాణ పత్రిక** నవంబర్ 4 మండలం లోని గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ నూతన గృహప్రవేశం చేయగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. మర్రి శ్రీనివాస్ మరియు తన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో నిండు నేరాలు చల్లగా ఉండాలని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దీవించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దొమ్మాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుబండారి
బాల్ రెడ్డిసద్ది లక్ష్మారెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సాహెబ్, గోగూరి శ్రీనివాస్ రెడ్డి, పందిర్ల సుధాకర్, కేతిరెడ్డి జగన్ రెడ్డి, మేడిపల్లి దేవానందం, షేకు గౌస్ బాయ్, చీటి లక్ష్మణరావు, వర్స కృష్ణారి, గుండారపు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చైతన్య నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీ కిలో తాగు నీరు

## పంపును ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ అక్టోబర్ 4 ( తెలంగాణ పత్రిక)** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీలో మౌలిక వస్తువుల కల్పనలో భాగంగా తాగునీరు పంపును ప్రారంభించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచినీరు విడుదల చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ వేణు గోపాల్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ పత్రిక

## సంపాదకీయం

# ఆరని చిచ్చు...!

ఇతరుల కొంపలు తగలబెట్టి.. ఆ మంటల్లో చలికాచుకునే దుర్మార్గ వైఖరి అగ్రరాజ్యంగా చెప్పుకుంటున్న అమెరికాది. లెబనాన్‌పై ఆదివారం తెల్లవారుజామున వందలాది యుద్ధ విమానాలతో ఇజ్రాయిల్ విరుచుకుపడటంతో ఇది ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తుందన్న భయాందోళనలు సర్వత్రా నెలకొన్నాయి. పశ్చిమాసియాలో చెలరేగుతున్న మంటలను మరింత ఎగదోసి, ఆ ప్రాంతం మొత్తాన్ని తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలన్న అమెరికా కుట్రలో భాగమే ఇది! హిజ్బుల్లా కూడా దీటుగానే జవాబిచ్చింది. మరోవైపు ఇరాన్‌సహా పలు దేశాలు లెబనాన్‌కు అండగా నిలిచేందుకు సిద్ధమయ్యాయి. ఈ తరుణంలో తాత్కాలికంగానైనా ఇరుపక్షాలు వెనక్కి తగ్గడం కొంత ఉపశమనం. గాజాపై ఇజ్రాయిల్ మారణహోమం మొదలు పెట్టి దాదాపు 11 నెలలు కావస్తోంది. ప్రత్యక్షంగా జరిపిన దాడుల్లో 40 వేల మందికిపైగా మరణించగా, వారిలో 18.4 శాతం మంది మహిళలు, 41.1 శాతం మంది పిల్లలు. ఇజ్రాయిల్ వైమానిక, భూతల దాడుల్లో చనిపోయిన వారితో బాటు, ఆహారం, మందులు వంటి మానవతా సరఫరాలను అందకుండా చేయడం ద్వారా ఆకలి, వ్యాధుల బారిన పడి చనిపోయినవారు, వైద్యసేవలు సకాలంలో అందక మరణించినవారు ఇవన్నీ కలుపుకుంటే మృతుల సంఖ్య లక్షా 80 వేల పైమాటేనని లండన్ నుంచి వెలువడే సుప్రసిద్ధ మెడికల్ జర్నల్ 'లాన్సెట్' వెల్లడించింది. అత్యవసర మందులు, ఆహారం కోసం వెళ్లిన వారిని సైతం హత్య చేయడం. ఆహార ట్రక్కులను అడ్డుకోవడం వంటి ఇజ్రాయిల్ దాష్టీకాల వల్ల ఇప్పుడు పోలియో విజృంభిస్తోందని ఐరాస సైతం ఆందోళన వ్యక్తం చేస్తోంది. హమాస్‌ను అంతమొందిస్తామని, బందీలను విడిపిస్తామని ప్రగల్భాలు పలికిన నెతన్యాహు ఈ పదకొండు మాసాల్లో వీటిలో ఏ ఒక్కటీ సాధించలేకపోయారు. హమాస్‌ను అంతమొందించడం అసాధ్యమని సాక్షాత్తూ ఇజ్రాయిల్ సైనిక కమాండరే చెప్పారు. హమాస్‌ను సాకుగా చూపి పాలస్తీనాను మొత్తం ఆక్రమించుకోవాలన్నది ఇజ్రాయిల్ అసలు పన్నాగం. ఇజ్రాయిల్‌ను పావుగా చేసుకుని ఇరాన్, సిరియా, లెబనాన్‌లను యుద్ధంలోకి లాగాలన్నది అమెరికా వ్యూహం. ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగితే అంతకాలం తన పదవిని పదిలంగా కాపాడుకోవచ్చన్నది ఫాసిస్టు నెతన్యాహు తలంపు. అందుకే ఈ మారణహోమాన్ని నిరంతరం కొనసాగేలా అమెరికా, నెతన్యాహు ఇద్దరూ చూస్తున్నారు. గత ఏడాది అక్టోబర్ 7న హమాస్ దాడిని సాకుగా చూపి గాజాను ఇజ్రాయిల్‌ను పెద్ద శ్మశానంగా మార్చేసింది. ఆసుపత్రులు, ఐరాస ఆధ్వర్యంలోని సంరక్షణ కేంద్రాలను సైతం వదలకుండా క్రూరమైన దాడులు చేస్తూ, చిన్నారుల, మహిళల ఉసురుతీస్తున్నది. ఇందుకుగాను ఇజ్రాయిల్‌కు అవసరమైన ఆయుధాలు, డబ్బు అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు అందిస్తున్నాయి. ఇజ్రాయిల్, అమెరికా సాగిస్తున్న ఈ దాష్టీకాలకు వ్యతిరేకంగా చికాగోసహా ప్రపంచవ్యాప్తంగా పెద్దయెత్తున సంఘీభావం వెల్లివిరిసింది. అమెరికన్ యూనివర్సిటీ విద్యార్థులు క్యాంపస్‌లలో గుడారాలు వేసుకుని వారాల తరబడి నిరసనలు తెలియజేయడం అమెరికా చరిత్రలోనే అపూర్వమైన సంఘటన. యుద్ధ విస్తరణ కాంక్షతోనే సిరియా, ఇరాన్, లెబనాన్‌లలో హమాస్, హిజ్బుల్లాలకు చెందిన టాప్ కమాండర్లను హత్య చేయడం ద్వారా ఆ దేశాలను కవ్వించింది. హమాస్ రాజకీయ అధిపతి హనియే హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించినప్పటికీ, ఇరాన్ కొంత సంయమనం పాటించింది. జులై 31న దక్షిణ లెబనాన్‌లోని బీరూట్‌లో హిజ్బుల్లా స్థావరం వద్ద సీనియర్ కమాండర్ ఫవుద్ షుక్ర్‌ను ఇజ్రాయిల్ హత్య చేయడం తాజా ఉద్రిక్తతలకు కారణం. తమ భూభాగంలో హమాస్ నేతను హత్య చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించినప్పటికీ సంయమనం పాటిస్తోంది. షుక్ర్ హత్యపై ప్రతీకారానికి హిజ్బుల్లా సన్నద్ధమవుతుందంటూ ఇజ్రాయిల్ లెబనాన్‌పై పెద్ద యెత్తున బాంబుల వర్షం కురిపించింది. శాంతి చర్చలకు మద్దతు పేరుతో హమాస్‌ను న్యూట్రల్ చేసి, ఇజ్రాయిల్‌ను బలోపేతం చేసే ఎత్తుగడను అమెరికా మొదటి నుంచి అనుసరిస్తోంది. చర్చల సమయంలో సైతం ఇజ్రాయిల్ ఎడా పెడా దాడులు చేస్తూ ఒప్పందం కుదరకుండా అడ్డుకుంది. రెండోసారి చర్చలు జరిగినప్పుడు కాల్పుల విరమణ తరువాత కూడా గాజాలో తమ దళాలు తిష్ట వేసుక్కూర్చొనేందుకు వీలుండాలంటూ కొత్త షరతులను విధించింది. దీనిని హమాస్ వ్యతిరేకించింది. ఈ స్థితిలో గాజాలో తక్షణ కాల్పుల విరమణ జరిగేలా చూడాలి. పశ్చిమాసియాలో శాంతిని నెలకొంటే అది ప్రపంచ శాంతికి దోహదం చేస్తుంది. ఈ రీత్యా అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధ విస్తరణ యత్నాలను తిప్పికొట్టి అక్కడ శాంతిని నెలకొనేలా చూడాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపై ఉంది. అమెరికా, ఇజ్రాయిల్ అనుకూల విధానాన్ని అనుసరిస్తున్న కేంద్రప్రభుత్వం తన వైఖరి మార్చుకుని పాలస్తీనాకు సంఘీభావంగా నిలవాలి.

# కలెక్టర్ తీరను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపిన జర్నలిస్టులు

**239జీవో,కోర్టు తీర్పును పట్టించుకోని జిల్లా కలెక్టర్**
**15 రోజులు 15 రోజులు అంటూ 15 నెలలు గడుస్తున్న**
**ఇంకా 15 రోజుల్లో పరిశీలిస్తా అంటున్న జిల్లా**
**కలెక్టర్సంబంధిత శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి**
**లేఖ అందిన పట్టించుకోని జిల్లా కలెక్టర్**
**జిల్లా కలెక్టర్ గా విధులలో చేరిన నాటి నుండి అక్రిడేషన్**
**కార్డులు మంజూరు చేయమని ఎప్పుడు అడిగిన ఇంకో**
**15 రోజులలో పరిశీలిస్తా,చూస్తా, చేస్తా అని**
**తెలుపుతున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**తెలంగాణ పత్రిక :** పాలకుర్తి/తొర్రూరుబీగవర్నర్,ముఖ్యమంత్రి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు కమిషనర్,ప్రజా దర్బార్ నుండి మరియు కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని ఆదేశాలున్న పట్టించుకోని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వివిధ మీడియా సంస్థలలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వ గుర్తింపు కార్డు గా ప్రభుత్వం అందించే అక్రిడేషన్ కార్డు కోసం ప్రభుత్వం 2022 – 24 సంవత్సర కాలానికి నోటిఫికేషన్ జారీ చేసింది.కానీ అందుకు భిన్నంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు 239 జీవో ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి లేదా అత్యవసరమైన సమావేశం కూడా నిర్వహించ వచ్చునని జీవోలు ఉంటుంది.కానీ జీవో ని అమలు చేయకుండా కేవలం రెండున్నర సంవత్సరాల కాలవ్యవధిలో రెండు మీటింగ్ లు నిర్వహించి అసలు మీడియాకు సంబంధం లేని వ్యక్తులకు అక్రిడేషన్ కార్డులు కేటాయించడంతో కొంతమంది జర్నలిస్టులు గత కలెక్టర్ కు ఫిర్యాదు చేసినారు.కానీ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి తన ఆమ్యామ్యాలతో అనర్హులకు కేటాయించిన విషయం బయట పడుతుందని మీటింగ్ నిర్వహించకుండా దాటవేత ధోరణితో కొంతకాలం కాలం వెళ్ళదీయగా గతంలోనే సమాచార పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో కొంతమంది జర్నలిస్టులు ఫిర్యాదు చేయగా అతనిపై విచారణ చేసి కొంతమేర అవకతవకలు జరిగాయని అధికారిని వేరే జిల్లాకు బదిలీ చేయడం జరిగింది.అనంతరం నూతనంగా వచ్చిన అధికారి సమావేశం నిర్వహిద్దామని ఒక తేదీ ప్రకటించే లోపే జిల్లా కలెక్టర్ కూడా బదిలీ అయ్యారు.అనంతరం నూతన జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిగా రాజేంద్ర ప్రసాద్ బాధ్యతలు స్వీకరించి మీటింగ్ నిర్వహించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేద్దామనుకుంటే,కమిటీ సభ్యులు రావడంలేదని తెలుసుకొని ఏదో ఒకటి చేద్దాం అనుకునే లోపే ఎన్నికలు కోడ్ రావడంతో మరల గత జర్నలిస్టులలాగా కోర్టు పోతే నా పరిస్థితి ఇబ్బంది పాలు అవుతుందని,నాకు గత అధికారిలాగ, రెండు లక్షల రూపాయలు ఖర్చవుతుందని సెలవు పెట్టుకొని వెళ్లిపోయారు.అనంతరం మరలా మహిళా అధికారిని గా ఎన్నికల వరకు విధులు నిర్వహించిన అనంతరనికి కూడా అక్రిడేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో కొంతమంది జర్నలిస్టులు విన్క చెంది కోర్టును ఆశ్రయించారు.అనంతరం ఆ అధికారి కోర్టుకు హాజరై నేను అర్హులను పరిశీలించి ఇస్తానని కోర్టుకు తెలిపి ఆ అధికారి వెళ్లి పోవడంతో మరల గతంలో సమాచార పౌర సంబంధాల చేత అధికారి రాజేంద్రప్రసాద్ తిరిగి వీధుల్లో జాయిన్ కావడంతో జర్నలిస్టులు మాత్రం తమ పట్టు విడవకుండా జిల్లా కలెక్టర్ కు మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారికి మా యొక్క వృత్తి సర్వీస్ ను, ప్రభుత్వ పథకాలను నష్ట పోతున్నామని మాకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోర్టు ఆర్డర్ కాపీలను జత చేస్తూ జిల్లా కలెక్టర్,మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామ చంద్రు నాయక్ కు,మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ కు,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ భీష్మ దేవ్ కి,ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డికి,ప్రజా దర్బార్ ప్రజా పాలన ఇన్చార్జి చెన్నారెడ్డికి,సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ గారికి పలుమార్లు అక్రిడేషన్ కార్డులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంజూరు చేయడం లేదంటూ ఫిర్యాదు చేయడంతో మరల వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు మా ముందే స్వయంగా తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జగన్ ఫోన్ చేసి కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయమని తెలిపినప్పటికీ,ఈరోజు వరకు కూడా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో విస్కు చెందిన జర్నలిస్టులు మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ ఎదురుగా,నల్ల బ్యాడ్జీ లు ధరించి,ప్లకర్డతో శాంతియుతంగా నిరసన తెలిపిన కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులు.ఈ కార్యక్రమంలో బాల్నే సుమన్,కానుగంటి వీరన్న,గట్టు కిరణ్,తొకల రామ చంద్రు,పి.మహేష్,ఇరుకుళ్ళ శివ రామకృష్ణ,జంగిలి మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజా వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీ

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్**
**రాజనర్సింహనర్సాపూర్ ఆసుపత్రిలో త్వరలో**
**ఐసీయూ ఐదు బెడ్లతో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటు**








**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 04: తెలంగాణ పత్రిక** వైద్య ఆరోగ్య పై నూతన పాలసీని అమలు చేస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.మెదక్ జిల్లా నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 5 పడకల సామర్థ్యంతో రూ. 50.00 లక్షల రూపాయల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని, ప్రారంభించారు. నూతన డయాలసిస్ సెంటర్ 22 మంది డయాలసిస్ రోగులకు నేటి నుంచి లబ్ధి చేకూరనుందన్నారు. ఏరియా హాస్పిటల్, నర్సాపూర్ – 5 పడకల కెపాసిటీతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1 కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సాపూర్ పట్టణం మధ్యలో ఉంది, ఇందులో కౌడిపల్లి మొత్తం కలిపి సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ. మెదక్ జిల్లాలో ఎస్ సి డి. సెంటర్ నాన్ కమ్యూని కేబుల్ డీసెస్ ను అత్యవసర సేవలు అందించేందుకు ప్రత్యేక విభాగాన్ని ట్రామా సెంటర్ లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సామాన్య ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం డాక్టర్లను వైద్య సిబ్బందిని మందులను అందుబాటులో ఉంచామన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా వైద్య రంగాల బలోపేతానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మెదక్ జిల్లా ఆసుపత్రిలో సుమారు 100 మందికి పైగా డయాలసిస్ రోగులు చికిత్స పొందుతున్నారని. 100 మందిలో, 22 మంది డయాలసిస్ రోగులు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన వారిగా వివరించారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి మొత్తం రోగులు 22 మంది రోగులు నర్సాపూర్–7, కౌడిపల్లి–5, కుల్చారం మండలం 10 రోగులు ఉన్నట్లు పేర్కొన్నారు వారానికి 3 సార్లు 14 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లుగా మంత్రి వివరించారు. ఈ 22 మంది డయాలసిస్ రోగులే కాకుండా సంగారెడ్డి జిల్లా నిమ్స్ హైదరాబాద్ మల్లారెడ్డి ఆసుపత్రుల్లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికొందరు రోగులు చికిత్స పొందుతున్నారని మంత్రి తెలిపారు. నర్సాపూర్ ప్రాంతానికి త్వరలో ఐసీయూ ఎన్డీసీ ట్రామా అత్యవసర శాఖలను ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై నూతన పాలసీని అమలు చేస్తామన్నారు.మహమ్మద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు, కౌడిపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల యోగ క్షేమాలు అడిగి మంత్రి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్థిరమైన లక్ష్యం ఉండాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీరామ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుజన, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పావని, అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర బోనస్ ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**హుజురాబాద్ నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)**రైతుల కష్టానికి కనీసం న్యాయం చేయని రేవంత్ సర్కార్ కమలాపూర్ మండలంలో మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. "కేసీఆర్ హయాంలో రైతుల పంటలు మిల్లులకు చేరక ముందే సంచులు పంపించి, మిల్లులు, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లు చేసి, ప్రతి గింజను కొనుగోలు చేసే చర్యలు చేపట్టారు. కానీ, రేవంత్ సర్కార్ వచ్చి నెలరోజులైనా ఇప్పటివరకు వడ్లు కొనడం లేదు," అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి కానీ వడ్లు వద్దు కోతులు, పందికొక్కులు పంటను నాశనం చేస్తుండగా, రైతులు కల్లాల కాడా కాపలా కాస్తున్నారు. "ఎన్నికల సమయంలో రైతుల మద్దతు కోరిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రిగా వడ్ల కొనుగోలుపై ఒక్కరోజైనా రివ్యూ చేపట్టారా?" అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. రైతుల ఓట్లు కావాలని మాత్రమే కాకుండా, వారి పంటలకు సకాలంలో మద్దతు ధర ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులు రాష్ట్రంలో మక్కలను కొనుగోలు చేసే కేంద్రాలు లేవని, పత్తికి కనీస మద్దతు ధర కూడా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "7,521 రూపాయలకు కొనుగోలు చేయాల్సిన పత్తిని రైతులు కేవలం 5000 రూపాయలకు అమ్ముకుంటున్నారు. పత్తికి మద్దతు ధర లేకపోవడం, మక్కలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులను తీవ్ర కష్టాల్లోకి నెట్టింది," అని కౌశిక్ రెడ్డి అన్నారు.కేసీఆర్ రైతులకు నిజమైన సేవకుడు కరోనా సమయంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించిన విషయాన్ని గుర్తుచేసి, "కేసీఆర్ రైతుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు ఆపారు కానీ, రైతుబంధు ఆపలేదు. 10 సంవత్సరాల పాలనలో 11 సార్లు రైతులకు రూ. 72,815 కోట్ల రైతుబంధు అందించారు," అని అన్నారు. కౌశిక్ రెడ్డి, "రైతులకు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు వంటి చిన్న సహాయం కూడా చేయడానికి రేవంత్ రెడ్డికి సరైన తెలివి లేదా?" అని ప్రశ్నించారు. డిమాండ్లు రాజకీయ నేతలు రైతుల పట్ల తమ బాధ్యతను మరచిపోవడం సరికాదని, రైతుల పక్షాన నిలబడి తక్షణమే స్పందించాలని కోరారు. "వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి వడ్ల కొనుగోలు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించి, ప్రభుత్వాన్ని నిలదీస్తాం," అని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ సభ్యులు కళ్యాణి లక్ష్మణ్, నవీన్, సింగ్లెవిందో వైస్ చెర్మెన్ ఇంద్రసేనారెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్, కమలాపూర్ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి కమలాపూర్ మాజీ ఎంపీటీసీలు అశోక్ మెండు రమేష్ మాట్లా వెంకటేశ్వర్లు కమలాపూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మరియు ఇతర గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అండర్ 14 కబడ్డిలో రాష్ట స్థాయికి ఎంపికైన బోయిని శివమణికి సన్మానం

**కొడిమ్యాల ప్రతినిధినవంబరు 04. ( తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండలంతిర్మలాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలకు చెందిన బోయిని శివమని ఉమ్మడి కరీం నగర్ జిల్లా స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినందున నాయకులు కోలకాని సత్యం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. వీరు నవంబరు 8 నుండి యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్ర స్థాయి కబడ్డి అండర్ 14 లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఆడనున్నారు.శివమణి ఇంకా మంచి ఆట ఆడి జాతీయ స్థాయికి సెలెక్ట్ కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి . జ్యోస్నదేవి,ఉపాధ్యాయులుఆదిరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ నాగెల్లి నర్సయ్య,గ్రామస్తులు




సత్యం, మహేష్,రాజు, సాయిలు, సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణము ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 4** మండలం లోని బొప్పాపూర్ గ్రామంలో చౌక ధరల దుకాణం బత్తుల స్వరూప ప్రారంభించారు. బొప్పాపూర్ గ్రామంలో ఇప్పటికే రెండు చౌక ధరల దుకాణాలు అందుబాటులో ఉండగా జనాభా దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం రెవెన్యూ ఆదేశాలతో మూడవ చౌక ధరల దుకాణం బొప్పాపూర్ లో ప్రారంభించారు ప్రజలు ఇట్టి సౌకర్యాలను వినియోగించుకోగలరు డాక్టర్ గోపాల్ ఇంటి పక్కన ఉన్న బత్తుల బిక్షపతి బిల్డింగ్లో ప్రారంభించారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ నవంబర్ 4, తెలంగాణ పత్రిక** ప్రజావాణి కార్యక్రమంలో నందిన దరఖాస్తులను త్రుతగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. లింగాపూర్ మండలం పిట్టగూడ గ్రామానికి చెందిన మాత్రం ధర్మాబాయి తన భర్త పేరిట ఆర్. ఓ. ఎఫ్. ఆర్. పట్టా భూమి ఉందని, ఆయన మరణించినందున తన పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్- టి మండలం చిలపెల్లి గ్రామానికి చెందిన యాదగిరి గోపాల్ తనకు దివ్యంగా పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన బొమ్మెన లక్ష్మి తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన ఇప్ప వెంకటమ్మ తన భర్త పేరుట పట్టా భూమి ఉందని, ఆయన మరణించినందున తన పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం కిషన్ నాయక్ తండాకు చెందిన పవర్ వసంత్ రావు తనకు రైతు రుణమాఫీ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రిబ్బెన మండలం తుంగెడ గ్రామానికి చెందిన డోంగ్రి శివరాం తనపై బైండోవర్ చేసిన కేసు నుండి తన పేరు తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం ఉల్లి పెట్ట డోర్లీ గ్రామానికి చెందిన బొర్కుటి అనుష్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి తన టి. సి., మెమో ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

### నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లోని గ్రంథాలయాలను సందర్శించిన

# నుతనంగా ఎన్నికైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి

## ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ !



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 4. తెలంగాణ పత్రిక**ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూహానూతన గ్రంథాలయ భవనాలకుఆధునికరించడానికి ప్రభుత్వంతో త్వరలో నిధులు మంజూరు చేయిస్తామన్నారు ప్రతి గ్రంథాలయంలో అవసరమైన మేరకు స్టడీ మెటీరియల్స్ అందించే ప్రయత్నం చేస్తామన్నారు చాలామంది దాతలు ముందుకు వస్తున్నారు వారి ద్వారా గ్రంథాలయాలకు ఎలాంటి లోటు రాకుండా చూస్తానని అన్నారు ఈ సందర్భంగా జిల్లా యూత్ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ తన సొంత నిధులతో కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రంథాలయానికి ఇంటర్నెట్ కలెక్షన్ తో పాటు వైఫై ని ఏర్పాటు చేస్తానన్నారు ప్రతి గ్రంథాలయానికి తన వంతు విరాళంగా పదివేల రూపాయల చొప్పున అందించారు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు, సాహితీ వేత్తలకు గ్రంథాలయాలు అన్ని విధాలుగా ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు.రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ, రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, మేధావులు గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ప్రతి గ్రంథాలయంలో మరుగుదొడ్లు మరియు తాత్కాలిక మౌలిక వసతులు వెంటనే షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా సమకూర్చుతామన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం యువత భవిష్యత్తు కోసం స్కిల్ యూనివర్సిటీలు స్పోర్ట్స్ యూనివర్సిటీలు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్. ఏర్పాటు చేస్తుందన్నారు రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లాలోనీ అన్ని గ్రంథాలయాలను రోల్ మోడల్ గా తీర్చిదిద్ది నిరుద్యోగ యువతకు అవసరమయ్యే అన్ని స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉండేలా ప్రయత్నం చేస్తామన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**ఆసిఫాబాద్ నవంబర్ 4, తెలంగాణ పత్రిక** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ఈ నెల ఆరవ తేదీ నుండి ప్రారంభమయ్యే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంపై మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, పంచాయితీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు సర్వే నిర్వహణపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్ల వద్దనే పంపిణీ

## - హుజురాబాద్ ఎంఎల్ఏ పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్ నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)** హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సోమవారం కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అందజేయనున్నారు. పేద, నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ఆయన ధృఢమైన సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గుండేడు, కన్నూరు, భీంపల్లి, ఉప్పులపల్లి, ఉప్పల్, దేశరాజుపల్లి, కానిపర్తి, శంభునిపల్లి, కమలాపూర్, గూడూర్, అంబాల, శ్రీరాములపల్లి, మాదన్నపేట, శనిగరం, గోపాలపూర్, నేరెళ్ళ, వంగపల్లి, పంగిడిపల్లి, మర్రిపల్లి గూడెం గ్రామాల్లో చెక్కుల పంపిణీ చేసారు. ప్రజల సంక్షేమం కోసం ఎంఎల్ఏ పాడి కౌశిక్ రెడ్డి ప్రజల ఇళ్ల వద్దకే సహాయం అందిస్తూ, వారి అభివృద్ధికి దోహదం చేస్తున్న ఈ కార్యక్రమం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో మద్దతుగా ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ లు కళ్యాణి లక్ష్మణ్ ,నవీన్ ,సింగ్లెవిందో వైస్ చెర్మెన్ ఇంద్రసేనారెడ్డి ,కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్ మాజి సర్పంచ్ లు మాజి ఎంపీటీసీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాటిబండ్ల కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 4):** ఖమ్మం కార్పొరేషన్ బ్యాంక్ కాలనీకి చెందిన ప్రముఖ డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్ మాతృమూర్తి పాటిబండ్ల రాణి ప్రమీల ఆదివారం ఉదయం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి చేరుకుని రాణి ప్రమీల చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుని, సుదర్శన్, రత్నాకర్ మరియు ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, పాటిబండ్ల ప్రసాద్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు

## - సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం






Prajavani Acknowledgement Receipt

| | |
|---|---|
| Name | :Gattu Sairam |
| Mobile No. | : 9704706634 |
| Address | :Jammikunta,Jammikunta,Jammikunta |
| Village | :JAMMIKUNTA |
| Mandal | :JAMMIKUNTA |
| Grievance Subject | :Requests |

Your Grievance is Registered vide Registration no.KA022/E/2024/00097 On04-11-2024Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to DISTRICT MEDICAL AND HEALTH OFFICER

హుజురాబాద్ నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)లాభార్జనే ధ్యేయంగా పేద ప్రజల రక్తాన్ని జలగల పిలుస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ వైద్యుడి పై సోమవారం రోజున జరిగే ప్రజావాణి లో కరీంనగర్ కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది జమ్మికుంట పట్టణంలో వాత్సల్య పిల్లల హాస్పిటల్ లో వారం రోజుల కింద జరిగిన సంఘటనను ఇప్పటివరకు కూడా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకుండా ఉన్నారని దీనిని బట్టి చూస్తే వైద్యాధికారులు వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు కొమ్ము కాస్తున్నారా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గట్టు సాయిరాం తెలియజేయడం జరిగింది ప్రైవేట్ హాస్పిటల్ పెట్టి నాణ్యత లేని వైద్యాన్ని అందిస్తూ లాభార్జన ధ్యేయంగా అధిక సొమ్ములను తీసుకుంటూ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తు నన్ను అడిగే వారు లేరని వ్యవహరిస్తున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై తక్షణమే జిల్లా అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ విషయంపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే జమ్మికుంట లోని వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి చెప్పడం జరిగింది.

### ఉప్పల శ్రీనివాస్ గుప్తా కు తలసేమియా

# సికిల్ సెల్ పురస్కారం అందజేత..

## - తలసేమియా చిన్నారులకు 3500 యూనిట్ల రక్తాన్ని అందజేసినందుకు పురస్కారం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 4. తెలంగాణ పత్రిక**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),కామారెడ్డి రక్తదాతల సమూహం ల ఆధ్వర్యంలో 2023,2024 సంవత్సరాలలో తులసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 3500 యూనిట్లపైగా రక్తాన్ని అందజేసినందుకు గాను తలసేమియా సికిల్ సెల్ సొసైటీ హైదరాబాద్ వారు తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్,ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా కు అందజేసిన పురస్కారాన్ని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందజేయడం జరిగింది.భారతదేశంలోని ఒక సంవత్సర కాలంలో అత్యధిక యూనిట్ల రక్తాన్ని తలసేమియా చిన్నారుల కోసం సేకరించినందుకుగాను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఐవిఎఫ్ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం లకు గుర్తింపును దక్కించుకోవడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ భవిష్యత్తులో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తాన్ని అందజేయడానికి కావలసిన రక్తదాన శిబిరాలను ఉప్పల శ్రీనివాస్ గుప్తా సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని,రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాల నిర్వహించి తలసేమియా చిన్నారులకు ప్రాణాల కాపాడుతామని అన్నారు.రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు,సహకరిస్తున్న సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్రానికి రాహుల్ గాంధీ రాక, వివిధ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 4 ( తెలంగాణ పత్రిక** )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా రేపు రాష్ట్రానికి రానున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, గాంధీ నాలెడ్జ్ పార్క్ లో హాజరుకానున్న సమావేశానికి సంబంధించి వివిధ కార్యక్రమాల ఏర్పాటు పై టీపీసీసీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ సచివాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో మంత్రులు డి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మేడ్చెల్ ఇంచార్జి వజ్రేస్ యాదవ్ ,కొలను హనుమంతు రెడ్డి మైనంపల్లి హనుమంతు రావు ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్ అరికపూడి గాంధీ మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ ముఖ్య నాయకులు పాల్గొని రేపటి కార్యక్రమం పై సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





**హుజురాబాద్ నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ ఆద్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం విక్రయించవద్దని, ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతుధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బీ గ్రేడ్ కు రూ.2,300తో పాటు రూ.500 బోనస్ పొందాలని సూచించారు. ఇంటి వద్దనే ధాన్యం ఆరబెట్టుకు రావాలన్నారు. యార్డులో ఆరబెట్టడం వల్ల మిగితా రైతులకు విక్రయించుకోవడం ఇబ్బందిగా మారుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, మార్కెట్ సెక్రెటరీ మల్లేశం, వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, సీఈవో రవీందర్, డైరెక్టర్లు తిరుపతిరావు, రాధిక, రాజయ్య, తిరుపతి, శ్రీలత, రాజశేఖర్, కుమార్, సమ్మయ్య, బక్కయ్య, లింగారావు, రమాదేవి పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లాకలెక్టర్...





రాయికల్ నవంబర్ 4(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలంలోని మహితాపూర్ మరియు రామోజీపేట్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ఎమ్మార్వో ఖయ్యూం , సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ భవనానికి రక్షనేది

### -ప్రహరీ లేక అద్వానంగా తయారైన ప్రాంగణం..

తెలంగాణ పత్రిక,కన్నాయిగూడెం నవంబర్ 04:-ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి రక్షణ కరువైంది.చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో పశువులకు అవాసంగా మారుతుంది.ఎంపీడీఓ భవనానికి రక్షణ లేకపోవడంతో రాత్రి సమయాల్లో కొంతమంది మద్యం తాగడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఏవైనా పెళ్లిళ్లు జరిగే సందర్భంలో రాత్రి వేళల్లో కొంతమంది ఆకయితాయిలు ఎంపీడీవో బిల్డింగ్ పైన మద్యం , సిగిరెట్లు సేవించడం వంటి పాల్పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో ఎంపీడీఓ భవనానికి భద్రత లేకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల తదితర కార్యాలయల్లో తాళాలు పగలగొట్టి లోపల ఉన్న రికార్డులు,ఫర్నిచర్



చిందరవందరగా పడేసిన సందర్భాలు ఉన్నాయి. వెంటనే అధికారులు స్పందించి ఎంపీడీఓ భవనానికి ప్రహరి గోడ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# క్రీడల్లో సెయింట్ మేరీస్ విద్యార్థుల ప్రతిభ

### -పాఠశాల కరెస్పాండంట్ ప్రిన్సిపాల్ శౌరెడ్డి

సుల్తానాబాద్,నవంబర్-04 (తెలంగాణ పత్రిక): చదువుతో పాటు క్రీడల్లో సెయింట్ మేరీస్ విద్యార్థులు ప్రతిభవంతులని పాఠశాల కరెస్పాండెంట్ ప్రిన్సిపాల్ శౌరెడ్డి అన్నారు. అందుకు నిదర్శనం జగిత్యాలలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 14 ఖో ఖో విభాగంలో కె.అఖిల్ స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ కావడం తోపాటు, సుల్తానాబాద్ లో జిల్లా స్థాయి అండర్ 17 ఖో ఖో విభాగంలో ఉమ్మడి జిల్లాకు కె.మహాలక్ష్మి సెలక్ట్ కావడం, పెద్దపల్లి లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ విభాగంలో జి.సిధార్థ డిస్కస్ త్రో లో మొదటి స్థానం, రన్నింగ్ 600 మీటర్లలో రెండవ స్థానం,ఎస్.అశ్వితా డిస్కస్ త్రో లో రెండవ స్థానం సాధించి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం నిదర్శనం అన్నారు. మున్ముందు రాష్ట్ర, దేశ స్థాయిలలో ఆడి బంగారు పథకాలు సాధించి సుల్తానాబాద్ పేరు నిలపాలని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల ఎంపిక పట్ల సెయింట్ మేరీస్



స్కూల్ కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ శౌరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కె.ప్రవీణ్, రాకేష్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయములో పూర్ణకుంభ స్వాగతం పలికిన వేద పండితులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక) ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి పవిత్ర కార్తీక మాస సోమవారం రోజున శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో పూర్ణ కుంభ స్వాగతం పలికిన వేద పండితులు సురేష్ శర్మ, దిలీప్ శర్మ, అప్ప శర్మ, ఈవో శ్రీనివాసరావు, అనంతరం గర్భగుడిలో రుద్రాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేటర్



కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, మురళి పంతులు, జ్ఞానేశ్వర్, అభిషేకం అనంతరం వేద పండితులు మండపంలో ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న



వెంకటేశ్వర్లు,పద్మ, దుర్గా, సిద్దిపేట శ్రీనివాస్, అనంతరం గుడి అభివృద్ధి, సమస్యల గురించి ఈ ఓ ను అడిగి తెలుసుకున్నారు, గుడికి తన వంతు సహాయం చేస్తానని, సమస్యలు ఎండోమెంట్ దృష్టికి తీసుకెళ్లి త్వరలో తీరుస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు,

# రైతుల వద్ద నుంచి మద్దతు ధర పై పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### - ధాన్యం తరలింపుకు ఇబ్బందులు లేకుండా వాహనాలు సిద్ధం చేయాలి
### - ధర్మారం మండలం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-04 (తెలంగాణ పత్రిక):కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో విస్తృతంగా పర్యటించారు.ధర్మారం మండలం దొంగతుర్తి, ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డు, మల్లాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసి అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర పై వేగవంతంగా కొనుగోలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ అధికారులు కోతల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, హార్వెస్టర్ల వినియోగంలో పాటించాల్సిన పద్ధతులపై



అవగాహన కల్పించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే సంబంధిత మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని, ధాన్యం తరలింపులో ఎక్కడ వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల,కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

### -అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్-04 (తెలంగాణ పత్రిక):ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వరరావు సర్వే నెంబర్ 331 బి,సి లో ఉన్న సుమారు నాలుగు ఎకరాల వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నానని, మానేరు చెక్ డాం వల్ల తన పొలంలోకి నీళ్లు వస్తున్నాయని, తన భూమికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించి తగిన న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి నీటిపారుదల శాఖ ఈఈ రాస్తూ పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ జంగాలపల్లి చెందిన బర్ల లక్ష్మి తమ డివిజన్లో డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పెద్దపల్లి మున్సిపాలిటీ టీచర్ల కాలనీకి చెందిన ఈర్ల సంపత్ పెద్దపల్లి మార్కెట్



వెనక నూతనంగా నిర్మిస్తున్న మురికి కాలువకు ప్రధాన కాలువ కనెక్ట్ చేయకుండా నేరుగా తన ఇంటి ఎదురుగా వచ్చే విధంగా పనులు ప్రారంభించారని, దీనివల్ల రానున్న రోజుల్లో కాలనీలో మురికి నీరు వస్తుందని, ప్రధాన కాలువకు కలిసే విధంగా డ్రైనేజీ దేశ మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అదనప కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాలీబాల్ విజేతలకు నగదు బహుమతులు ప్రధానం

### - క్రీడల్లో గెలుపు ఓటమి సహజం
### -ఎమ్మెల్యే పోచారం ఆగ్రో చైర్మన్ బాలరాజ్.

తెలంగాణ పత్రికపోతంగల్ నవంబర్ 04.పొతంగల్ మండల కేంద్రంలోని గంధపు రాజు దత్తు ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్రెడ్డి రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి పొతంగల్ టీంకు, రెండవ బహుమతి సులేమాన్ నగర్ టీంకు నగదు బహుమతులు ప్రధానం చేశారు. వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ....గెలుపు ఓటమిలు క్రీడలో సహజమన్నారు. పోటీల్లో గెలుపు ఓటమిలు సమానంగా తీసుకోవాలని వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్



హనుమంతు, విశాల సహకార సంఘం అధ్యక్షులు శాంతిస్వర్ పటేల్, మాజీ జడ్పిటిసిలు శంకర్ పటేల్ పుప్పాల శంకర్, గంధపు పవన్,గంట్ల విట్టల్, మన్సూర్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో కొట్టుకున్న హెడ్ కానిస్టేబుళ్లు...

### - కమీషన్ రగడ కారణం

నర్సంపేట నవంబర్ 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఫిర్యాదు దారుడి నుండి తీసుకున్న లంచాన్ని సమంగా పంచలేదని ఆరోపిస్తూ ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు కొట్టుకున్న సంఘటన వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకున్నట్లు సమాచారం. వాటాల్లో వచ్చిన తేడా ప్రధానంగా గొడవకు కారణంగా తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం కొన్ని రోజుల కిందట నెక్కొండ ఎస్సై లీవ్ పై వెళ్లారు. ఈ నేపథ్యంలో స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుల బాధ్యతలను ఓ హెడ్ కానిస్టేబుల్ కి అప్పజెప్పినట్లు చర్చ జరుగుతోంది.ఈ క్రమంలోనే మరో హెడ్ కానిస్టేబుల్ సైతం ఆధిపత్యం చేయడంతో ఇరువురి మధ్య డబ్బుల సమస్య తలెత్తింది. కళ్లెదుటే కమీషన్ పోతుండటంతో ఆగ్రహం చెందిన సదరు హెడ్ కానిస్టేబుల్ తీవ్ర వాగ్వాదానికి దిగినట్లు తెలుస్తోంది. ఇది కాస్త ముదరడంతో పోలీస్ స్టేషన్ సీసీ కెమెరాల వేదికగా ఇరువురు కొట్లాటకు దిగినట్లు సమాచారం. అందుబాటులో ఎస్సై లేకపోవడంతో సమాచారం అందుకున్న సీఐ



చంద్రమోహన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు మండల వ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే కమీషన్ల కోసం బహిరంగంగా కొట్టుకోవడం విమర్శలకు కారణమైంది. ఈ ఘటన పై ఉన్నతాధికారులు విచారణ చేసి ఏ మేరకు చర్యలు తీసుకుంటారో తెలియాల్సి ఉంది.

# ఫర్టిలైజర్ షాప్ ముందు రైతుల ఆందోళన

### - నకిలీ పురుగుల మందులతో నష్టపోయమంటున్న రైతులు

నర్సంపేట నవంబర్ 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ముద్ధం యుగంధర్ రెండు ఎకరాల మిరప తోట సాగు చేశాడు. తోటకు సంబంధించిన పురుగు మందులను నల్లబెల్లి మండల కేంద్రంలోని ఖాజామైనుద్దీన్ ఫెర్టిలైజర్ షాపులో కొనుగోలు చేసి తోటకు పిచికారి చేశారు. పిచికారి చేసిన అనంతరం వారం రోజుల లోపు రెండు ఎకరాల తోట మొత్తం ఎండు దశకు రావడంతో రైతు ఆందోళన చెందుతూ%% సదరు షాప్ యజమాని సంప్రదించారు. షాప్ యజమాని హైమద్ తోటను పరిశీలించి సంబంధిత కంపెనీ ప్రతినిధులను రప్పించి రైతుకు న్యాయం చేస్తామని తెలిపినట్లు బాధిత రైతు తెలిపారు.గత 15 రోజుల నుంచి రేపు, మాపు అంటూ దాటవేసి ధోరణి చేస్తుండడంతో సోమవారం షాప్ లో ఉన్న హైమద్ కాళ్లపై పడి న్యాయం చేయాలని వేడుకున్నారు. అయినప్పటికీ షాప్ యజమాని స్పందించకపోవడంతో ఆందోళనకు దిగినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు సంఘటన



స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి ఈ కేసు సీఐ దృష్టిలో ఉందని, సీఐ కార్యాలయానికి వెళ్లినట్లయితే తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలపడంతో రైతులు ఆందోళన విరమించి సీఐ కార్యాలయానికి వెళ్లారు. రైతులు సీఐ కార్యాలయానికి వెళ్తున్నారని షాప్ యాజమాని హైమద్ ను సీఐ కార్యాలయానికి వెళ్లి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా సూచించినట్లు ఎస్సై తెలిపారు.

# చలో పోరుబాట కార్యక్రమం కు పిలుపు నిచ్చిన మాజీ సర్పంచ్ లను తెల్లవారు జామున అక్రమ అరెస్టులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,04) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అరెస్టులు ఉండవు ధర్నాలు చేసిన రాస్తారోకో చేసిన ఎలాంటి ఇబ్బందు లు పెట్టము అన్నారు.అయినా గ్రామంలో ప్రథమ పౌరునిగా సర్పంచి అని పిలుస్తారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సర్పంచులకు రక్షణ దిక్కులేదు ఈ ప్రభుత్వం ప్రజలను కాపాడుతాదా ? ఈ రోజు తెల్లవారుజామున నాలుగు గంటలకే పోలీసులు ఇండ్ల ముందుకు వచ్చి కాపలా ఉండి నిద్రలో ఉండగానే పట్టుకొని వచ్చి పోలీస్ స్టేషన్లో పెట్టినారు మేము దొంగలం కాదు మేము హత్యలు చేయలేదు అప్పులు చేసి ఊరు ను అభివృద్ధి చేయడం కోసం పనులు చేసినం మాకు ప్రభుత్వం నుండి రావలసిన పెండింగ్ బిల్లుల కోసం రిలే నిరాహార దీక్షలు చేసినం అయినా ప్రభుత్వ స్పందన లేదు కానీ ఈరోజు చలో సెక్రెటరీ ప్రోగ్రాం పెడితే పోలీసులు వచ్చి



రాత్రికి రాత్రి ఎక్కడి సర్పంచుల ను అక్కడే రెస్ట్ చేసి బోయినిపల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చినారు

# కొత్తగూడలో ఆదర్శ రైతు కమిటీ ఎన్నిక...

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబరు 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా: ఉమ్మడి కొత్తగూడ మండలంలోని ఆదర్శ రైతు కమిటీ, కొత్తగూడ మండలం అధ్యక్షుడిగా గుమ్మడి సమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గంగారం మండల అధ్యక్షుడుగా వజ్జ సారయ్య ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గతంలో ఆదర్శ రైతులు 49 మంది సభ్యులు ఉండగా, ఇద్దరు గవర్నమెంట్ ఉద్యోగం



రాగా వెళ్లిపోయారు. మరో ముగ్గరు చనిపోవడంతో, 44 మందితో కమిటీ ని ఎన్నుకున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వీరికి నెలకు వెయ్యి రూపాయలు చొప్పున జీతభత్యాలు చెల్లించేది. బి ఆర్ ఎస్ ప్రభుత్వం వీరిని, అధికారం లోకి వచ్చాక ఇట్టి వ్యవస్థను రద్దు చేయడంతో ఆదర్శ రైతులు కోర్టును ఆశ్రయించారు. పది సంవత్సరాల పోరాటం ఫలితంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి, వీరిని మళ్ళీ విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్ లో మళ్ళీ ఈ వ్యవస్థ ను రద్దు చేయకుండా, పక్కడబంధీగా జీవోను తీసుకురావాలని, వారికీ కనీస వేతనం ఇవ్వాలని చర్చలో ప్రస్థావించినట్లు సమాచారం. ఇట్టి వ్యవస్థ ను తీసుకొచ్చిన వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి తీపి గుర్తుగా ఉండాలని, అందుకే మళ్ళీ ఈ వ్యవస్థ ను పునరుద్ధరిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శ రైతులను, రెగ్యులర్ చేయాలనీ కొత్తగూడలో నూతనంగా ఏర్పడ్డ ఆదర్శ రైతు కమిటీ ద్వారా, ఆదర్శ రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు.

# గడ్డి మందు తాగి యువకుని ఆత్మహత్య



మందమర్రి, నవంబర్ 04 (తెలంగాణ పత్రిక):-పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగడి బజార్ కి చెందిన కోయల్కర్ భరత్ (28) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భరత్ శనివారం గడ్డి మందు తాగి, ఆత్మహత్యయత్నానికి పాల్పడగా, అది గమనించిన అతని కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు భరత్ బిటెక్ పూర్తి చేసి, సాఫ్ట్ వేర్ ఉద్యోగం కోసం పలుమార్లు ఇంటర్వ్యూ లకు వెళ్లి, ఎలాంటి ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపం చెంది, ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఇట్టి సంఘటనపై మృతుని బాబాయి కోయల్కర్ మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు.

# సీ.సీ.ఐ. కొనుగోలు కేంద్రాల్లోనే పత్తినీ విక్రయించాలి

**- పత్తి రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొంది ఆర్థికంగా బలపడాలి**

**- పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- హాజరైన జిల్లా కలెక్టర్, ఆదనపు కలెక్టర్**

వేములవాడ అర్బన్ /కోనరావు పేట, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 4రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని పత్తి రైతులు ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి, సంకేపల్లి, కోనరావు పేట మండలం సుద్దాలలో ఏర్పాటుచేసిన సి.సి.ఐ. పత్తి కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదన కలెక్టర్ ఖీమ్యా నాయక్ సోమవారం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. పత్తి రైతులు దళారులకు తమ పంటను విక్రయించవద్దని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే 200 పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని సేకరిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ధాన్యం నిల్వలకు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల్ పార్క్ వద్దన్న గోదాములను పరిశీలించామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు. మిగతా రైతులకు కూడా సాంకేతిక సమస్యలతో రుణమాఫీ నిలిచిపోయిన వారి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. రైతు భరోసా కూడా త్వరలోనే పంపిణీ చేయనున్నామని తెలిపారు. జిల్లాలో పత్తి పండించిన రైతులు 8 నుంచి 12 శాతం తేమతో తమ పరిధిలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తరలించి విక్రయించాలని పేర్కొన్నారు.ఎన్ని శాతం తో ఏమన్నా పత్తి క్వింటాల్ కు 7,521 రూపాయలు, అలాగే 8 నుంచి 12 శాతం లోపు ఉన్న పత్తికి 7,200 నుంచి 7,445 మద్దతు ధరగా సీసీఐ నిర్ణయించిందని తెలిపారు. దీంతో రైతులకు తూకం విషయంలో అలాగే డబ్బుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. అలాగే ఇల్లంతకుంట మండలంలో సిసిఐ ఆధ్వర్యంలో రెండు పత్తికొండ కేంద్రాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. రైతులు రైతులను రాజుగా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ సీజన్ ముగిసిన తర్వాత రైతుల పొలాలలోని మట్టి పరీక్షలు చేయించి దానికి అనుగుణంగా విత్తనాలు ఎంపిక, ఎరువుల వాడకం త్వరలో చేయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, సిసిఐ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# బంగారు పథకాలు సాధించిన గురుకుల విద్యార్థులు

లక్షెట్టిపేట నవంబర్,04 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): గురుకుల పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి కుస్తీ పోటీలలో ప్రతిభ కనబరిచారు. మండలంలోని శాంతాపూర్ గ్రామానికి చెందిన చాతరాజు సహస్ర , అక్కెనపల్లి గ్రామానికి చెందిన నమరపాక స్పందన,జాతీయ స్థాయి పోటీలో అక్టోబర్ 23-26 ఉత్తర్ ప్రదేశ్లోని చౌదరి చరణ్ సింగ్ యూనివర్సిటీ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన..... అండర్ 19 విభాగంలో జాతీయ స్థాయి కుస్తీ పోటీలో ప్రతిభ కనబరిచారు. అక్టోబర్ నెలలో ఎస్. జి. ఏఫ అధర్యంలో నారాయణ పేట్ ధన్వాడ గ్రామంలో నేర్వహించిన రాష్ట్ర స్థాయి కుస్తీ పొటీలో బంగారు పథకాన్నీ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామా కళ్యాణి మాట్లాడుతూ... క్రమశిక్షణ పట్టుదలతో జాతీయస్థాయి పోటీలలో సత్తా చాటాలని కోరారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.




# దుగునపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం

బెల్లంపల్లి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక) రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ (ఐపీఎస్), ఐజీ, ఏ. భాస్కర్(ఐపీఎస్) డి సి పి, మంచిర్యాల ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6 గంటలకు 8 గంటల 30 నిమిషాల వరకు కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం ను దుగునపల్లి గ్రామం బెల్లంపల్లి మండలం తాళ్ళ గురిజాల లిమిట్స్ లో నిర్వహించడం జరిగింది. ప్రోగ్రాంలో 25 టూ వీలర్స్ ఒక ఆటో, రెండు లీటర్ల గుడుంబాను సీజ్ చేయడం జరిగింది. తర్వాత బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జాలూద్దీన్ అక్కడి ప్రజలను ఉద్దేశించి గంజాయి సేవించడం, ట్రాన్స్ పోర్ట్ చేయడం, అమ్మడం నేరం దానివల్ల ఎటువంటి అనర్థాలు జరుగుతాయి యువత ఎలా చెడిపోతున్నారు అని కుటుంబాలు ఎలా నాశనం అవుతున్నాయి అని చెప్పి,అలానే సైబర్ క్రైమ్ నేరాలు ఏ విధంగా జరుగుతాయి వాటిని ఏ విధంగా మనం అధిగమించాలని చెప్పి, డైల్ 100 ఉపయోగం దాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి అని, అలానే టూవీలర్ రైడ్ చేసినప్పుడు హెల్మెట్ ధరించడం ఓవర్ స్పీడ్ లేకపోవడం దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ అన్నీ కలిగి ఉండడం సురక్షితంగా గమ్యం ఏ విధంగా చేరుకోవాలని చెప్పి, మంత్ర తంత్రాల గురించి చదువు గురించి అక్కడ ఉన్న ప్రజలకు అవగాహన చేయడం జరిగింది.ప్రజలందరూ సమయమును పాటించాలని చెప్పి ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు చెప్పాలని చెప్పి, పోలీసులు ఎప్పుడు మీ వెన్నంటి ఉంటారని చెప్పి, ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకి అందించాలి,ఎవరైతే సమాచారం అందిస్తారు వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ అబ్జాలుద్దీన్ ,తాళ్ల గురిజాల ఎస్సై రమేష్, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్ , ప్రవీణ్ ఆర్ఎస్ఐ, సిబ్బంది 30 మంది వరకు పాల్గొనడం జరిగింది.



# బిజెపి ఆధ్వర్యంలో భూటాన్ - నేపాల్ ఆధ్యాత్మిక యాత్ర

**-బెల్లంపల్లి నుండి బయల్దేరిన నాయకులు**

బెల్లంపల్లి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల్ల మల్లారెడ్డి, కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో భారత్ - భూటాన్ - నేపాల్ ఆధ్యాత్మిక విహార యాత్ర చేపట్టడం జరిగింది. బెల్లంపల్లి లో యాత్రా బస్సును 29 వ వార్డు కౌన్సిలర్ అనితా రాజులల్ యాదవ్ జాతీయ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడుతూ భారత్, భూటాన్, నేపాల్ లోని దేవాలయాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలు, టూరిస్ట్ ప్రదేశాలు సందర్శించడం జరుగుతుందని తెలిపారు. భూటాన్ లోని బౌద్ధ ఆలయాలు, నేపాల్ లోని పశుపతి నాథ్ ఆలయం , మనో కామ్నా దేవి ఆలయం, భారత్ లోని వారణాశి శివాలయం, అయోధ్యలోని శ్రీ రామాలయం తో పాటు టూరిస్ట్ ప్రదేశాలు డార్జిలింగ్, గ్యాంగ్ టక్, బుద్ధ గయ అనేక ప్రదేశాలు సందర్శించడం జరుగుతుందని తెలిపారు. రోజూ తమ వృత్తుల్లో నిమగ్నమై ఉండటంవల్ల మానసిక ప్రశాంతత కోసం ఈ యాత్ర చేపట్టడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, అశోక్ వర్ధన్, బిజెపి సీనియర్ నాయకులు మున్నారాజ సిసోడియా, అనురాజుల రాజేశ్వర్, కేశవ్ రెడ్డి, గోవర్ధన్, దూది ప్రకాష్, మోహన్, శ్రీ రామోజు శ్రీనివాస్, మనోహర్ , సుభాష్ , తిరుపతి రెడ్డి , మల్లేష్, రాములు, సుదర్శన్, నర్సయ్య , రాజులాల్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# తాజా మాజీ సర్పంచులు అరెస్టు...

**- గత కొద్ది రోజులుగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని రిలే నిరాహార దీక్షలు.**

**- "పోరుబాట" కార్యక్రమానికి సిద్ధమైన సర్పంచులు**

**- ఉదయాన్నే ముందస్తు అరెస్టులు**

ముస్తాబాద్ నవంబర్ 04 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్ లను పొద్దున 4గంటలకు అరెస్టు చేసిన సంఘటన ముస్తాబాద్ లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గత కొన్ని రోజులుగా తాజా మాజీ సర్పంచ్ లు తమ పదవి కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు గానూ తమకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ ఆయా జిల్లా కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు.కాగా ఈ రోజు సర్పంచ్ ల ఆధ్వర్యంలో హైదరాబాదులో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సచివాలయాన్ని ముట్టడి చేయబోతున్నారు.ఈ విషయమై పోలీసులు తాజా మాజీ సర్పంచ్లను ముందస్తు అరెస్టులు చేసి ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. ఈ సందర్భంగా గూడూరు గ్రామ మాజీ సర్పంచ్ చాకలి రమేష్ మాట్లాడుతూ తమకు ఇవ్వవలసిన పెండింగ్ బిల్లుల కొరకు మండల స్థాయిలోని ఎంపీడీవో కార్యాలయం నుండి రాష్ట్రస్థాయిలో మంత్రి కార్యాలయం వరకు వినతి పత్రాలు ఇస్తున్నప్పటికిని దీనిపై స్పందించకపోగా ఇటువంటి అక్రమ అరెస్టులు చేస్తూ మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. శాంతియుతంగా చట్టబద్ధంగా చేస్తున్న వారి దీక్షలో ఇటువంటి చర్యలు తీసుకోవడం బాధాకరమని అన్నారు. తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు గాను ఇప్పటివరకు బిల్లులు రాకపోవడం సరైనది కాదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ విభాగం స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా గూడెం గ్రామ మాజీ సర్పంచ్ చిట్టినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు అయిన డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికలు, సిసి రోడ్లు చేశామని అయినా ఇప్పటికే ఆ బిల్లును రాలేవని, గతంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేస్తామని చెప్పినా ప్రభుత్వము వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇంకా వీటిపై చర్య తీసుకోకపోవడం సరికాదని అన్నారు.పంచాయతీ శాఖ మంత్రి సీతక్క ను పలుమార్లు కలిసి వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదని ఈ పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడం వలన తాజా మాజీ సర్పంచులు అందరూ తీవ్ర ఇబ్బందులు ఆర్థికంగా ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు.



# స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**-సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**-షెటర్ ను వెంటనే తొలగించాలి**

**-ఎంసిపిఐ(యు),ఎన్సీపీ పార్టీల డిమాండ్**

బెల్లంపల్లి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక) బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ,సింగరేణి భూములను యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారని, సింగరేణి ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న స్థలాన్ని ఆక్రమించుకొని షెటర్ ఏర్పాటు చేసిన వ్యక్తిపై,సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,ఎన్సీపీ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సింగరేణి భూములను కొంతమంది అధికారులు అండదండలతో కబ్జా చేస్తున్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,గత నాలుగు ,ఐదు రోజుల క్రితం బెల్లంపల్లి సింగరేణి ఫంక్షన్ హాల్ పక్కన గల కాళీ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తి ఒక అతిపెద్ద సెటర్ ను స్థలాన్ని కబ్జా చేసి రాత్రికి రాత్రే ఏర్పాటు చేశాడని,ఈ విషయాన్ని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, చైర్మన్,సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఈరోజు వరకు దానిని తొలగించ లేదని,ఇందులో అధికార పార్టీ నాయకుల అండదండలతో పాటు అధికారుల హస్తం ఉందని ప్రజలు భావిస్తున్నారని, దీనివల్ల నీతి నిజాయితీగా పనిచేసే అధికారులకు చెడ్డ పేరు వస్తుందని,సామాజిక మాధ్య మాలలో, పేపర్లలో వార్తలు వచ్చినా మున్సిపల్ కమిషనర్ కాని చైర్మన్ గాని ఇతర అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని వెంటనే ఈ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ సెటర్ ను తొలగించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.



# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**-ప్రజా సమస్యలపై స్పందించే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి**

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్**

ఇబ్రహీంపట్నం నవంబర్ 04 (తెలంగాణ పత్రిక):-మంచాల మండలంలోని వివిధ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షులు కావలి బుగ్గ రాములు,మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంబాల బుగ్గ రాములు,మాధగోని జంగయ్య గౌడ్ సోమవారం రోజు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని తొర్రూర్ క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా నేను ఉన్నాను అంటూ,ధైర్యంచెప్పి వెంటనే అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించే గొప్ప ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తాను అందుబాటులో ఉన్న,లేకపోయినా ఫోన్ చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే గొప్ప నాయకుడు,ఆపద్బాంధవుడు మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు.ఇలాంటి గొప్ప ఎమ్మెల్యేకు పార్టీ అధిష్టానం మంత్రి పదవి కేటాయిస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా,ఇంకా ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుంది అని,ఎలాంటి సమస్య ఉన్న ఇంకా వెంటనే పరిష్కారం అవుతుంది అని అన్నారు.వెంటనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పై దృష్టి సారించి అభివృద్ధి చేయడంలో మంచి ఎమ్మెల్యేగా పేరున్న మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని మీడియా ద్వారా కోరారు.



# హెగ్డోలి గ్రామంలో వరి ధ్యానం కేంద్రం ప్రారంభం...

**- ఏఎంసీ చైర్మన్, మాజీ జెడ్పిటిసి..**

తెలంగాణ పత్రిక పోతంగల్ నవంబర్04.పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో విశాల సహకార సంఘం పోతంగల్ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ ప్రారంబించారు. వారు మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని,ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్, డైరెక్టర్ శ్రీనివాసరావు సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ కార్తీక్ అర్జున్ రావు నారాయణ స్థానిక నాయకులు రాము శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఉమ్మడి జిల్లాస్థాయి నెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాల ప్రజ్ఞాపూర్ లో మంగళవారం ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల విభాగంలో నెట్ బాల్ టోర్నీకి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కేపీ డానియల్, ఉపాధ్యక్షులు విజయరేఖ, కార్యదర్శి రంజిత్ కుమార్ లు తెలిపారు. నెట్ బాల్ టోర్నీ ఎంపికలకు వచ్చే వారు ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 9 గంటలకు పాఠశాలకు రావలిసిందిగా కోరారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9704611361 నెంబర్లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## తొగుట మండలంలో మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్టులు సరికాదు



**- తాజా మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు బొడ్డు నర్సింలు యాదవ్**

తొగుట, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక)తొగుట మండలం పరిధిలో మాజీ సర్పంచులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. జేఏసీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా తాజా మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని శాంతియుతంగా ఉద్యమిస్తున్న సర్పంచుల ఉద్యమాన్ని అణచివేయడం అమానుషమని తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు బొడ్డు నర్సింలు యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సర్పంచులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం చాలా బాధాకరంగా ఉందన్నారు.

## గుండన్నపల్లి గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక): గుండన్నపల్లి గ్రామంలో వెలిసిన పురాతన శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ ప్రజలు బైండ్ల పంబాల వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం శ్రీ పోచమ్మ తల్లి ప్రతిష్ట, కళ్యాణం, బోనం, కోడిపుంజులు కోయడం మొదలగు కార్యక్రమాలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రీ నల్ల పోచమ్మ తల్లి అనుగ్రహంతో గ్రామంలో పాడిపంటలు, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నామని అన్నారు. తల్లి యొక్క అనుగ్రహంతో వంద సంవత్సరాల నుండి ఆనవాయితీగా ఉన్నటువంటి ఈ దేవాలయంలో కోరిన కోరికలు నెరవేరుతాయని, గ్రామంలోని పెద్దల నుండి చిన్న పిల్లలపై తల్లి యొక్క అనుగ్రహం ఉంటుందని అన్నారు. ప్రతి సంవత్సరం తల్లి యొక్క కృప వలన పాడిపంటలు సకాలంలో పండడం వలన గ్రామంలోని ప్రజలు ఉన్నత శిఖరాలకు ఎదుగుతున్నామని పేర్కొన్నారు. సంతోషంలో తాము అమ్మవారికి బోనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పురాతనమైన అమ్మవారి దేవస్థానమును గుడి నిర్మాణాన్ని కొందరు గ్రామానికి చెందిన పెద్దమనుషులు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదగారి బీములు, రంగయ్య, సాయిలు, నరేష్, రమేష్, కుమార్, సందీప్, వెంకటేష్, నరసింహులు, భాస్కర్, సాయిబాబు, సత్యనారాయణ, అర్జున్ రావు, రవీందర్, రవికుమార్, లక్ష్మణ్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటలే మార్గం

**- అనురాధ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు**



పెద్ద గూడూరు/ కొత్తగూడా/ గంగారం:- నవంబర్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- భారత విప్లవోద్యమంలో భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం, తమ నిండు ప్రాణాలు అర్పించిన అన్నలు, అక్కలకు విప్లవ జోహార్లు అర్పిస్తూ, సిపిఐ ఎంఎల్. న్యూడెమోక్రసీ అమర వీరుల స్మారక సభల సందర్భంగా, ఈ నవంబరు 3 తారీకు, 2024 రాత్రి, గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో జరిగిన, కామ్రేడ్ రాసూరి యాకన్నా స్మారక బహిరంగ సభను గజ్జి లింగన్న అధ్యక్షతన నిర్వహించారు. బహిరంగ సభకు ముందు, గ్రామంలో భారీ ప్రదర్శన, ర్యాలీ చేసి రాసూరి యాకన్నా, చిన్నం కోటిల స్తూపలపై, జెండా ఆవిష్కరణ చేసి, అమరవీరులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అనురాధ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు మాట్లాడుతూ.. గోదావరిలోయ ప్రతిఘటన పోరాటంలో, అనేక మంది విప్లవ వీరులు సమ సమాజ స్థాపన కోసం, పీడత ప్రజల విముక్తి లక్ష్యంగా పోరాడి అమరులయ్యారు. వారి ఆశయాలను నేటితరం ముందుకు తీసుకొని పోవాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, దున్నేవాడికి భూమి ప్రాతిపదికన అనేక ఉద్యమాలు నిర్వహించి, లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి, విముక్తికి రహదారులు నిర్మించారని అన్నారు. ఉన్నతమైన ఆలోచనలు, ఉన్నతమైన చదువులు చదువుకొని, తమ కుటుంబాలను, బంధాలను, బంధుత్వాలను వదులుకొని, పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా భావించి, తమ నిండు ప్రాణాలను విప్లవోద్యమంలో అర్పించారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, చారు మంజుందార్, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, నీలం రామచంద్రయ్య, దేవుపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, పైలా వాసుదేవరావు, దొరన్న, తోలేం గణేష్, రాసూరి యాకన్న, చిన్నం కోటి, పెనక విక్రం, లాంటి వారు ప్రాణాలు కోల్పోయారు. దోపిడి, వర్గ సమాజం అంతమయ్యే వరకు, అమరవీరులు ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని ఆమె అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో, నేటికీ పేదలు కడు దరిద్రంలో తమ జీవితాలను కొనసాగిస్తున్నారు. నిరుద్యోగం, నిరక్షరాస్యత, అసమానతలు, పేదరికం రోజురోజుకు పెరుగుతుందని, పాలకవర్గాలే లెక్కలు చెప్తున్నాయి. మరో పక్క దేశంలో సంపన్న వర్గం కూడా పెరుగుతుంది. అందుకే భారతదేశం రెండు రకాలుగా కనిపిస్తుంది. "సంపన్నుల భారతదేశం,, పేదల భారతదేశం. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా పరిపూర్తిగా అమలు చేయడం లేదని, ప్రతి పాలకవర్గ పార్టీ ఎన్నికల ముందు ప్రజలను మోసం చేయడం. గెలిచిన తర్వాత వాటిని విస్మరించడం ప్రజలు నిత్యజీవితం లో చూస్తున్నారు. పాలకవర్గాలు ఎన్ని మారినా, వారి స్వభావాలు మారకుండా ఒక్క తాను గుడ్డలాగే వ్యవహరిస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఆమె అన్నారు. అదే విధంగా ఈ యొక్క సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌవిని ఐలయ్యతో పాటుగా, పార్టీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..భారత విప్లవోద్యమాన్ని 2026 మార్చి నాటికి అంతం చేస్తాం, నిర్మూలిస్తాం తుది ముట్టిస్తాం అంటూ మాట్లాడుతున్నారు. జీవించే హక్కు స్వేచ్ఛను, హరించే విధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. చట్టబద్ధ పాలను పేరుతో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న పాలకవర్గాలను వారి విధానాలను ఎండగట్టాలనివారు



అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండిస్తున్న అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఈ సంవత్సరం అధిక వర్షాల వలన అనేక పంటలకు నష్టం జరిగిందని అన్నారు. వాటన్నింటిని ప్రభుత్వమే భేషతగా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇ. శ్రీశైలం, పార్టీ జిల్లా నాయకులు బూర్కా వెంకటయ్య, శివారపు శ్రీధర్, హలవత్ లింగ్య, బట్టు చైతన్య, నేతకాని రాకేష్, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు భువనగిరి మధు, కొటెం అచ్చన్న, కాడబోయిన నరసయ్య, అడ్డూరి వెంకన్న, సనుప వీరస్వామి, వజ్జన్న, సమ్మయ్య, యాకన్న,లతో పాటుగా అరుణోదయ కళాకారులు పాల్గొన్నారు.

# రైతు ఋణాల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట నవంబర్ 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి)చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నూతన రైతులకు ఋణాల పంపిణి కార్యక్రమాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి తో కలిసి ప్రారంభించారు .ఈ సందర్బంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గత పన్నెండు సంవత్సరాలనుండి కొత్త సభ్యులకు రుణాలు మంజూరు చేయలేదని ఇప్పుడు పదకొండు వందల మంది రైతులకు రుణాలు ఇవ్వడానికి కావలసిన నిధులు ఇచ్చామనీ జిల్లా సహకార అధికారి పర్యవేక్షణలో రాజకీయాలకు అతీతంగా ఎలాంటి పైరవీలు లేకుండా ఎకరానికి యాభై వేల రూపాయల చొప్పున లక్ష రూపాయల పరిమితితో రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుతామనీ రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే పూర్తి స్థాయిలో మాఫీ చేస్తామని అన్నారుధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన శాసనసభ్యులు దొంతి.రైతులు పండించిన పంటలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పంటలను అమ్ముకోవాలని నర్సంపేట



శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.చెన్నారావుపేట పాత సొసైటీ ప్రాంగణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి తో కలిసి ప్రారంభించి మాట్లాడారు రైతులు పంటలను మార్కెట్ కి తెచ్చే సమయంలో పంటలను ఆరబెట్టి తేవడం వల్ల ఎక్కువ ధర వస్తుంది కావున పత్తి,వరి పంటలను తేమ లేకుండా తీసుకొనిరావాలని



అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో మాత్రమే రైతులు తమ పంటలను అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

కొండపాక, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, ఎంతటి ప్రజా సమస్యలకైనా ఎర్ర జెండా పోరాటాలతోనే పరిష్కారం చూపబడతాయని, పట్టుదల, అంకితభావంతో ప్రజలు సిపిఎం నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున కొండపాక మండలం అంకిరెడ్డి పల్లి సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ సురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామ శాఖ మహాసభలో ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేడు ప్రభుత్వాలు మారినప్పటికి ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటున్నాయని ఏండ్ల తరబడి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఇంకా సమస్యలు పెరుగుతున్నాయి, తప్ప తగ్గడం లేదన్నారు. ప్రజలు సంఘటితమై సిపిఎం నిర్వహించే పోరాటాల్లో పాల్గొని ప్రజా సమస్యలను సాధించుకోవాలని, గ్రామంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు లేక అనేక కుటుంబాలకు రేషన్ కార్డులు లేక అర్హులైన వారందరికీ పెన్షన్లు రాకపోవడంతో చదువుకున్న యువత ఉద్యోగ అవకాశాలు లేక దిక్కు తెలియని పరిస్థితుల్లో భవిష్యత్తు ఏమిటని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారని, గత పది సంవత్సరాల కాలంలో ఉన్న ప్రభుత్వాలు ఊదరగొట్టే మాటలతో అనేక ఆశలు పెట్టి కాలయాపన చేశారని, నేడు ఎన్నో కొత్త హామీలను అమలు చేస్తామంటూ ఎన్నికలలో ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరును అవలంబిస్తుందని, ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని అది ఎర్రజెండా సిపిఎం పార్టీ పోరాటాల తోనే సాధ్యమవుతుందని అధికార పార్టీ నేడు అనేక హామీలను ఇచ్చి ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని నేడు అంకిరెడ్డి పల్లి గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని గ్రామానికి సాగునీటి కాలువలు తవ్వాలని డిమాండ్ చేశారు.అంకిరెడ్డి పల్లి నుండి దుద్దెడవరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, దుద్దెడలో అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, వ్యవసాయ భూముల సమస్యలు అనేకం పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటి పరిష్కారానికి పోరాటమే మార్గమని ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం ఎర్రజెండే నని ఈ ఎర్రజెండా పోరాటాలకు మద్దతు తెలుపుతూ ప్రజలు పోరాటాలకు సిద్ధమైన నాడే మన సమస్యలకు పరిష్కారానికి మార్గం లభిస్తుందని సమస్యలతో కూడిన ప్రజలంతా ఒక్కటై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం అంకిరెడ్డి పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా తాటోజీ. రవీంద్ర చారిను, సోషల్ మీడియా ఇన్చార్జిగా సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్, మండల కమిటీ కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య, హమాలీ సంఘం నాయకులు జాలిగామ నర్సింగారావ్, కొమురయ్య, పోకల కనకయ్య, దూలం సత్తయ్య, జక్కుల. నర్సింలు, ఐలయ్య, బాలయ్య, నర్సింలు, గ్రామ



పంచాయతీ వర్కర్స్ ఐలయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాటర్ ప్లాంట్‌నీ ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**- సొంత ఖర్చుతో బోరు వేపిచ్చిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వరంగల్ జిల్లా నవంబర్ 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ఏపేస్ బాపిస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రగతి సేవా సమితి వారి సహకారంతో నూతన ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామస్తుల కోరిక మేరకు ఈ వాటర్ ప్లాంట్ ను నా సొంత నిధులతో బోర్ వేపిస్తాను అని అలాగే మీకు ఏ సహాయ సహకారాలు కావాలన్న అందిస్తానని తెలియజేయడం జరిగింది...అలాగే ప్రభుత్వం తరఫున వచ్చే పథకాలను పేదల ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు....బాపిస్ట్ చర్చ్ కి భవన నిర్మాణం కోసం ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్లి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇవ్వడం జరిగింది...అనంతరం ఇటీవల గ్రామంలో మరణించిన బర్ల లచమ్మ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు కంప్యూటర్ అందజేత...



లక్షెట్టిపేట నవంబర్,04 (తెలంగాణ పత్రిక ప్రతినిధి) విశ్రాంత ఉపాధ్యాయుడు ఆర్ఎల్ నరసింహారావు కుమారుడైన రాచకొండ విజయ రంగారావు సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు 50 వేల రూపాయల విలువ గల కంప్యూటర్ ను ప్రధానోపాధ్యాయురాలు శైలజ కు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులు వారిని శాలువ తో సత్కరించి గవర్నమెంట్ పాఠశాలల అభివృద్ధికి తమలాంటి వారి సహకారం ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా...

- వాళ్ళు క్రిమినల్స్ కాదు
- గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిన మాజీ ప్రజాప్రతినిధులు.
- తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలి.
- సుంకె రవిశంకర్మాజీ శాసన సభ్యులుచొప్పదండి.



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 04)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 12769 గ్రామ పంచాయతీలలో ఐదు సంవత్సరాల పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో ఉంచిన సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ డిమాండ్ చేసారు.రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరవుతున్న సందర్భంలో సర్పంచులను ఎక్కడికక్కడ అక్రమ అరెస్టు చేయడాన్ని, అయన ఖండిచారు.తీవ్రంగా ఖండించింది. సర్పంచులు అప్పులు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.1500 కోట్ల రూపాయలు బిల్లులు పెండింగులో ఉన్నాయని, బిల్లులు అందక సర్పంచులు ఆత్మహత్యలే శరణ్యం అని వాపోతున్నారని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్న ఇంకా బిల్లులు చెల్లించకపోవడం తాజా మాజీ సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయని అన్నారు. గాంధేయ మార్గంలో చేయతలపెట్టిన నిరసన దీక్షకు పోలీసులు అడుగడుగున అడ్డుతగిలి అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు.తక్షణమే బిల్లులు చెల్లించలని ఆయన డిమాండ్ చేసారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి





-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 4. తెలంగాణ పత్రికసోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలు వారి సమస్యలపై ప్రజావాణిలో సమర్పించే అర్జీలను పరిశీలించి వారి పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని, తన పరిధిలో లేని సమస్యలపై ఉన్నతాధికారులకు విన్నవించాలని సూచించారు. ఈ రోజు వివిధ శాఖలకు చెందిన (67) అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఇంటింటి సర్వే ఈ నెల 6 నుండి ప్రారంభించడం జరుగుతుందని, ఎన్యుమరేటర్ లకు పవార్ పాయింట్ ద్వారా మండల స్థాయిల్లో శిక్షణ నిర్వహించాలని అన్నారు. 10 శాతం మందిని అదనంగా ఎన్యుమరేటర్ లను నియమించుకోవాలని తెలిపారు. సర్వే చేసేందుకు కావలసిన స్టేషనరీ సామాగ్రి సమకూర్చాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ప్రతీ మండలంలో మాడల్ ఇళ్లు నిర్మించాలని తెలిపారు. వరి ధాన్యం సేకరణలో భాగంగా మండల, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటుచేయాలని తెలిపారు. తహసీల్దార్ , నాయబ్ తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ధాన్యం కొనుగులు కేంద్రాలను తనిఖీ చేయాలని తెలిపారు. ధాన్యం తేమ శాతం, తూకం, ధాన్యం రవాణా తదితర అంశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. వివిధ పత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలకు సంబంధిత అధికారులు రిజాయిన్డర్స్ సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్.. 51 మందికి రూ.33,000 జరిమానా

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో కలిసి గజ్వేల్ పట్టణంలోని పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 51 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేశారు. మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 51 మందికి రూ.33,000 జరిమాన విధించారని ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని వారితో పాటు ఎదురుగా వచ్చే వారికి ప్రాణభయం ఉంటుందని గుర్తించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి





- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 4. తెలంగాణ పత్రికసోమవారం రోజున కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అదనంగా హమాలీలను నియమించు కోవాలని అన్నారు. వరి ధాన్యం లో చెత్త లేకుండా జల్లెడ (ప్యాడి క్లీనర్) పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసే ముందు ధాన్యం తేమశాతం కొలవాలని తెలిపారు. ధాన్యం తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా ప్రతీ బస్తా 40.600 కిలోలు తూకం వేయాలని అన్నారు. తూకం వేసిన బస్తాలను లారీల్లో నింపి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, తహసీల్దార్ జనార్ధన్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత కుటుంబానికి అండగా కాంగ్రెస్ సర్కార్

- మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):రైతు సంక్షేమం, రైతు కుటుంబాల బాగోగులు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డి తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు బిడ్డగా రైతులకు అనేక విధాల ఆదుకునేందుకు సంక్షేమ పథకాలను ప్రారంభించారని, ఆలస్యమైన అందరికీ అందుతాయని పేర్కొన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతు బీమా ఐదు లక్షల రూపాయలు ప్రొసీడింగ్ లను బోగారి సునీత అనే రైతు చనిపోవడంతో ఆమె భర్త తనీష్ కుమార్ కు, అదే గ్రామానికి చెందిన భోగిని అనిత చనిపోయినందుకు భర్త బోయిని కనకయ్యకు ఐదు లక్షల రూపాయల రైతు బీమా ప్రొసీడింగ్ లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో భాగంగా అన్నదాతలకు పెద్దపీట వేశారని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజల్లో పెరుగుతున్న ఆధారణను చూసి తట్టుకోలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి తప్పుడు ప్రచారన్ని ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఎంసి డైరెక్టర్ రామాగౌడ్, కర్ణాకర్ రెడ్డి, నర్సాగౌడ్, కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, అంజాగౌడ్, బాలరాజ్ గౌడ్, రామచంద్ర రెడ్డి, మంద నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపెల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి- డాక్టర్ అన్నా ప్రసన్న



ఎలిగేడు, నవంబర్04, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు మండల్, శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్వగృహంలో కలిసిన పెద్దపెల్లి జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ అన్నా ప్రసన్న నూతనంగా పెద్దపెల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన అన్నా ప్రసన్నకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు , అందేలా చూడాలని మరియు క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టండి

- వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు-ప్రభుత్వ హాస్టళ్ల పరిశీలన చేయాలి-కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-4-తెలంగాణ పత్రిక:- సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని, పరిష్కారానికి సంబంధించిన వివరాలను సంబంధిత దరఖాస్తుదారుడికి అందజేయాలన్నారు. అలాగే జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, గన్ని బ్యాగ్స్, టార్ప లీన్, వేయింగ్ మిషన్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ హాస్టళ్ళను నిరంతరం పర్యవేక్షించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈనెల 6న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్ల నమోదు ప్రక్రియ గడువు ముగుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు





చిన్నశంకరంపేట ప్రతినిధి నవంబర్ 04: తెలంగాణ పత్రిక రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పిలుపునిచ్చారు. నార్సింగి మండల పరిధిలోని సంకాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ. మెదక్ జిల్లాలో 475 కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ధర్నాలు చేస్తే తప్ప వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. రైతుల సమస్యలు తీర్చే విధంగా పనిచేస్తామన్నారు. సంకాపూర్ లో మహిళా సమాఖ్య కోసం నూతన భవన ఏర్పాటు చేయాలని మహిళా సంఘ సభ్యులు ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతి పత్రం అందించారు. ఈ కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో నార్సింగ్ తాసిల్దార్ కరీం, ఎంపీడీవో ఆనంద్, ఐకెపి ఎపిఎం అశోక్, సిసి సుల్తానా, నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, టెలికాంబోర్డు మాజీ సభ్యుడు అంచనూరు రాజేష్,కాంగ్రెస్ నాయకులు సంతోష్. పర్శరాయుడు, సంఖాపూర్ మాజీ ఉపసర్పంచ్ కేశవులు, రాజాసింగ్, శేరిపల్లి గోవర్ధన్. తాళ్ల చిన్న కృష్ణ గౌడ్,డాక్టర్ నరసింహులు,నార్సింగి బాచి, చందు యాదవ్, దొంతి స్వామి. సిహెచ్ ప్రభాకర్.శంకరంపేట్ మాజీ సర్పంచ్ రాజు రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ చిరంజీవి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సమాఖ్య సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సాధించిన నిరుపేద బాలికకు ఆర్థిక సహాయం అందించిన మంత్రి,ఎమ్మెల్యే



నూతనకల్ నవంబర్ 4 (తెలంగాణ పత్రిక) నూతనకల్ మండలంలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన దంతాల అనుష తండ్రి ఎల్లయ్య సామాన్య నిరుపేద కుటుంబం నుంచి 2024 %బీజుఖ% లో %వీవీడీూ% సీటు వచ్చిన సందర్భంగా ఎర్రపహాడ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గౌరవ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు గారిని %డ% తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలవడం జరిగింది.దానికి ఎమ్మెల్యే,మంత్రి నిరుపేద కుటుంబానికి చేరో లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ పేద అమ్మాయికి ఆర్థిక చేసినందుకు మన ప్రజా ప్రతినిధులకు కాంగ్రెస్ కమిటీ నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు లింగాల రామచంద్రయ్య,గుర్రం సత్యనారాయణ,పసుల రవి యాదవ్,గుర్రం విజయ్,లింగాల సత్తయ్య ఇరుగు శ్రీరాములు మద్దిరాల శంకర్, ధర్మారపు మధుసూదన్, దంతాల ఉప్పలయ్య పాల్గొన్నారు.

## నర్సాపూర్ కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



నర్సాపూర్ (ప్రతినిధి నవంబర్:04( తెలంగాణ దినపత్రిక )రాష్ట్ర వైద్య, ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ మెదక్ జిల్లా పర్యటనల్లో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో 50 లక్షల రూపాయలతో నూతనంగా 5 బెడ్స్ సామర్థ్యంతో ఏర్పాటుచేసిన ఆధునిక డయాలసిస్ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ,ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ప్రారంభించారు. రాబోయే రోజుల్లో నర్సాపూర్ హాస్పిటల్ లో ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ ప్రారంభిస్తాం. కార్పొరేట్ తరహాలో మెరుగైన వైద్యం అందిస్తాం అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, శ్రీరామ్, అధికారులు, ఆయా పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బిజినెస్ మ్యాన్



**- కిడ్నీ బాధితునికి 10 వేల రూ.ఆర్థిక సాయం**

చందుర్తి మండలం.తెలంగాణ పత్రిక. నవంబర్ 04చందుర్తి మండల కేంద్రానికి చెందిన తోట రమేష్ అనే నిరుపేద రైతు కిడ్నీల వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ప్రముఖ బిజినెస్ మ్యాన్ న్యాత జార్జ్ స్పందించి పది రూపాయల వేలు బాధిత కుటుంబానికి ప్రముఖ సీనియర్ జర్నలిస్టు అజీమ్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు.

## రైతుల వడ్లను తక్షణం కొనుగోలు చేయాలి

**- వరిధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలి.**

**- ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,నవంబర్, 04)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని అన్ని గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వెంటనే కొనుగోలు ప్రారంభించాలి తాలు, తప్ప, తరుగు, పేరుతో రైతుల వద్ద ధాన్యానికి ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి. అన్ని రకాల వరి ధాన్యానికి 500 బోనస్ వెంటనే ప్రకటించాలి .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో చేస్తున్న ప్రకటనకు ఆచరణకు పొంతన లేకుండా పోయింది. రైతుల పంట కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు, కొర్రిలు,పెట్టకుండా పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీజేపీ - బోయినిపల్లి మండల శాఖ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాము.

# ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో**



ముస్తాబాద్ నవంబర్ 04 (తెలంగాణ పత్రిక) ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు అంశంలో మరి ఈ ప్రభుత్వంపై బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నాయకులు మరి బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఫ్యాక్స్ చైర్మన్లు ఈ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తా ఉంది. గత ప్రభుత్వం కూడా నవంబర్ 5 నుంచి 10 మధ్యలోనే వరి కొనుగోలు కేంద్రాలు ధాన్యం సేకరణ జరుగుతా ఉండే మరి అనుకోకుండా ఈ వర్షాల వల్ల కావచ్చు మరి రైతులకు పంట 20 రోజుల ముందుగానే వచ్చింది. ఎప్పుడైనా దీపావళి తరువాతనే కాంటలు మొదలు అవుతా ఉండే కానీ 20 రోజుల ముందు వచ్చేసరికి మరి రైస్ మిల్లుల్లో ఆరో ప్రకటించేసరికి అంశంలో కొద్ది లేటు అయినది ప్రజలు గ్రహిస్తున్నారు కానీ మరి గత ప్రభుత్వం చేసినటువంటి తప్పులు ఏవైతే ఉన్నాయో 10 సంవత్సరాలుగా రైతుల నుండి సేకరించినటువంటి ధాన్యాన్ని మరి రైసుమిల్లులకు ఆరో ద్వారా మరియు ధాన్యం కు సంబంధించినటువంటి బియ్యం సేకరణ ఏదైతే ఉందో తిరిగి ఆ సేకరణలో గత ప్రభుత్వం విఫలం చెందింది అని చెప్పగా తప్పదు. మరి పది సంవత్సరాలు రైస్ మిల్లుల నుంచి రావలసిన 11 వేల కోట్ల రూపాయలను ధాన్యం సేకరణ అంశం ఒకటి కారణమైతే నిజంగా యాసంగి పంటలు ఈ ప్రభుత్వం మిల్లులకు ఇచ్చినటువంటి ధాన్యం ఏదైతే ఉందో తిరిగి బియ్యాన్ని సేకరించి అంశంలో కొంచెం లేటు జరగవచ్చు కానీ ఇవ్వాల ప్రజల యొక్క డబ్బు రైతులు డబ్బును రైస్ మిల్లర్లు మరి దోచుకున్నద దోచుకుంన్నంత అనే విధంగా మరి ఆ ప్రభుత్వం వాళ్లకు వత్తాసు పలికిందని చెప్పక తప్పదు మరి ఈరోజు మేము యసంగి లో ఇచ్చిన పంట ధాన్యం ఏమున్నదో ఆ ధాన్యానికి సంబంధించినటువంటి బియ్యాన్ని పూర్తిగా రైస్మిల్లుల నుండి తిరిగి సేకరించే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం తీసుకొని ఇవాళ విజయాన్ని సాధించింది అని చెప్పక తప్పదు గత కాలంలో అకాల వర్షం వల్ల గాని వడగాళ్ల వాన వల్ల గాని రైతాంగానికి నష్టం జరిగితే ఏ ఒక్కనాడు కూడా రైతులను ఆదుకున్న పాపాన పోలేదు మొన్న యాసంగి కాలంలో మరి వడగళ్ల వాన వల్ల రైతులకు ఇబ్బంది కలిగితే వెంటనే ఈ ప్రభుత్వం ఎకరానికి పదివేల రూపాయలు చెల్లించినటువంటి ఘనత ఈ కాంగ్రెస్ పార్టీది ఈ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అని చెప్పక తప్పదు అదేవిధంగా 10 సంవత్సరాల నుండి రైతాంగానికి మరి రుణమాఫీ అనే కార్యక్రమాన్ని కెసిఆర్ తీసుకుంటే పావలా పావలా పావలా ఇస్తే బ్యాంకులో వడ్డీకే పోయింది కానీ ఇయ్యాల రైతులకు అందింది ఏమీ లేదు అని చెప్పక తప్పదు ఇయ్యాల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఉందో ఒక్కసారి మరి రెండు లక్షల వరకు రుణాలు ఏదైతే ఉన్నాయో వాటిని ఒకేసారి మాకు చేసే మరి రైతు ఏదైనా కార్యక్రమం చేసుకునే విధంగా ఇవ్వాలా రుణమాఫీ చేసిన కార్యక్రమం మరి ప్రజలు అందరు గమనిస్తూనే ఉన్నారు ఇవాళ ముసలి కన్నీరు కారుస్తూ బి ఆర్ ఎస్ పార్టీ వారి యొక్క పార్టీ ఎన్నికల్లో గత అసెంబ్లీ ఎన్నికలు అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్న వచ్చింది ప్రజలు మర్చిపోతున్నారు అని ఉనికిని కాపాడుకోవాలని ఉద్దేశంతోనే ఒక బురద జల్లాలి రైతాంగంకు నష్టం జరుగుతుంది అని చెప్పి ఈ ప్రభుత్వంపై బురదజల్లే విధంగా బి ఆర్ ఎస్ పార్టీ వాళ్లు చేస్తున్నారు ప్రజలు మొత్తం నమ్మే పరిస్థితి లేదని ఈ కాంగ్రెస్ పార్టీ ప్రక్షన హెచ్చరిస్తున్నాం మరి రైతులకు ఒకటే సూచన చేస్తున్నాం ఇవాళ వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేసి ఏ గ్రేడ్ రకానికి 2320 సాధారణ వరి ధాన్యానికి 2300 ఇచ్చి మీకు ఆర్థికంగా ఎదిగే విధంగా ఈ ప్రభుత్వం కార్యక్రమాన్ని తీసుకుంటుంది దయచేసి దళారులకు మీరు వరి ధాన్యాన్ని అమ్మ వద్దు అని చెప్పి చూపిస్తా ఉన్నాం మీకు సంబంధించిన డబ్బులు వెంటనే పడతాయి గత ప్రభుత్వం దాదాపుగా నెల 15 రోజులు రెండు నెలలు అవుతుండే ధాన్యం యొక్క డబ్బులు వచ్చేసరికి మరి మేము మూడు రోజుల్లోనే ఈ ప్రభుత్వం ఈ రైతాంగానికి డబ్బు వచ్చే విధంగా కార్యక్రమాన్ని తీసుకుంటుంది కాబట్టి దయచేసి ప్రతి ఒక్కరు కూడా వారికి సంబంధించినటువంటి పాసుబుక్ పట్టగాని మరి అదే విధంగా ఆధార్ లింకు ఉన్న బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఇస్తే త్వరగా డబ్బులు అందుకునే కార్యక్రమాన్ని ఇస్తూ అదేవిధంగా సన్నబియ్యం ఏదైతే ఉన్నాయో దానికి ప్రత్యేకంగా 500 రూపాయలు బోనస్ ఇచ్చి మరి మన రైతాంగానికి కార్యక్రమం ఈ ప్రభుత్వం తీసుకుంటుంది ఇది రైతు ప్రభుత్వం ప్రయోజనాల కోసమే పని చేస్తుంది మీలాగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం మీ జేబులు నింపుకోవడానికి పని చేసింది అని చెప్పి మేము చెప్తు ఈ రైతాంగానికి ఒకటే సూచన బి ఆర్ ఎస్ పార్టీ యొక్క ముసలి కన్నీరు మాటలను నమ్మకండి మీకు ఏ సమస్య ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సూచిస్తే మేము సమస్యను పరిష్కరించడానికి ముందంజలో ఉంటామని మేము అందరు కూడా తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందు ఉండాలి

**- తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ**





లక్షెట్టిపేట నవంబర్,04 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందు ఉండాలి అని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని గుండపెల్లి కాశయ్య ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటు చేసిన మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 6మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......ఆర్యవైశ్యుల సభ్యత్వ నమోదు కోసం నూతన కార్యవర్గం ముందుండి సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. మంచిర్యాల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం జిల్లాలో నిరుపేద ఆర్యవైశ్యుల విద్య వైద్య ఖర్చుల కు సహకరించి ముందుండాలని ఆయన కోరారు. అనంతరం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... మంచిర్యాల జిల్లాలో నిరుపేద ఆర్యవైశ్యులకు తన పదవీకాలంలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మంచిర్యాల జిల్లాలో రెండింతల సభ్యత్వ నమోదుకు తప్పనిసరి చేస్తానని తెలంగాణ రాష్ట్ర వైద్య మహాసభకు తెలియజేశారు. ప్రతి ఒక ఆర్యవైశ్య సోదరుడు తనకు సహకరించాలని కోరారు. అనంతరం ప్రధాన కార్యదర్శిగా చిలువేరు సంతోష్, ప్రధాన కార్యదర్శిగా బొద్దుకూరి రాజ్ కుమార్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా నాగిశెట్టిజ్యోతి, ప్రధాన కార్యదర్శిగా నరేందుల సాహితి, వీఆర్వో గా కేశెట్టి వంశీ, లీగల్ అడ్వైజర్ గా నళినీకాంత్, పలుపుర ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు ఐరుకుల్ల రామకృష్ణ,రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షులు నలమాస్ కాంతయ్య, గుండ పెద్ద కాశయ్య భవన స్థలదాత గుండ వీరేంద్ర దాస్, రాష్ట్ర నాయకులు ముక్క శ్రీనివాస్, గంప శ్రీనివాస్, రేణిగుంట్ల గణేష్ గుప్తా రేణిగుంట్ల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు ఉప్పల శారద, కార్యదర్శి రాధ, మహిళా నాయకురాలు చిదా సదానందకుమారి, సుమారు 600 మంది ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా డిపార్ట్మెంట్ సభ్యులకి పార్టీ అండగా ఉంటుంది-పొన్నం

**- ఎన్నికల్లో సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు ఉన్నతంగా పని చేయాలి**



నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-4-తెలంగాణ పత్రిక:- సోమవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ బత్తుల మరియు కో-ఆర్డినేటర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిత్యం పనిచేస్తూ అన్ని వేల్లో ప్రజలకి అందుబాటులో ఉంటూ పథకాల అమలు గురించి తెలియజేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమై ఉంటున్న కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రధాన పాత్ర పోషించిందని ఇప్పుడు రానున్న ఎన్నికల్లో సైతం సోషల్ మీడియా సభ్యులు ఉన్నతంగా పనిచేయాలని సూచించారు. అందుకు పార్టీ అన్ని విధాలా సభ్యులను ఆదుకునే దిశగా ఉందని భరోసానిచ్చారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఇంకాస్త ఉత్సాహం పెరిగిందని, పార్టీ సోషల్ మీడియా పనిని అప్పగించి మమ్మల్ని గుర్తించినందుకు తప్పకుండా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామని ఆదిలాబాద్ సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ బత్తుల తెలియజేశారు. మంత్రిని కలిస్నవారిలో తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ నవీన్, ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ భత్తుల, ఆదిలాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ రవికిరణ్ రెడ్డి, బోథ్ అసెంబ్లీ కోఆర్డినేటర్ కానిండే దినేష్ , నేరెడిగొండ మండల కోఆర్డినేటర్ పవర్ రాజేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

**-ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్.**

సుల్తానాబాద్,నవంబర్-04 (తెలంగాణ పత్రిక): జగిత్యాల జిల్లాలో జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో అండర్- 14 బాలుర విభాగంలో మొదటి బహుమతి,అండర్- 14 బాలికల విభాగంలో రెండవ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.అలాగే సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాలలో జరిగిన పెద్దపెల్లి జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో అండర్-17 బాలికలు మొదటి బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలలో



ఆసక్తి కనబరిచి రాణించాలని, పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులకు ఇస్తున్న ప్రోత్సాహంతో, విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్,శివ,సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా వచ్చి ఫిర్యాదును అందించవచ్చు నిర్భయంగా పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలి

**- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–4–తెలంగాణ పత్రిక:– సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డా.జి. జానకి షర్మిల ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి. తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

# మనసున్న మహారాజు తుంగతుర్తి ఎమ్మెల్యే

తుంగతుర్తి నవంబర్ 4 ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: షేక్ జానీ నూతనకల్ మండల పరిధిలో ఎర్రఫహడ్ గ్రామానికి చెందిన డి అనూష డాటర్ ఆఫ్ ఎల్లయ్య గారికి ఎంబీబీఎస్ సీటు వచ్చిన సందర్భంగా వారికి (%=౦% 100000)లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి ఎంబీబీఎస్ డాక్టర్ కోర్సు చదువుకొని డాక్టర్ అవ్వాలని. మనస్ఫూర్తిగా ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు



# సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శిగా ఎండి యాకుబ్ ఎన్నిక

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**



తెలంగాణ పత్రిక : పాలకుర్తి/తొర్రూరుబీసిపిఎం పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శిగా ఎండి యాకూబ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . సోమవారం రోజు పార్టీ మండల ఐదవ మహాసభలు రెండో రోజు గుర్తురు గ్రామంలో బొల్లం మమత, మార్క సాంబయ్య, ఉమ్మగాని యాకయ్యల అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని 11 మంది తో నూతన మండల కమిటీ ఏర్పాటయింది. రెండవసారి మండల కార్యదర్శిగా తిరిగి ఎండి యాకుబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎస్సారెస్పీకాలువలు తోవారు తప్ప ఫీల్డ్ ఛానల్ పూర్తి చేయలేదు వాటిని వెంటనే పూర్తి చేసి మండలంలో అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలి.. అదేవిధంగా తొర్రూర్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటైన తర్వాత డివిజన్ కేంద్రంలో ఉండవలసినటువంటి సబ్ రిజిస్టర్ ఆఫీస్, ట్రెజరరీ, ఫైర్ స్టేషన్, వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, పోస్టుమార్టం సెంటర్ లో రెగ్యులర్గా పోస్టుమార్టం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి, తొర్రూర్ నుండి కేసముద్రం మండల కేంద్రానికి ప్రతిరోజు ఆర్టిసి బస్సు నడపాలి, మాటేడు పెద్ద చెరువును మినీ రిజర్వాయర్ చేయాలి, తొర్రూర్ పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ పనులు వెంటనే ప్రారంభించాలి. పై తీర్మానాలపై పోరాటాలు నిర్వహిస్తామని పోరాటాలు నిర్వహిస్తామని మాసభలు తిరిగింది మహాసభలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, సాయిమల్లు, డోనక దుర్గయ్య, ధరావత్ యాకయ్య ,మార్క సాంబయ్య బోర స్వామి బొల్లం మమత, జమ్ముల శ్రీను, బంధు నారాయణ, కే.యాకయ్య, వెంకట్ రెడ్డి ,నజీర్, తాళ్ల వెంకటేశ్వర్లు జయశంకర్, అఫ్జల్ బీ, స్వరూప మనమ్మ, ఎల్లమ్మ మమత సోమలక్ష్మి, శాఖా కార్యదర్శులు పార్టీ ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

# ఒక్క పూట బడి–మనుగడ కు ముప్పు..

**- 2 పూటలు నడిపేందుకు అన్వేషించాలి**

**- టిపిటిఎఫ్-డిటిఎఫ్.**



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 4:కుల గణన మూలంగా ప్రాథమిక పాఠశాలలు కేవలం ఒక పూటే పని చేయడం పట్ల ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని టి పి టి ఎఫ్–డి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ మేరకు పిఎస్ లు రెండు పూటలా నడిచేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో బాలరాజుకు సంఘాల బాధ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేవలం పిఎస్ లలోని ఉపాధ్యాయులు, హెచ్ఎం లను ఎన్యుమరేటర్లుగా తీసుకోవడం సరైంది కాదన్నారు. దీంతో మధ్యాహ్నం సెలవు ప్రకటించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం పూట బడినడిపి మధ్యాహ్నం వేళ కులగణన సర్వే చేయడంతో కుటుంబ పెద్దలు తమ పనులకు బయటకు వెళ్తుంటారని దీంతో ఇళ్లలో ఎవరు ఉండరన్నారు. మధ్యాహ్నం సెలవు ప్రకటించడంతో పిల్లలు ఇళ్లకు వెళ్లి ఇబ్బందులకు గురవుతారన్నారు. దీనిని అధిగమించడానికి ఇతర మార్గాలు అన్వేషించాలని ఎంఈఓ ను,ఎంపీడీవోను వారు కోరారు. కార్యక్రమంలో టిపిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సైదులు పాషా, డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ పెరుమాండ్ల యాదగిరి,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంగ శ్రీనివాస్,మండల రాజు,మధుసూదన్, కే. ప్రభాకర్ ,రాజయ్య, సుధాకర్, రాజశేఖర్,దేవేందర్,రాగి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిరోజు సందర్భంగా పునర్నిర్మాణ ఆలయమునకు విరాళం





కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 04 ( తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండల కేంద్రంలో పుననిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల వాస్తవ్యులు అంకం దేవరాజం–కీ.శే:చంద్రకళ ల చిన్న కుమారుడు శ్రీ అభయాంజనేయ ఫిల్లింగ్ స్టేషన్ (హెచ్ పి సి ఎల్.డీలర్) అంకం ప్రవీణ్ – ప్రియాంక వీరి సంతానం కూతురు: ఈశాన్వి,కుమరుడు: భువన్ ల కుటుంబం రాజ పోషకులుగా 50,116=00/–(యాభై వేల నూట పదహారు)ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ, భక్తులు, గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. స్వామివారి అనేక అనేక మంగళ శాసనములు)

# ప్రధానోపాధ్యాయులుగా చీకటి వెంకట్రాం నర్సయ్య నియామకం

**- జడ్పీహెచ్ఎస్ కే సముద్రం విలేజ్ పాఠశాల**



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 4( తెలంగాణ పత్రిక):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ ప్రధానోపాధ్యాయులుగా చీకటి వెంకట్రాం నర్సయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇట్టి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న కొత్త జగన్మోహన్ రెడ్డి అక్టోబర్ 31న పదవీ విరమణ పొందినారు. అట్టి స్తానములో జిల్లా విద్యాశాఖ అధికారి, చీకటి వెంకట్రాం నర్సయ్య ను ప్రధానోపాధ్యాయులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన గ్రంథాలయ చైర్మన్

సుల్తానాబాద్,నవంబర్–04 (తెలంగాణ పత్రిక):పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఇటీవల నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ గా నియామకమైన మినుపాల ప్రకాశరావు లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను సోమవారం తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.



# మాజి ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

సుల్తానాబాద్,నవంబర్–04 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి పల్లా సురేష్, తల్లిదండ్రులు ఇరువురు పల్ల సరోజన–సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు పల్లా రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పల్లా మహేష్, పల్లా శ్రీనివాస్ లను ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు సోమవారం పరామర్శించారు. వారి తల్లిదండ్రుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,జిల్లా జడ్పి మాజీ వైస్ చైర్మన్ రేణుక రాజనర్సు, కదంబాపూర్ మాజీ సర్పంచ్ కోడం అజయ్,పడాల సతీష్, మహేందర్, జూపల్లి రాజేశ్వరరావు,ఫకీర్ యాదవ్,సంపత్,తదితరులు పాల్గొన్నారు.



# సేవాదళ్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన లక్కం బాబుకు ఘన సన్మానం

వీర్నపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,04)రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడవి పదిర గ్రామ వాస్తవ్యులు లక్కం బాబు ను వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైనందుకు వారికి కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తు బొకే అందజేసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్ యాదవ్, జోగుల కాంతయ్య , మండేపల్లి రవి ముదిరాజ్, దయ్యాల అంజి , సాన అనిల్ కుమార్ పటేల్,గుగులోత్ గోపాల్ నాయక్, కన్నం దేవరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో శకుంతల దేవి జన్మదిన వేడుకలు

**- ప్రిన్సిపల్ బి. లావణ్య**



కొడిమ్యాల ప్రతినిధి నవంబరు 04.(తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో మానవ కంప్యూటర్ శకుంతల దేవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి. లావణ్య గణిత ఉపాధ్యాయులు శకుంతల దేవి చిత్రపటానికి పూలమాల సమర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ మానవ కంప్యూటర్ గా పేరుపొందిన శకుంతల దేవి లెక్కల పై పట్టు సాధించి వేగంగా లెక్కలు చేయడంలో కంప్యూటర్ను మించిపోయి మానవ కంప్యూటర్ గా పేరు పొందడం జరిగిందని విద్యార్థు లు గణితం పట్ల ఆసక్తిని చూపి జీవితంలో ఉన్నత స్థాయిని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు మహేందర్,శరణ్య లు మరియు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# హరీష్ రావు వెల్లిస్తున్న వేదాలతో నత్త కూడా నవ్వుతోంది

**- కేసీఆర్ చేసిన తప్పులను కాంగ్రెస్ పార్టీకి అంటగడ్తారా**

**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):పదేండ్ల టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేసిన పాపాలన్నింటిని హరీష్ రావు కాంగ్రెస్ కాంగ్రెస్ పాఠరీకి అంట గడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మామ కేసీఆర్ హయాంలో జరిగిన తప్పిదాలను అప్పట్లో ప్రశ్నించని హరీష్ రావు ప్రస్తుతం ఆ తప్పులన్నింటిని సీఎం రేవంత్ రెడ్డిపై వేస్తుండడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వ హయాంలో సర్పంచులు సొంత డబ్బు వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేయగా, ఆ మంచి పనులను బిఆర్ఎస్ ఖాతాలో వేసుకున్నప్పటికీ నిధులు మాత్రం మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. అప్పుల పాలై కొంతమంది సర్పంచ్ లు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ సర్పంచుల బిల్లులు కేసీఆర్ చెల్లించలేదని, ఈ విషయం తాజా మాజీ సర్పంచులకు తెలియంది కాదని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని కేసీఆర్ తన హయాంలో టీచర్ల పదవీకాలం పెంచగా, ప్రస్తుతం వారు ఒక్కొక్కరుగా పదవి విరమణ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఖజానా దోచుకున్న కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవితలు పెద్ద పెద్ద ఫా%శీ%హౌజ్ లు పెట్టుకొన్నారన్నారు. కేసీఆర్ ఘనకార్యంతో రాష్ట్రం అప్పుల పాలు కాగా, ప్రస్తుతం ఆ అప్పులు తీర్చడానికే మళ్లీ అప్పులు చేయడం, రాష్ట్ర ఆదాయం వెచ్చించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. తమ తప్పిదాలు ఇతరులపై నెట్టకుండా ఆత్మ విమర్శ చేసుకోవాలని, తమ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల ఫలితంగా ప్రజలు బుద్ధి చెప్పినట్లు ఇప్పటికైనా గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. అవసరమున్న ప్రతిచోట ధాన్యం, సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–4–తెలంగాణ పత్రిక:– జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. గోదాం నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

**- గ్రామ శాఖ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్**

పాలకుర్తి, నవంబర్04(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ అన్నారు. మండలంలోని ఇరవెన్ను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గోరంతల భాస్కర్ ఇటీవల మృతి చెందాడు. దీంతో భాస్కర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం 25 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ.సోమవారం రోజు రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉందంటే అది కార్యకర్తల కష్టఫలమే అన్నారు. వారికి ఎలాంటి ఆపద వచ్చినా పార్టీ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటామని చెప్పారు. మాజీ సర్పంచ్ కొమురొాజు సోమన్న మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి సత్తిరెడ్డి పాలకుర్తి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ కూస భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పొన్నాల రవి రెడ్డి ముసుకు బాబురెడ్డి



కొనుకటి ఎల్లారెడ్డి తోడుసు మల్లేష్ తో ఐలయ్య పొన్నాల దామోదర్ రెడ్డి%జూఖఎం% డైరెక్టర్ ముసుకు కేశవరామ్ కొడుశాల బాబు శిఖలం ప్రభాకర్ లొంక భీమయ్య ఎండి హైమద్ యూత్ నాయకులు జక్కుల శోభన్ బాబు కూస అనిల్ లొంక ఎల్లేష్ తదితర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గోదాల శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు

ఎలిగేడు, నవంబర్04, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు సింగిల్ విండో మాజీ చైర్మన్ గోదాల శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గోదాల శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని సోమవారం రోజున మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు పరామర్శించి సానుభూతి తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ మండిగ రాజనరసయ్య, ఐలయ్య, తిరుపతి, సాయి పవన్, రైతు సమన్వాయ మాజీ అధ్యక్షుడు కోతి రెడ్డి శరత్ రెడ్డి, కొండల్ రెడ్డి, గుడుగుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడల్లో రజత పతకాలు సాధించిన సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు

తెలంగాణ పత్రిక : పాలకుర్తి/తొర్రూరుబీ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం సెయింట్ జాన్స్ హైస్కూల్లో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వూషూ' రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు అండర్ 19 బాలుర 65కేజీల విభాగంలో శ్రీనాథ్, 60 కేజీల విభాగంలో మధు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో రజత పతకాన్ని సాధించారు. రాష్ట్రస్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం సిద్ధార్థ హైస్కూల్ చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు, ప్రిన్సిపల్ జయప్రకాష్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ స్కూల్ సిబ్బంది ప్రభాకర్, కుమారస్వామి, భానుచందర్, కవిత, రమేష్, విజయ, బోధనేతర సిబ్బంది,



తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురంలో ఐకెపి సెంటర్ ప్రారంభోత్సవం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/గంగారం:- నవంబర్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం కోనాపురం గ్రామంలో, సోమవారం రోజున ఐకెపి సెంటర్ ను ప్రారంభించారు. ఈ ఐకెపి. కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవంలో, గ్రామ పెద్దలు కుంజ బిక్షపతి, కర్ర జనార్దన్ రెడ్డి, కడారి భాస్కర్ రెడ్డి, బొల్లం ఉపేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లం ఐలయ్య, సంజీవరెడ్డి, యూత్ అధ్యక్షులు బొల్లం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ సర్కార్ లో, ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ తో, క్వింటా 2300 ధరతో, మొత్తం గాను ఒక కింటాకు గాను 2800 రూపాయలు రైతులకు గిట్టుబాటు ధర అవుతున్నది. గిట్టుబాటు ధర, బోనస్ కలిపి ఇస్తున్నందున, గత కాంగ్రెస్ పార్టీ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన హయాంలో, నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాలనలో, ప్రతి క్వింటాకు



500 రూపాయలు ఇస్తున్నందున, రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

బెల్లంపల్లి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక) బెల్లంపల్లి మండల ఐకెపి వివో ఏలు, ఎంపీడీవో ఆఫీస్ ఐకెపి ఎమ్మెస్ ఆఫీస్ నందు ధర్నా నిర్వహించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, కనీస వేతనం 26,000 చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, బీమా సౌకర్యం 10 లక్షలు తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, లేనియెడల ఈనెల 11, 12వ తారీకు న 48 గంటలు కలెక్టర్ ఆఫీస్ ల ముందు ధర్నా చేపడతామని తెలియజేస్తూ బెల్లంపల్లి ఎంపీడీవో కి , ఐ కె పి మండల సమైక్య అధ్యక్షురాలు కి, ఏ పి ఎం బెల్లంపల్లి కి వినతి పత్రం అందజేశారు .ఐకెపి వి ఓ ఎ, అధ్యక్షుడు పొట్ట పోశం, సహాయ కార్యదర్శి కందుల అశోక్, ప్రచార కార్యదర్శి, కామెరా వెంకటస్వామి, డి కవిత, మల్లేశ్వరి, భాగ్యలక్ష్మి, సరిత, మంజుల, శివ కృష్ణ, శ్రీనివాస్ లు పాల్గొన్నారు





# రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని సిపిఎం నిరసన

చేర్యాల, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక): మండలంలోని శభాష్ గూడం నుండి సాల్వాపూర్ వరకు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం శభాష్ గూడెం రోడ్డుపై గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యుడు కనకయ్య మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం నుండి పనులు ఆపివేశారని దీంతో ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. వెంటనే ఆర్అండ్బి అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు నివారించాలని లేని పక్షంలో శభాష్ గూడెం, సాల్వాపూర్ రెండు గ్రామాల ప్రజలను ఏకం చేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాన్ల రమేష్, దాసరి కనకయ్య, గంధాల బాలు, బొడ్డు ప్రకాశం, బండ



కింది సంపత్, దన్ల కొమురయ్య, నాగపూర్ కిరణ్, గొలుసుల సురేష్, బొడ్డు నాగేష్, మహేష్, రాజు, శ్రీకాంత తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ ద్వారా పత్తికొనుగోళ్ళ ప్రారంభం...

**- రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి-ఎమ్మెల్యే**

**- ఆలయ అభివృద్ధి పనులకి భూమి పూజ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-4-తెలంగాణ పత్రిక:- సోమవారం భైంసా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రామారావు పాటిల్ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్ లు కలిసి ప్రారంభించారు. 2024-25 సంవత్సరానికి గాను రూ.7521 క్వింటాలు పత్తికి కనీస మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అందుకు రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాలలో విక్రయించేందుకు ఆసక్తి చూపి సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పాటిల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్ తెలిపారు. అనంతరం కుంటాల మండలం కల్లూరు సాయిబాబా ఆలయ ప్రహరి గోడ మరియు కళాతోరణం కోసం దేవాదాయ శాఖ ద్వారా విడుదలైన 45 లక్షలతో అభివృద్ధి పనులకు గాను సోమవారం భూమి పూజ చేశారు.




# విద్యార్థి దశ చాలా కీలకం

**- మహిళల రక్షణ, చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్, బాడ్ టచ్, సోషల్ మీడియా, సెల్ ఫోన్ లపై అవగాహన**

**- విద్యార్థి దశ నుండే ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించాలి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):బాలికలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, జరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి తెలిపారు. సోమవారం గజ్వేల్ లో ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగం దాని పర్యవసానాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. సోషల్ మీడియా దాని యొక్క పరిణామాలు, సైబర్ క్రైమ్స్, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుక్మతలు, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళలు, పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాలు, సైబర్ ఆన్లైన్ మోసాలు, ఆన్లైన్ లోన్, న్యూడ్ కాల్స్, సోషల్ మీడియా వల్ల జరిగే నష్టాలు, లాభాలు



తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ "100 " సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ప్రసంగించారు. డివిజన్ షీటీం బృందం, స్కూల్, కాలేజ్ ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపకులు, గజ్వేల్ డివిజన్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో ప్రజా పాలన...

**- పుస్తక సంకలనంలో చోటు దక్కించుకున్న పిన్నింటి రత్నం**

కొమురవెల్లి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ భాష సాంస్కృతికశాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో రూపొందించిన 80 పాటల సంకలన పుస్తకంలో ప్రగతి పథంలో ప్రజా పాలన పుస్తకములో తెలంగాణ ప్రజా సాంస్కృతిక రచయితలు అభినయ శ్రీనివాస్ యశ్పాల్, కోదారి శ్రీనివాస్, అంబటి వెంకన్న, చంద్రప్రకాష్, జలజ, దేవత, సుధాకర్, బుర్ర సతీష్, చీకోడు నర్సన్న, జనగామ శంకర్, రచయితలతో పాటుగా



కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం రచించిన రెండు పాటలను ప్రభుత్వం ముద్రించిన పుస్తకములో ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిన్నింటి రత్నం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలుపరుస్తున్న ఆరు గ్యారంటీల సంక్షేమ కార్యక్రమాలు ప్రజాభివృద్ధి పథకాలపై ప్రజల భాషలో జానపద శైలిలో ఈ పాటల పుస్తకం రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన ఈ యొక్క పాటల పుస్తకంలో అవకాశం కల్పించిన ప్రధాన సంపాదకులు బాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. సిద్దిపేట కవులు కళాకారులు సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

# విలువిద్య-కత్తి సాము పోటీలు ప్రారంభం..

**- రాష్ట్రం నుంచి 600 మంది స్టూడెంట్స్ హాజరు.**

**- ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య..**

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 4:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రం విద్యాలయాల సముదాయ ఆవరణంలో మానుకోట జిల్లా ఆధ్వర్యంలో 68వ,రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ విలువిద్య-కత్తి సాము క్రీడా పోటీలు సోమవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఎస్. జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి జి సత్యనారాయణ, నెల్లికుదురు జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం ఎం.రవి,గౌట్ హైస్కూల్ హెచ్ఎం జీవన్,జీజేసి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సుధాకర్,స్థానిక ఫిజికల్ డైరెక్టర్ చెడుపల్లి ఐలయ్య, సునీత, కోమటిపల్లి,తొర్రూరు ఫిజికల్ డైరెక్టర్స్ మధుకర్,ప్రవీణ్,లతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు జెడ్ పి హెచ్ ఎస్ ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య సంబంధిత వివరాలు



తెలుపుతూ..14-17 సం.ల విభాగాల బాలబాలికలు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 600 మంది పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు.100 మంది వివిధ రకాల అధికారులు కనుసన్నల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీలు నేడు(మంగళవారం) ముగియనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల బాధ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏ.ఎస్.రావు జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్అక్టోబర్ 4 ( తెలంగాణ పత్రిక )డాక్టర్ ఏఎస్ రావు జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. 40 రోజులుగా జరుగుతున్న ఆయన జయంతి ముగింపు వేడుకలు సౌత్ కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ ఏఎస్ రావు శాస్త్రవేత్త గా చేసిన కృషి అభినందనీయం అని ఆయన అన్నారు.ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాలి అని ఆయన చెప్పారు.ఆయన జీవిత చరిత్ర ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా వుంటుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ %ణతీ% డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు



రాఘవ రెడ్డి , యాదగిరి రావు , రమేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈసారి అంతకుమించి..

## మహేష్ సినిమా కోసం జక్కన్న పెద్ద స్కెచ్



ఇంతవరకు అపజయం ఎరుగని దర్శకుల్లో రాజమౌళి మొదటి వరుసలో ఉంటారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటి వరకు తీసిన ప్రతీ ఒక్క సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు నమోదు చేసుకున్నాయి. ఇక ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి తెరకెక్కిస్తోన్న చిత్రంపై ఇప్పటి నుంచే అంచనాలు ఓ రేంజ్‌లో పెరిగిపోయాయి. ఈసారి రాజమౌళి మహేష్ బాబుతో సినిమాను తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ 29 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా రానుంది. బాహుబలి, ట్రిపులార్‌తో ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులను ఆకట్టుకున్న జక్కన్న ఈసారి అంతకుమించిన కథతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసేందుకు వస్తున్నారు. అంచనాలకు అనుగుణంగా ఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రపంచ స్థాయి చిత్రంగా తెరకెక్కించనున్నారు రాజమౌళి. దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్న ఈ సినిమాను భారత్‌తో పాటు ఇతర దేశాల్లోనూ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. సాధారణంగా రాజమౌళి సినిమాలు అంటేనే విజువల్ ఎఫెక్ట్స్ ఓ రేంజ్‌లో ఉంటాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఈసారి జక్కన్న అంతకు మించి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సినిమాలోని కొన్ని పాత్రలను సృష్టించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగిస్తున్నారని సమాచారం. కొన్ని పాత్రలను, జంతువులను సృష్టించేందుకు ఈ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు వీఎఫ్ఎక్స్‌తో మాయ చేసిన జక్కన్న ఇప్పుడు ఏఐతో వండర్ చేయనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇక ఈ సినిమా కథ అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగనుందని వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2027లో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

# 'సరికొత్త ప్రపంచాన్ని సృష్టించనున్నాం'

## బన్నీ, త్రివిక్రమ్ మూవీపై ప్రొడ్యూసర్




అల్లు అర్జున్, త్రివిక్రమ్ కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు ఎలాంటివో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇప్పటి వరకు వచ్చిన మూడు చిత్రాలు భారీ విజయాన్ని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. జులాయి, సనాఫ్ సత్యమూర్తి, అలవైకుంఠపురం.. ఈ మూడు సినిమాలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం నమోదు చేసుకున్నాయి. కాగా ఇప్పుడీ వీరిద్దరి కాంబినేషన్‌లో నాలుగో సినిమా రానున్న విషయం తెలిసిందే. అల్లుఅర్జున్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రానున్న 4వ సినిమాకు సంబంధిచి తాజాగా నిర్మాత నాగవంశీ చేసిన వ్యాఖ్యలు అభిమానుల్లో జోష్‌ను నింపాయి. ఈ సినిమాకు సంబంధించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు పంచుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ పనులు చివరి దశలో ఉన్నాయన్న నాగవంశీ.. 'పుష్ప 2' పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. జనవరిలో స్పెషల్ ప్రోమోతో సినిమాను ప్రకటిస్తామన్నారు. మార్చిలో అల్లుఅర్జున్ సినిమా షూటింగ్‌లో పాల్గొంటారని నాగ వంశీ తెలిపారు.

ఇప్పటి వరకు ఎన్నో అద్భుత చిత్రాలు తెరకెక్కించిన రాజమౌళి సైతం టచ్ చేయని కథాంశంతో ఈ సినిమా రానుందని చెప్పుకొచ్చారు. ఈ సినిమా కోసం ఇప్పటివరకు దేశంలో ఎవరూ చూడని కొత్త ప్రపంచాన్ని సృష్టించనున్నామని ఆయన చెప్పుకొచ్చారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని నాగ వంశీ చెప్పుకొచ్చారు. దీంతో వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న సినిమాపై ఇప్పటి నుంచే అంచనాలు పెరిగిపోయాయి. కాగా దేవర సినిమా సమయంలో టికెట్ల ధరల వ్యాఖ్యలపై నాగవంశీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై నాగవంశీ మరోసారి స్పందించారు. ఒక ఏడాదిలో మూడు, నాలుగు పెద్ద సినిమాలకే టికెట్ల ధరలు పెంచుతున్నట్లు చెప్పారు. పెద్ద సినిమాలకు బడ్జెట్ ఎక్కువ అవుతుంది కాబట్టి వారం రోజులు టికెట్ల రేట్లు పెంచుతామన్నారు. జనాల దగ్గర డబ్బులు తీసుకోవడం వారి ఉద్దేశం కాదని తన వ్యాఖ్యలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశారు.

# పుకార్లపై ఆలియా భట్ స్ట్రాంగ్ కౌంటర్..



సోషల్ మీడియాలో తనపై వస్తున్న పుకార్లపై బాలీవుడ్ నటి ఆలియా భట్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారు ఆలియా భట్. అయితే ఈ భామకు కొన్ని రోజులుగా ట్రోలర్స్ చుక్కలు చూపిస్తున్నట్లు సమాచారం. ఆమె ఇటీవల బొటాక్స్ ట్రీట్ మెంట్ చేసుకుని ముఖం అంతా పెరాలసిస్ కు గురైందని కూడా ట్రోల్స్ చేస్తున్నారు. అందుకే ఆమె ఎక్కువగా బయటకు రావడంలేదని పుకార్లు వైరల్ చేస్తున్నారు. మరికొందరు ఓ అడుగు ముందుకేసి.. ఆమె ముఖానికి ప్లాస్టిక్ సర్జరీ చేసుకున్నారని.. జీగ్రా మూవీ రిలీజ్ వేడుకల్లో ఆమె ముఖం కాస్తంత భిన్నంగా కన్పించిందని కూడా రూమర్స్ వ్యాప్తి చేశారు. రూమర్స్ పై స్పందించిన ఆలియా ఎక్స్ వేదికగా సంచలన పోస్ట్ పెట్టారు. దీంతో ఆమె చేసిన పోస్ట్ బాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. గత కొన్ని రోజులుగా తన శరీరంపై సోషల్ మీడియాలో కామెంట్స్ చేసేవారికి ఆలియా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి రూమర్స్ వ్యాప్తి చేసేముందు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎలాంటి నిర్ధారణ చేయకుండా ఇలాంటి రూమర్స్ సృష్టించి వీరంతా తమాషాలు చేస్తు న్నారా..? ఎలాంటి ప్రూఫ్ లేకుండా ఎదుటి వ్యక్తులపై ఇలాంటి కామెం ట్స్ చేయడం నేరం అని మీకు తెలియదా.. అని ప్రశ్నించారు. కేవలం వ్యూస్ కోసం ఇలా చేయడంలో అర్థం లేదని.. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో మహిళలు కూడా ఉండడం సిగ్గుచేటన్నారు ఆలియా. ఆధారాలు లేకుండా అర్థంపర్థంలేని రూమర్స్ ఎందుకు వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు. పెరాలసిస్ ఎఫెక్ట్ అయిందని, బాడీ షేమింగ్ కు సంబంధించి ఇష్టమొచ్చినట్టు రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది పనిగట్టుకుని ఇటీవల ఫేమస్ పర్సనాలిటీస్ పై లేని పోని రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇప్పటికే చాలామంది ఫేమస్ నటీ, నటులు సైతం ఈ ట్రోలర్స్ బారినపడి తరచుగా వార్తల్లో నిలుస్తున్నారని.. రూమర్స్ వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలీవుడ్ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఇలాంటి ట్రోల్స్ పై ఆలియా స్పందిం చడం ఇదేం తొలిసారి కాదు. ప్రముఖ దర్శక, నిర్మాత మహేష్ భట్ కుమార్తెగా వెండితెరకు పరిచయమైన ఆలియా.. తనపై ఎక్కువగా విద్వేశపూరితమైన పోస్టులు పెడుతున్నారని.. అవి తన దృష్టికి వచ్చాయని గతంలోనూ తెలిపారు. ఇదిలా ఉండగా ఆలియా భట్ ఇటీవల జీగ్రా మూవీలో నటించారు. ఆలియా, వేదాంగ్ రైనాలు ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు వాసన్ బాలా దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందని తెలుస్తోంది.

# నేను అలా చేస్తే ప్రేక్షకులు విసిగిపోతారు

## బాలీవుడ్‌పై సాయిపల్లవి వ్యాఖ్యలు



'రామాయణ'తో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు నటి సాయిపల్లవి ఈనేపథ్యంలోనే బాలీవుడ్ పీఆర్ ఏజెన్సీలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారామె. తరచూ లైమ్‌లైట్‌లో నిలవడం కోసం అక్కడి నటీనటులు పీఆర్ ఏజెన్సీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటారని చెప్పారు. తాను బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో ఒక వ్యక్తి తనకు ఫోన్ చేసి.. దీనిగురించే అడిగారని 'అమరన్' ప్రమోషన్స్‌లో తెలిపారు. "బాలీవుడ్‌కు చెందిన ఒక వ్యక్తి ఇటీవల నాకు ఫోన్ చేశారు. నన్ను నేను ప్రమోట్ చేసుకోవడానికి.. తరచూ వార్తల్లో నిలవడం కోసం పీఆర్ టీమ్‌ను నియమించుకుంటారా? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉండగలను. ప్రేక్షకులు తరచూ నా గురించి మాట్లాడుకుంటారు. దానివల్ల నాకు ఎలాంటి ఉపయోగం లేదనిపించింది. ఎందుకంటే, తరచూ నా గురించి మాట్లాడాలన్నా ప్రేక్షకులకు విసుగు వస్తుంది. అందుకే నాకు అలాంటిది ఏమీ అవసరం లేదని చెప్పా" అని సాయిపల్లవి తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. బాలీవుడ్ సెలబ్రిటీలు తరచూ వార్తల్లో ఉండటానికి కారణం పీఆర్ బృందాలేనని పలువురు భావిస్తున్నారు. ఈమేరకు కామెంట్స్ చేస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌ను నితేశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా కనిపించనున్నారు. సీత పాత్రలో సాయిపల్లవి.. రావణుడిగా యశ్ నటిస్తున్నారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. 'అమరన్' విషయానికి వస్తే.. ఉగ్రదాడిలో అమరుడైన మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితాధారంగా ఈ సినిమా తెరకెక్కింది.

# ఉదయాన్నే రస్క్‌టీ తీసుకుంటున్నారా?



ఉదయాన్నే టీలో రస్క్ తినేవారు చాలా మంది ఉంటారు. ఇంకొంతమందికి ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తరచుగా టీ, రస్క్ తినే అలవాటు కూడా ఉంటుంది. అయితే రస్క్, టీ కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎప్పుడో ఒకసారి అయితే పర్లేదు కానీ, రోజూ అదే పనిగా తీసుకుంటే మాత్రం అనారోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ రస్క్, టీ తీసుకోవడం వల్ల వచ్చే సమస్యలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రస్క్ తయారీ కోసం పిండి, చక్కెర, పామాయిల్‌ను ఉపయోగిస్తారు. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇవి తినడం వల్ల మలబద్ధకం సమస్యకు దారి తీసే ప్రమాదం కూడా ఉందంటున్నారు. ఇది బరువు పెరగడానికి కూడా కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఇందులో వీటిలో తయారీలో ఉపయోగించే గ్లూటెన్ ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది. ఇక రస్క్‌ల తయారీలో ఉపయోగించే ట్రాన్స్ ఫ్యాన్స్ శరీర జీవక్రియపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. వీటివల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు వేగంగా పెరిగే అవకాశాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. దీర్ఘకాలంలో ఇవి గుండె సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉంటాయనేది నిపుణుల మాట. అధిక మొత్తంలో చక్కెర, పిండి ఉండే ఈ రస్క్‌లు బరువు పెరగడానికి కారణమవుతాయి.ఇది గుండె ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇవి తినడం వల్ల మలబద్ధకం సమస్యకు దారి తీసే ప్రమాదం కూడా ఉందంటున్నారు. ఇది బరువు పెరగడానికి కూడా కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. అంతేకాదు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి కూడా దారి తీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే రస్క్‌ల తయారీలో మైదా పిండిని ఉపయోగిస్తారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# కన్నాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



జగిత్యాల మండల్ నవంబర్ 4(తెలంగాణ దినపత్రిక) జగిత్యాల మండలంలోని కన్నపూర్ గ్రామంలో డిసిఎంఎస్ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్ము సురేందర్ మాట్లాడుతూ శుభ్రపరచి తేమ శాతం వచ్చిన ధాన్యం గ్రేడు "ఏ" రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2320లు, గ్రేడు "బి" సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 లు చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలుకు రూ. 500 లు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ వరుణ్, సురేందర్, సందిల సత్తయ్య, గంగారాం, నక్క సత్తయ్య, శంకరయ్య, తాలూకా సత్తయ్య, నవీన్, ప్రశాంత్, గంగన్న, గంగాధర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు వేగవంతం చేయాలని కలెక్టర్‌కు వినతి



సిద్దిపేట/చేర్యాల, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక): జిల్లావ్యాప్తంగా వడ్ల కొనుగోలు ప్రారంభించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, అధ్యక్షుడు చల్లారపు తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వడ్ల కొనుగోలును ప్రారంభించకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కొనుగోలు చేపట్టలేదని అన్నారు. మార్కెట్లలో రైతులకు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నబోయిన సిద్ధులు, కత్తుల నరసింహారెడ్డి, పోచయ్య, లింగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి తిరుమల దేవస్థాన కమిటీ చైర్మన్ బిఆర్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 4( తెలంగాణ పత్రిక ) టీటీడీ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన టీవీ.5 అధినేత బి.ఆర్ నాయుడు ను సోమవారం రాష్ట్ర యువ కాపునాడు వైస్ ప్రెసిడెంట్ గడ్డం రవి కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ తిరుపతి తిరుమల దేవస్థానం కమిటీ చైర్మన్ గా నియమితులైన బి ఆర్ నాయుడు తిరుమల ప్రతిష్టను పెంపొందించేందుకు కృషి చేస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. వెంకటేశ్వరుని భక్తులకు బి ఆర్ నాయుడు నాయకత్వంలో సముచిత స్థానం కల్పించి తిరుపతి తిరుమల దేవస్థానం ఖ్యాతిని నిలబెడతారని వెల్లడించారు. తెలంగాణ ప్రాంత ప్రతినిధుల సిఫార్సులు తిరుపతి తిరుమల దేవస్థానంలో అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పరిటాల సాంబశివరావు , కడ్తాల్ రాజేష్ తదితరులు పాల్గొని బిఆర్ నాయుడుకి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజెపి నాయకులు భాస్కర్ తండ్రి మరణానికి సంతాపం తెలిపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 4 ( తెలంగాణ పత్రిక )హబ్సిగూడ డివిజన్ మహేశ్వర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న భాస్కర్ తండ్రి స్వర్గీయులు అయినారు వారికి సంతాపం తెలియజేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్ర బొగ్గు, మైనింగ్ శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి బిజెపి హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన్ హరీష్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్ బిజెపి సీనియర్ నాయకులు నాల్యకొండ సుమన్ రావు ఆనం రాఘవ రెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 04 తెలంగాణ పత్రిక సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ.సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేయవచ్చని అన్నారు. పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత



దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కారిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# మార్కెట్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

మందమర్రి, నవంబర్ 04 (తెలంగాణ పత్రిక):- పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మార్కెట్ వ్యాపారస్తుడు మాయ రమేష్ ఆధ్వర్యంలో పలువురు వ్యాపారులు పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారాలు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా మార్కెట్ ప్రాంతంలో సమస్యలు తిష్ట వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మార్కెట్ ప్రాంతంలో పలు ప్రాంతాల్లో కల్వర్ట్ లా నిర్మాణాలతో పాటు సీసీ రోడ్ల నిర్మాణాలు నిర్వహించాలని, ప్రధాన కూడలిలలో మిషన్ భగీరథుల పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట మురికి కాలువలు నిర్మించాలని కోరారు. అదేవిధంగా మార్కెట్లోని టీజి ఆర్టీసీ ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించి, సంవత్సరం కావస్తున్న నేటికీ



పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే మార్కెట్ ఏరియాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే మన లక్ష్యం





**- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**- మాదకద్రవ్యాల నిర్మూలన ప్రజలందరి బాధ్యత.**

**- డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం డ్రగ్ రహిత సమాజాన్ని ప్రభావితరాలకు అందిద్దాం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**- నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ జిల్లా వ్యాప్తంగా 40 కిట్ల పంపిణీ**

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 04 తెలంగాణ పత్రిక అధికారులు సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ ద్వారా పరిశీలించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పార్ట్స్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించినప్పుడు తప్పకుండా వీటిని ఉపయోగించాలి. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలి జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ జిల్లా వ్యాప్తంగా 40 కిట్లను ఈ రోజు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ ద్వారా పరిశీలించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పోర్ట్స్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించినప్పుడు తప్పకుండా వీటిని ఉపయోగించాలి. డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే మన ప్రధాన లక్ష్యం మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత. డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం. అలాగే పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంత మంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. జిల్లాలో గ్రామాలలో, పట్టణాలలో యువతి యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. మారకద్రవ్యాల విషయములో ఎంత పెద్ద వారు ఉన్న ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ సిఐ మధు సూదన్ గౌడ్ కానిస్టేబుల్ నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాత్తత్రేయ స్వామి భక్తుల దర్శనం కోసం బోటున ప్రారంబోత్సవం

**-బోటును ప్రారంభించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,04)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి వద్ద మిడ్ మానేర్ బ్యాక్ వాటర్ లో ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయానికి భక్తులు వెళ్లేందుకు బోటు ను ప్రారంభించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,దత్తాత్రేయ స్వామి వారికి దర్శించుకున్న బండి సంజయ్, కలెక్టర్..కేసీఆర్ పెట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎం చేశారు, అది బయట పెట్టండ, సమగ్ర కుటుంబ సర్వే కోసం లండన్, అమెరికా నుండి వచ్చారు...సమగ్ర సర్వే చేసి కెసిఅర్ డబ్బులను వృథా చేశారు, అ డబ్బులను కెసిఅర్ నుండి రికవరీ చేయాలి, కెసిఅర్, కేటీఆర్ లను చూస్తే రాజకీయల పై అసహనం వేస్తుంది..10 ఏళ్ళు ప్రజలకు చేసింది ఎం లేదు..దత్తాత్రేయ స్వామి వారు ఎంతో మహిమ గల దేవుడు , 500 ఏళ్ల చరిత్ర కలిగిన దేవుడు ప్రతి ఏటా పౌర్ణమి సందర్భంగా జాతర జరుగుతుంటుంది, భక్తులు వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుండి వస్తుంటారు వచ్చిన భక్తులకు నీళ్లల్లో నుండి గుట్ట పైకి వెళ్లే వీలు లేకపోవడం వల్ల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. బొట్టు ను ఇప్పించడం జరిగింది.భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తారని దత్తత్రేయ స్వామి పై భక్తుల విశ్వాసం..గత ఏడాది నేను ఎంపీగా ఉన్న సమయంలో దర్శనం చేసుకున్నాను..కానీ ఇక్కడ దేవాలయానికి రావడానికి భక్తుల ఇబ్బందుల గుర్తించి తెలుసుకొని ,10 లక్షల ఎంపీ నిధులతో దత్తత్రేయ దర్శనార్థం భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బోట్ ప్రారంభం చేశారు .

# నిరుపేద కుటుంబానికి ఎడవెల్లి సోమ మల్లయ్య ఆర్థిక సాయం

పాలకుర్తి,నవంబర్ 4(తెలంగాణ పత్రిక): పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో పాలకుర్తి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన బాస్కుల ఎల్లమ్మ తల్లి గాదెపాక కనకమ్మ గత ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు బాస్కుల ఎల్లమ్మ, (రిటైర్డ్) డా. గద్దల యాకసోమయ్య, గాదేపాక రామచందర్, ఎడవెల్లి సునీల్ మహాజన్, ఎడవెల్లి వెంకన్న, రెహమాన్, గాదెపాక శ్రీధర్, ఎడవెల్లి రాములు, ఎడవెల్లి మల్లయ్య,ఎడవెల్లి ఉప్పలయ్య, ఎడవెల్లి మధు, దండెంపల్లి మహేందర్, దౌపటీ రవి, యాటల ప్రేమ్ జీత్ , గాదెపాక యాకయ్య, ఎలమకంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బండారి జంగారెడ్డి 19 వర్ధంతికి నివాళు లర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 4 ( తెలంగాణ పత్రిక ) తన తండ్రి బండారి జంగారెడ్డి 19 వ వర్ధంతి సందర్భంగా చీర్యాల లోని ఆయన సమాధి వద్ద నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



# మ్యాథ్స్ టీచర్ ని తంగళ్ళపల్లి కి ట్రాన్స్ఫర్ చేసారు కలెక్టర్ కి వినతి పత్రం

తంగళ్ళపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ టెన్త్ క్లాస్ మాథ్స్ టీచర్ మామిడి శ్రీనివాస్ ని బద్దనపల్లి నుండి తంగళ్ళపల్లి కి ట్రాన్స్ఫర్ చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ పిల్లల తల్లి దండ్రులు మొహమ్మద్ హామీద్, నూలుగొండ శ్రీనివాస్, రమేష్, పూర్ణచందర్, మల్లేశం, ఊసయ్య, మోహన్ దాస్ ఎస్ రమేష్, పాల్గొన్నారు.



# "సమగ్ర కుటుంబ సర్వే" సొమ్మును కేసీఆర్ నుండి రికవరీ చేసే దమ్ముందా?

### అసలు సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఏమైంది? కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదు? మళ్లీ కులగణన పేరుతో హడావుడి ఎందుకు? వరదవెల్లి దత్తాత్రేయ స్వామి భక్తుల దర్శనం కోసం బోటు ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు...

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 04)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వర్ధవెల్లి గ్రామంలో దత్తత్రేయ స్వామి గుడి కోసం బోటును ప్రారంభించి దర్శనం అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ విదేశాల్లో ఉన్న ప్రజలను ఉన్న ఫలంగా రప్పించి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో యుద్ధ ప్రాతిపదికన నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఏమైందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. సమగ్ర కుటుంబ సర్వేలో కులం, మతం, ఆదాయం, ఆస్తిపాస్తుల వివరాలన్నీ నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. "ఎన్నేళ్లు ఉన్నా కులమైతే మారదు కదా? మళ్లీ కులగణన పేరుతో ఈ హడావుడి ఎందుకు? అసలు సమగ్ర కుటుంబ సర్వే నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదో సమాధానం చెప్పాలి"అని డిమాండ్ చేశారు. ఒకవేళ కుటుంబ సర్వే నివేదిక పేరుతో వందల కోట్ల ప్రభుత్వ ధనాన్ని వృధా చేశారని, కాంగ్రెస్ కు దమ్ముంటే కేసీఆర్ కుటుంబం నుండి ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని సవాల్ చేశారు. ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ స్థానిక గ్రామ దేవత పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి బోట్ సేవలను ప్రారంభించారు. కలెక్టర్ తోపాటు స్వయంగా బోట్ లో వెళ్లి దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బోట్ సేవలు అందుబాటులోకి రావడంవల్ల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. అందరూ దత్తాత్రేయ స్వామిని దర్శించుకోవడంతోపాటు ప్రతి ఒక్కరూ దత్తాత్రేయ స్వామి ఉత్సవాల్లో సంతోషంగా పాల్గొనే అవకాశం లభించిందన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య ధోరణివల్ల రైతులు రోడ్లపై వడ్ల రాశులు పోసి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కుల గణనపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ తనదైన శైలిలో స్పందించారు. ఏమన్నారంటే...కేసీఆర్ హయాంలో 'సమగ్ర కుటుంబ సర్వే' చేయించారు. దేశవిదేశాల్లో ఉన్న తెలంగాణ వాసులందరినీ రాష్ట్రానికి రప్పించారు. సమగ్ర కుటుంబ సర్వేలో పేర్లు లేకపోతే తెలంగాణ వాళ్లే కాకుండా పోతున్నారని బెదరిస్తే. అమెరికా, లండన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసులంతా ఉన్న ఫలంగా రాష్ట్రానికి వచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు అందించారు. అందులోనే కులం, మతం, ఆదాయంసహఆ ఆస్తిపాస్తుల వివరాలిచ్చారు. కులమైతే మారదు కదా... మరి ఆ నివేదికను ఎందుకు బయటపెట్టలేదు? వందల కోట్ల ఖర్చు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టి చేసిన ఆ సర్వే నివేదిక ఏమైంది? ఈ ప్రభుత్వం ఎందుకు



బయటపెట్టడం లేదు? ఒకవేళ ఆ వివరాలు లేకపోతే... దానికోసం ఖర్చుపెట్టిన సొమ్మును కేసీఆర్ కుటుంబం నుండి రికవరీ చేయించాలి. ఆ దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? సమాధానం చెప్పాలి.

## అక్టోబర్ 31న లింగంపల్లి గ్రామ శివారులో జరిగిన హత్య కేసు వివరాలు వెల్లడించిన ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 4. తెలంగాణ పత్రిక** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం లింగంపల్లి గ్రామ శివారులో అక్టోబర్ 31న జరిగిన హత్య కేసును చేదించినట్టు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ తెలిపారు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం సదాశివ నగర్ పోలీస్ స్టేషన్ లో హత్య కేసు వివరాలను వెల్లడించిన ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ గంగాధర్ అనే వ్యక్తి కృష్ణ అనే వ్యక్తిని హత్య చేసినట్టు ఒప్పుకోవడం జరిగిందన్నారు. కృష్ణవర్ధన్ నుంచి గంగాధర్ అనే వ్యక్తి తీసుకున్న అప్పు ఇవ్వవద్దని దుర్దేశంతో హత్య చేసినట్టు ఒప్పుకున్నారని స్పష్టం చేశారు చేకచక్యంగా వ్యవహరించి కేసును చేదించిన సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ ఎస్సై రంజిత్ ను మరియు పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్

## పెండింగ్ బిల్లులను అడిగిన మాజీ సర్పంచ్'లను అక్రమ అరెస్ట్



తెలంగాణ పత్రిక నవంబర్ 4 పెబ్బేరు టౌన్గ్రామాలలో అభివృద్ధి కోసం ఖర్చుపెట్టిన పెండింగ్ బిల్లులను తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ త్వరగా బిల్లులు చెల్లించాలని సర్పంచులు డిమాండ్ చేశారు, కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రజా పాలన అని చెప్పి పది నెలలు కావస్తున్న పెండింగ్ బిల్లు ఇంకా చెల్లించలేదు సర్పంచులు గవర్నమెంట్'ను అడగడానికి వెళ్తుంటే అక్రమంగా సర్పంచులను అరెస్టు చేశారు సర్పంచులు మా పెండింగ్ బిల్లు ఇచ్చిన తర్వాత మీరు ఎలక్షన్'లు పెట్టుకోండి అని ప్రభుత్వానికి చెప్పడం జరిగింది సర్పంచులు వనం రాములు రవీందర్ నాయుడు గట్టు ప్రభాకర్ గౌడ్ మధును అరెస్టు చేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా అంగన్వాడి టీచర్ల బదిలీలు

### -బదిలీలను వెంటనే రద్దు చేయాలి -టీచర్ గో బ్యాక్ అంటూ అంగన్వాడి కేంద్రంకి తాళాలు వేసిన గ్రామస్తులు

**తెలంగాణ పత్రిక, ఏటూరునాగారం రిపోర్టర్ మధుకర్:**–నిబంధనలకు విరుద్ధంగా అంగన్వాడి టీచర్ల బదిలీలు చేయడం జరిగిందినీ బదిలీలను వెంటనే రద్దు చేయాలి ఏటూరునాగారం మండలంలోనీ బుటారం,మానసపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు డిమాండ్ చేశారు. రంగాపురం పాపుక్కపురం గ్రామాలకు చెందిన అంగన్వాడి సెంటర్ కి చెందిన టీచర్లు బదలీ చేయించుకొని ఏటూరునాగారంలోని బూటారం మనసపల్లి గ్రామాల్లో ఖాలిగా ఉన్న సెంటర్లలో బదిలీపై వచ్చి జాయిన్ అయ్యారూ సోమవారం విషయం తెలుసుకున్న ఆయా గ్రామాల ప్రజలు అంగన్వాడి కేంద్రంకి చేరుకొని అక్రమ%శీ%గా తమ గ్రామాలకు బదిలీపై వచ్చిన వారిని గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ అంగన్వాడి కేంద్రం నుండి బయటికి పంపించి కేంద్రమ%శీ%కు తాళాలు వేసి తమ నిరసన కార్యక్రమం తెలిపారు. తమ గ్రామాలలో ఖాళీ ఏర్పడి స్థానిక గ్రామాలలోని కోడలు ఆర్వులు ఉన్నప్పటికీ కొత్త వారిని ఉద్యోగ నోటిఫకేషన్ ద్వారా భర్తీ చేయకుండా బదిలీ చేయడం ఎంటి నీ ప్రశ్నించారు గ్రామాలలోని ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లు కేటాయించడం జరిగిన ప్రాంతంలో బీసీ వారిని ఎట్లా బదిలీ చేయడం సరికాదు అంటూ అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి బదిలీ విషయం చాలా గొడవలు జరుగుతున్నాయి. ఇందుకు ఉదాహరణ బూటారం అంగన్వాడి సెంటర్ కు తాళాలు వేసిన సంఘటన చూస్తే అర్థం చేసుకోవచ్చు ఏటూరునాగారం మనసపల్లిలో ఎస్సీ జనాభా 100శాతం పోస్ట్ ఉన్న చోట బీసీ వారికి పోస్ట్ బదిలీ పేరుతో కేటాయించడం వెనుక ఆంతర్యం ఏమిటి అని గ్రామాల్లో ప్రధాన చర్చ జరుగుతుంది జిల్లా స్థాయిలెవల్ పోస్ట్ కాదు ఎందుకు అదికారులు నిబంధనలు పాటించడం లేదు అంటూ విమర్శలు ఎదుర్కొంటోంన్నారు.రాన్ను రోజులలో అంగన్ వాడి ఉ ద్యోగ నియామకాల్లో జిల్లా స్థాయి లో నియామకాలు జరుగుతాయా? అంటూ ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయితీ పరిధిలో నే కదా నియమాలు చేసేది అంటూన్నారు స్థానిక గ్రామ పంచాయితీ పరిధిలోని ఆయా జనాభా ప్రతిపాదికపైన సంబంధిత అంగన్వాడి సెంటర్ కు రిజర్వేషన్ కేటాయించడం జరుగుతుంది. అక్కడ స్థానిక ఆ ఊరు




కోడలు ఇట్టి ఉద్యోగాలకు అర్హులు. వీరికి పక్కాపురం,రంగాపురం గ్రామాలలో ఉద్యోగాలలో నియామకం ఏ విధంగా జరిపారు.. అక్కడ స్థానికంగా ఆ ఊరి కోడలు కాబట్టి వారు అర్హులు కాబట్టి.. గతంలో వారికి ఉద్యోగ నియామకాలు ఇవ్వడం జరిగింది...ఇట్టి నిబంధనలు ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేపట్టడం జరిగిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.బదిలీలు రద్దు చేయక పోతే ఆందోళ కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయా గ్రామాల ప్రజలు హెచ్చరించారు ఈ కార్యక్రమాల్లో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 04:**షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పులు తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలపై జారీచేసిన నూతన విధివిధానాల పై జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్, శాఖధిపతులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల జారీకై నూతన గైడ్ లైన్స్ ను జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పోస్టుమెట్రిక్ విద్యను అభ్యసించే షెడ్యూల్ కులాల విద్యార్థులకు 40% డైట్ చార్జీలను పెంచిన దృష్ట్యా, ఉపకార వేతనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్, అదే విధంగా షెడ్యూల్ కులాల శాఖలకు సంబంధించిన అధిపతులు చిత్తశుద్ధితో పనిచేసి విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార



వేతనాలు అందించాలని కోరారు.ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం జారీచేసిన నియమ, నిబంధనలను జాగ్రత్తగా చదివి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే నివృత్తి చేసుకోవాలని ఆమె కోరారు .పేద విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల వారి జీవన పరిస్థితులు మారే అవకాశం ఉందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు, సమాజంలో మంచి స్థానంలో ఉండేందుకు ఎంతో మందికి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఉపయోగపడతాయని తెలిపారు.ఎస్ సి అభివృద్ధి శాఖ డిడి ,జిల్లా పరిశ్రమల శాఖ జెడి కోటేశ్వరరావు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి రమణ రావు ఎల్డియం శ్రామిక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్ శ్రవణ్ కుమార్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నుండి వినయ్ కృష్ణ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## సంగెం లక్ష్మీబాయి విగ్రహ ఏర్పాటుకు రాజకీయాల అతీతంగా సహకరించాలి,ఏనుగు సుదర్శన్ రెడ్డి,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్అక్టోబర్ 4 ( తెలంగాణ పత్రిక )**చౌదరిగూడ గ్రామంలో బాలు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం లో ముఖ్య అతిథిగా యం పి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వై ఎస్ ఆర్ మాట్లాడుతూ చరిత్ర మరిచిన స్వాతంత్రోద్యమ ఉక్కు పిడికిలి, మట్టిలో మాణిక్యం యాదవ సోదరి,ఘట్కేసర్ ప్రాంత ఆడబిడ్డ సంగెం లక్ష్మీబాయి ఘట్కేసర్ లాంటి మారుమూల ప్రాంతంలో జన్మించి దేశ స్వతంత్ర ఉద్యమంలో సైమన్ కమిషన్ లాంటి కీలక ఘట్టాలలో తెగులు చూపి పోరాడిన వీరవనిత సంగెం లక్ష్మీబాయిస్వాతంత్రానంతరం రాష్ట్ర సహాయ మంత్రిగా మెదక్ పార్లమెంట్ సభ్యురాలుగా పనిచేసిన ఘట్కేసర్ ప్రాంతవాసి యాదవ సోదరుల ఆడబిడ్డ సంగం లక్ష్మీబాయిని చరిత్ర మర్చిన మట్టిలో మాణిక్యం ఈ ప్రాంతం నుండి శిఖరానికి ఎదిగిన యాదవ సోదరి ప్రాముఖ్యతను నేటి తరానికి చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉ ందని ఆమె సేవలను భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునేలా ఘట్కేసర్



ప్రాంతంలో విగ్రహా ఏర్పాటుకు మనమందరం కృషి చేద్దాం. సుదర్శన్ రెడ్డి వినతికి తక్షణమే స్పందించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చిన మల్కాజ్గిరి యం పి ఈటెల రాజేందర్ .ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు,

## గురుదక్షిణ ఫౌండేషన్ లో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి పర్యటన

### చేకూరి కాశయ్య, ఎస్వి నారాయణ విగ్రహాల ఆవిష్కరణ

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 4):** ఖమ్మం రూరల్: కరుణగిరి ప్రాంతంలోని గురుదక్షిణ ఫౌండేషన్ లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం పర్యటించారు. గురు దక్షిణ ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు చేకూరి కాశయ్య విగ్రహంతో పాటు ఎస్వి నారాయణ విగ్రహాన్ని ఎంపీ ఆవిష్కరించారు. డిజిటల్ గ్రంథాలయం. కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రతిష్టాత్మక గురుదక్షిణ ఫౌండేషన్ కార్యకలాపాలను విస్తరించడంలో చేకూరి కాశయ్య చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర



గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు సిపిఐ నేత భాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీగా కుల గణన సర్వే నిర్వహించాలి

### సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి ఎంపిడివో దామోదర్



**చిన్నశంకరంపేట ప్రతినిధి నవంబర్ 04: తెలంగాణ పత్రిక** మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో కుల గణన సమగ్ర కుటుంబ సర్వేపై ఇన్యూమురేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు ఎంపీడీవో దామోదర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు సంబంధించిన సామాజిక ఆర్థిక విద్యా, ఉపాధి, కుల,రాజకీయ, స్థితిగతుల పరమైన కుల గణన సమగ్ర సర్వే అని అన్నారు. సర్వేపై అధికారులకు 112



అంశాలపై ఏన్యూమారేటర్లలకు సూపర్వైజర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సర్వే అధికారులు ప్రతి ఇంటికి వెళ్ళి ఇంటి యాజమానుల వివరాలు సేకరించి సర్వే చేసిన ప్రతి ఇంటికి యజమాని వివరాలతో కూడిన స్టిక్కర్ ఇంటి డోర్ కు అతికిస్థారు కనుక సర్వే నిర్వహణ సమయంలో అధికారులు ఎలాంటి పొరపాటు లేకుండా కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కులగనన కుటుంబ సర్వే కు మండల ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ గిరిజారాణి, రెవిన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా బిల్లా వెంకట్రాములు

### - ప్రధాన కార్యదర్శి గా భైరగోని గోపి

రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గా బిల్లా వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి గా భైరగోని గోపి జిల్లా కార్యదర్శి గా ఎడ్ల నరేందర్ లను జాతీయ బిసి సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు నియమించారు.ఈ సందర్బంగా మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం విద్య, ఉద్యోగాల్లో, రాజకీయంగా జరుగుతున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ పోరాటం చేసి బీసీ హక్కులను సాదించుకోవాలిసిన అవసరం ఎంతోగానో ఉందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సంఘం నాయకులు లోకం వెంకటేష్,వేముల మహేష్, జక్కని చిరంజీవి, సుమన్, షార్పొద్దీన్, గాజుల మోహన్, బోనాల రవి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 4, తెలంగాణ పత్రిక:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సబావత్ మోతిలాల్‌తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దొమ్మటి సత్తమ్మ తన భర్త పేరిట బెల్లంపల్లి మండలం పెర్కపల్లి శివారులో గల భూమిని తన ఇద్దరు కుమారుల పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని ఎల్.ఐ.సి. కాలనీవాసులు తమ కాలనీ పరిధిలోని 15 ఫీట్ల రోడ్డు సందులో పండ్లు, కొబ్బరి బొండాల వ్యాపారులు రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారం సాగించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ విషయంపై పరిశీలించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మున్సిపల్ పరిధిలోని ఫ్లడ్‌కాలనీకి చెందిన గరిగె మధునమ్మ తాను రెండు గదుల ఇల్లు నిర్మించుకున్నానని, ఇంటి నెంబర్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం దొనబండ గ్రామానికి చెందిన గుండబోయిన కొమురయ్య, మల్లేష్ కొమురక్కలు తమకు కొండాపూర్ శివారులో గల భూమిని వేరొక వ్యక్తి అక్రమంగా తన పేరిట పట్టా మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంపై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం అక్కపల్లిగూడ గ్రామానికి చెందిన ఏరుకొండ వనిత తన భర్త చనిపోయిన తర్వాత ఇద్దరు కుమారులు తన పోషణ చూసుకోవడం లేదని, పింఛన్ రావడం లేదని, తనను ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం వెల్లనూర్ గ్రామానికి చెందిన పంచెర్పుల రాజయ్య తనకు అందుగులపేట మోరు శివారులో భూమి ఉందని, నూతన పట్టా పాస్‌పుస్తకంలో ఇట్టి భూమి నమోదు కానందున, సవరించి పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి ప్రతినిధులు తమ దరఖాస్తులో బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో నిర్మించిన సమీకృత కూరగాయల మార్కెట్ సముదాయానికి కామ్రేడ్ గుండా మల్లేష్ నామకరణం చేయాలని కోరారు. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్‌లు తమ దరఖాస్తులో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కోరారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన తోట శ్రీలత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన గుమ్ముల రాజవ్వ తాను పొందుతున్న దివ్యాంగుల పెన్షన్‌ను వితంతు పెన్షన్‌గా మార్చి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామస్తులు తమ గ్రామంలోని కొందరు క్రైస్తవ మతాన్ని స్వీకరించి అక్రమంగా షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ సర్టిఫికెట్





పొందారని, ఈ విషయమై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**నస్పూర్, నవంబర్ 4, తెలంగాణ పత్రిక:** కృష్ణా కాలనీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం తోటి ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కృష్ణ కాలనీ ఆటో డ్రైవర్స్ కృష్ణా కాలనీ ఆటో డ్రైవర్ పెనుగొండ సంపత్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. ఇటీవల ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. తోటి ఆటో డ్రైవర్ మరణానికి మనవత దృపథంతో మేము సైతం ఉన్నామంటూ.. కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం. నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు రాగిడి రాజు, గౌరవాధ్యక్షులు కాల్వ రాజయ్య, ఉపాధ్యక్షులు ఎనగందుల వెంకటేష్, మామిడి సదానందం, కోశాధికారి బొబ్బల కుమార్, ప్రధాన కార్యదర్శి ఎండి రహీం, ప్రచార కార్యదర్శి వినోద్, ఆటో యూనియన్ కమిటీ సభ్యులు ఎట్టం శీను, నూకల భాస్కర్, ధర్మల రాజేశం, ఎండి రజాక్, గోగు ప్రభాకర్, గట్టు శీను, రాజు, కందుల రమేష్, విష్ణు భక్తుల మొగిలి, కాలనీవాసులు లాసెట్ శీను, జక్కుల కుమార్, తిరుపతి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

### గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి..

### గంభీరావుపేట పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బేష్...

### .వార్షిక తనిఖీల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.,




**గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్4:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ ,వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అధికారులు,సిబ్బందికి అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు.నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శివకుమార్ సిబ్బంది ఉన్నారు.

# ఐలాపూర్ సమ్మక్క సారక్క జాతర తేదీలు ఖరారు





**తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం నవంబర్ 04:** –ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దట్టమైన అడవిలో ఉన్నటువంటి ఐలాపూర్ గ్రామంలో ఆదివాసీ ఆచార సంప్రదాయా ఆరాధ్యదైవం అయినటువంటి దేవత శ్రీ సమ్మక్క సారక్క జాతర తేదీలను బుధవారం నాడు అమ్మవార్ల పూజారులు ఖరారు చేశారు. పూజారులు సంఘం అధ్యక్షుడు మల్లెల రవి ఆధ్వర్యంలో సమ్మక్క, సారాలమ్మ,పూజారులు అమ్మ వార్ల గద్దెల ప్రాంగణంలో నిర్వహించారు.ఆదివాసీ సాంస్కృతి సంప్రదాయాల ప్రకారం జాతర తేదీలపై పెద్దలతో కలిసి చర్చించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుంచి15 వరకు నాలుగు రోజులు పాటు జాతరను నిర్వేచేందుకు నిర్ణయించారు.ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షులు మల్లెల రవి మాట్లాడుతూ... 2025 ఫిబ్రవరి మాసంలో నిర్వహించే మహా జాతరను శ్రీ సమ్మక్క గుడి మేలుగు కార్యక్రమంతో పాటు, 12న సర్వాయి గ్రామం నుంచి శ్రీ సారాలమ్మ దేవత గద్దెకు వస్తుంది. 13న శ్రీ సమ్మక్క దేవత గద్దెకు వస్తుంది. 14న సమ్మక్క, సారాలమ్మ దేవతలకు మొక్కుబడులు సమర్పిస్తారు. 15న శ్రీ సమ్మక్క – సారాలమ్మ దేవతలు తిరిగి వాన ప్రవేశం చేస్తారు. ఈ మహా జాతరకు చతిస్గఢ్,పలిమల, వాజీడు, వెంకటాపురం తదితరులు మండలాల నుంచి భక్తులు వస్తారని, భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని మల్లెల రవి తెలిపారు.ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల దీవెనలు పొందాలని కోరారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ... జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా రోడ్లు, కరంట్ ,మౌలిక సదుపాయాల కల్పించాలని క్షేత్ర స్థాయిలో నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో కోడె తిరుపతి, పీరీల భాస్కర్ గ్రామ యూత్ అధ్యక్షులు పీరీల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పై టామ్ టామ్ వేయించి

# పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 04:** ఈనెల 6 నుండి చేపట్టనున్న సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై టామ్ టామ్ వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.సోమవారం కలెక్టర్ నల్గొండ జిల్లా, హాలియా మున్సిపాలిటీలో సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు.సర్వేపట్ల ఎన్యుమరేటర్లు నిర్లక్ష్యంగా ఉండవద్దని, పూర్తి జాగ్రత్తగా వివరాలు సేకరించాలని కలెక్టర్ అన్నారు. కేటాయించిన ప్రతి ఇంటి నుండి వివరాలు సేకరించాలని, సర్వే కి వెళ్లిన సమయంలో ఒకవేళ ఎవరైనా ఇంట్లో లేనట్లయితే మరోసారి ఆ ఇల్లును సందర్శించాలని, వివరాలు సేకరించిన తర్వాత ఇండ్లకు స్టిక్కర్ అతికించాలని చెప్పారు. ఎన్యుమరేటర్లు 6 తేదీ నుండి సర్వే కు వస్తున్నందున జిల్లాలోని గృహ కుటుంబ యజమానులందరు ఆధారాలతో సహా అందుబాటులో ఉండాలని కోరారు.సమగ్ర సర్వేను వివరాలను గోప్యంగా ఉంచాలని , పూర్తి శ్రద్ధగా పనిచేసి సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, ఉపాధ్యాయులు గతంలో ఎన్నికల విధులు నిర్వహించిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే బాధ్యత ఉపాధ్యాయులకు ఇవ్వడం జరిగిందని, అందువల్ల బాధ్యతగా సర్వే చేయాలని చెప్పారు .ఈ సర్వే కేవలం రాష్ట్రంలో సమాచార నిమిత్తం ,ప్రస్తుత పరిస్థితిని తెలుసుకునేందుకు మాత్రమే అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే ఫారాలలోని ఖాళీలను ఎలా పూరించాలో తెలియజేయడమే కాకుండా ప్రశ్నావలి పై ఎన్యుమరేటర్లకు వివరంగా తెలియజేశారు.హాలియా మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి ,మండల ప్రత్యేక అధికారి బిక్షపతి తదితరులు ఉన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన నాప్కాబ్ చైర్మన్ మాజీమంత్రి..



**గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్4:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెం కాలానికి చెందిన జెల రాజవ్వ ఆదివారం రోజున మరణించడంతో వారి కుటుంబాన్ని నాఫ్కబ్ చైర్మన్. కొండూరు రవీందర్ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ నేరెళ్ల శాసనసభ్యులు మాజీ మంత్రి సుద్దాల దేవయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు అనంతరం రాజవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అధైర్య పడవద్దని భరోసాని ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ మాజీ ఎంపిటిసి ఎగదండి స్వామి. మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ ఏడబోయిన రాజు నాయకులు రెడ్డిమల్ల రాజనర్స్ గడ్డి హరీష్ అస్లాం బాయ్ బండ రమేష్ దోసల చంద్రం బారా ధనరాజ్ ఎల్ల బాలకృష్ణ బాల రామచంద్రం దోసల రాజు ఉపేంద్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

### ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా



**ఆసిఫాబాద్ నవంబర్ 04:తెలంగాణ పత్రిక** ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ ఖుష్బు గుప్తా అన్నారు.సోమవారం వాంకిడి మండలంలోని (బాలికలు)ఆశ్రమ పాఠశాలను పిఓ ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం . విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల అటెండెన్స్ మరియు స్టాక్ రిజిస్టార్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల పచ్చి ఆకు కూరగాయల ఆహారాన్ని మరియు గుడ్లు, పాలు రాగి మాల్టా అందించాలన్నారు సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు అన్నారు ఔషధాల రిజిస్టార్ పరిశీలించి ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.. ఏమైనా మరమ్మతులు ఉంటే తమకి తెలియజేయాలనీ అన్నారు.వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా చూడాలన్నారు.అనంతరం మంచిర్యాల జిల్లాలో చికిత్స పొందుతూన విద్యార్థుల ఆసుపత్రిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కుమ్మరుల ఐక్యత చాటుదా కులగణనలో కుమ్మరి అని మాత్రమే రాద్దాం

### జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 4 ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కులగణన కార్యక్రమంలో కుమ్మరులంతా పాల్గొని ఐక్యత చాటాలని శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎన్టీఆర్ మార్గ్ లోని వారి కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో జరిగిన కుటుంబ సర్వేల్లో బీసీ, బీసీ బి, శాలివాహన ప్రజాపతి అని ఇలా ఒక్కొక్కరు ఒక్కోలాగా నమోదు చేయడం వల్లన తమ బలం ఇంత అని ఖచ్చితంగా చూపించలేకపోయమన్నారు. ప్రస్తుతం జరగనున్న కులగణనలో కుమ్మర కులస్తులం అని ఖచ్చితంగా పొందుపర్చి తమ బలం, ఐక్యత చాటుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతి ఒక్క కుమ్మర కులస్తులు దీనిని గమనించి పాటించాలని కోరారు. దీని వల్ల భవిష్యత్తులో తమ కులానికి మరిన్ని ప్రయోజనాలు నమకూరుతాయని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు సిల్వర్ జనార్ధన్, చలిగంటి బిక్షమయ్య, ఖమ్మంపాటి రమేష్ ధర్పల్లి వీరబాబు చాతరాజు పల్లి చందు చలగంటి శ్రీనివాస్, కోరంపల్లి శ్రీనివాస్, బుచ్చి రాములు, చంటి రాధాకృష్ణ, కొత్తపల్లి సర్వయ్య, గుమ్మడిదల వెంకటనారాయణ, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.లి

# నేనున్నానని..మీకేం కాదని

### సుజాత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా .రూ.లక్ష ఆర్థికసాయం



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 4):** భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ ఖమ్మం కాంగ్రెస్ పార్టీని తనను నమ్ముకుని రాజకీయాల్లో చురుగ్గా పనిచేసిన కార్యకర్త చింతల సుజాత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు. రూ. లక్షను ఆర్థికసాయంగా అందించారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సుజాత కుటుంబాన్ని ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆమె పిల్లల భవిష్యత్తు తాము చూసుకుంటామని వారిరువురు హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ జగన్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు

# ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా..

## -కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్..



**గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్4:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ అద్వార్యంలొ పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కొంతమంది నాయకులు రైస్ మిల్లర్ల తో కుమ్మక్కై ఆరుగాలం కష్టపడి పండించిన రైతులను అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేసే విధంగా బి ఆర్ యస్ పార్టీ ద్వంద వైఖరి అవలంబిస్తున్న తీరు పై హమీద్ తీవ్రంగా మండిపడ్డారు గత ప్రభుత్వ పాలనలో రైస్ మిల్లర్ల బకాయిలు రాబట్టుక పోగా మిల్లర్లకు బిఆర్ఎస్ పాలకులు రైతుల కష్టాన్ని దోచుకునే విధంగా గత ప్రభుత్వ ఏలుబడి చేసిన దుర్మార్గపు పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా పాలనకు నాంది పలికారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందం చూడడం కోసం రైతును రారాజుగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు, రైతులు ఎక్కడ ఇబ్బందులు పడకూడదని ముందుగానే వడ్ల కొలుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు మునుపెన్నడు లేని విధంగా కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని వసతులను సమకూర్చడం జరిగినది కానీ కొంతమంది బిఆర్ఎస్ పార్టీ కి చెందిన వ్యక్తులు తొత్తులుగా మారి రైతులను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తున్నాం ముఖ్యంగా సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటి రామారావు రైస్ మిల్లర్లకు మాయ మాటలు చెప్పుతున్నారు గత ప్రభుత్వం రైతులను దోచుకున్న విధానమే ఉ ండాలని తూకం ధాన్యం వసతులపట్ల రైతులను మోసాలు చేసే విధానాన్ని మిల్లర్లకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు ఇలాంటి మోసపూరిత ఆలోచన విధానం లో కరీంనగర్ ప్రాథమిక వ్యవసాయ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు పాత్ర కూడా ఉందని హమీద్ మండిపడ్డారు, బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి తప్పుడు మాటలను మార్చుకోవాలని లేదంటే రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారంటూ రైతుల పట్ల బీఆర్ఎస్ పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే రైతులను ఆదుకునే విధంగా ఉండాలని ,వారి జీవితాలతో ఆడుకోవడం మానుకోవాలని హమీద్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజు గౌడ్ , వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జి.రాజనర్సు కే లింగం ఏ ప్రభాకర్ జి గంగరాజు గౌడ యండి అజాం, బి సత్తయ్య బి విఠల్ కే బాల్ రెడ్డి మరియు పాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్ వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు నర్సయ్య మహేందర్ రామచంద్రం లక్ష్మణ్ భూమరాజం వినోద్ రవి,యండి నుస్రతుల్లా ఆర్ గోపాల్, టి రవి, జి రాజులు, జి కుమార్, బి రాజుగౌడ్ ,అక్కపెల్లి బాలయ్య, తాజోద్దీన్ యాదుల్లా దెశెట్టి రాజశేఖర్ లక్కం నాంపల్లి లచ్చయ్య, ఎడబోయిన ప్రభాకర్ తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 4. తెలంగాణ పత్రిక**హైదరాబాద్‌లో సోమవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని ఎమ్మెల్యే మదన్ మోహన్ కలిశారు. ఈ సందర్భంగా, ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పెండింగ్ బిల్స్‌ను త్వరగా విడుదల చేయాలని డిప్యూటీ సీఎం ని కోరుతూ వినతి పత్రం అందచేయడం జరిగింది. అంతేకాక, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు అలాగే లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన భూమిని సిద్ధం చేశామని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ విషయాలకు సానుకూలంగా స్పందించారు.

# బండారి జంగారెడ్డి 19 వర్ధంతి కి

## నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 4 ( తెలంగాణ పత్రిక )**ఉప్పల్ ఎమ్మెల్యే తండ్రి బండారి జంగారెడ్డి 19 వ వర్ధంతి సందర్భంగా చీర్యాల లోని ఆయన సమాధి వద్ద నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .

# వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం కరపత్రం ఆవిష్కరణ



**తెలంగాణ పత్రిక నవంబర్ 04** రాష్ట్రం ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి కుల గణన సర్వేలో లింగాయత్ లు తమ కులాన్ని నమోదు చేసుకోవడానికి సంబందించిన కర పత్రాన్ని రాయికోడ్ లోని వీరభద్రేశ్వర ఆలయం లో ఆ సంఘము జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, మండల సంఘము నాయకులు సంగమేశ్వర్ పాటిల్ తదితరులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీర శైవ లింగాయత్ జిల్లా సంఘము అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ లింగాయత్ కులం వీర శైవ లింగాయత్, లింగబలిజ, బలిజ తదితర పేర్లు వాడుక లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం చేపట్టే కుల గణన లో విధిగా లింగాయత్ లు వీర శైవ లింగాయత్ లేదా లింగ బలిజ అని తమ కులాన్ని నమోదు చేయించుకోవాలన్నారు. తద్వారా లింగాయత్ ల జనాభా స్పష్టంగా ప్రభుత్వానికి తెలుస్తుందన్నారు. వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా లింగాయత్ కులాన్ని పిలవడం తో జనాభా పై స్పష్టత లేదన్నారు. కుల సంఘాలు సమిష్టిగా కృషి చేసి కుల గణనలో లింగాయత్ లను కుల నమోదు పై చైతన్య పర్చాలని పిలుపునిచ్చారు. బలిజలకు లింగాయత్, లింగ బలిజ, బలిజ, ఇలా రకరకాల పేర్లు కలిగి ఉన్నాయన్నారు. దీంతో రాష్ట్రంలో లింగాయత్ లు ఆర్థికంగా సామాజికంగా విద్య, ఉపాధి రంగాల్లో మరియు రాజకీయంగా నష్టపోతున్నాం. లింగ బలిజ గా నమోదు చేసుకోవాలన్నారు. దీని ద్వారా మన కుల సంఖ్య తెలిసి భవిష్యత్తు లో ఓబీసీకి సాధనకి ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్ని సంఘాలు ఉన్నా అన్ని సంఘాలు ఏకతాటికి వచ్చి కులం పేరుని వీరశైవ లింగాయత్ లింగ బలిజలుగా నమోదు చేయించడం పై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమం లో సంఘము జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ. ధనంజయ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్ కోశాధికారి గోవురాజు ఉపాకోశాధికారి శివ చెంద్రశేఖర్ స్థానిక సంఘము నాయకులు శివకుమార్, బస్వరాజ్, శివ, రుద్రయ్య, రంగనాథ్ తదితరులు ఉన్నారు.

# వినోద్ కుమార్ ప్రజాస్వామ్య పద్ధతిలో బండి సంజయ్ కి సూచన చేశారు..

## ..వినోదన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి..



**గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్4**గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున వినోద్ అన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి పత్రిక సమావేశం లో మాట్లాడుతూ వినోద్ కుమార్ ప్రెస్ మీట్ లో ఎక్కడ కూడా బండి సంజయ్ ని విమర్శించలేదు ప్రజాస్వామ్య పద్ధతిలో సూచన చేశారు గతంలో వినోద్ కుమార్ గతంలో ఎంపీగా ఉన్న సమయంలో జిల్లా అభివృద్ధి కోసం నేషనల్ హైవే లను ప్రతిపాదించడం జరిగింది అందులో బాగంగానే దుద్దెడ,సిద్దిపేట సిరిసిల్ల,వేములవాడ చందుర్తి, కోరుట్ల, వరకు నేషనల్ హైవే కావాలని అనేక సందర్భాలలో కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసి 1100 కోట్లను మంజూరు చేయించడం జరిగింది ఈ నేషనల్ హైవే లను సిరిసిల్ల వరకే ఇవ్వడం జరిగింది ఇప్పుడు ఎంపీగా ఉన్న బండి సంజయ్ నేషనల్ హైవే కి సంబంధించిన ఫైలు నేషనల్ హైవే ఆఫీస్ లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కోరుట్ల వరకు కావాలని ప్రతిపాదన చేయడం జరిగింది. దీనిని బండి సంజయ్ మంజూరు అయ్యేలా చొరవ తీసుకోవాలని ఈ ప్రాంత ఎంపీగా బండి సంజయ్ ఉన్నారు కాబట్టి వారిని మర్యాదపూర్వకంగా ప్రెస్ మీట్ పెట్టి తెలియజేయడం జరిగింది దానిని కొంతమంది బండి సంజయ్ ని వినోద్ కుమార్ విమర్శించారని ప్రెస్ మీట్ లు పెట్టడం సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ ఫేస్ బుక్ లో పెట్టుకోవడం సిగ్గుచేటని పూర్తి వీడియో చూసి మాట్లాడితే బాగుంటుందని అన్నారు ప్రజలు అంతా గ్రహిస్తున్నారని సమయం వచ్చినప్పుడు ప్రజలే మీకు బుద్ధి చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు

# మండల ఆర్ ఎం పి.పి ఎం పి. ప్రథమ చికిత్స సంఘం కమిటీ నియామకం



**కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 04.తెలంగాణ పత్రిక.** కొడిమ్యాల మండలంలోని అన్ని గ్రామాల ఆర్ ఎం పి.పి ఎం పి. ప్రథమ చికిత్స సంఘం ఎన్నికలు నిర్వహించుకోగా కొడిమ్యాల మండల అధ్యక్షులుగా పులి వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రామిడి సతీష్ రెడ్డి, కోశాధికారిగాకొండూరి ప్రవీణ్ కుమార్, ఎథిక్స్ కమిటీ చైర్మన్ గా దీకొండ ఆనందం,అధికార ప్రతినిధి గా చెన్నూరి గంగాధర్,గౌరవ అధ్యక్షులుగా బారాజు నరసింహారెడ్డి,ఉపాధ్యక్షులుగా మల్యాల మారుతి,శ్రీమంతుల చంద్రమౌళి,సహాయ కార్యదర్శులుగా రొక్కం రాజేందర్ రెడ్డి,సురుగు సుదర్శన్,సంయుక్త కార్యదర్శులుగా మొగిలిపాలెం శ్రీనివాస్,పోతుగంటి నరేష్, ప్రచార కార్యదర్శిగా తుపాకుల రాజ్ కుమార్,మీడియా విభాగం బర్ల నరేష్,గౌరవ సలహాదారులుగా రాగి సుధాకర్,రాజేశ్వర్ రెడ్డి,పులి మనోహర్,గుంటుక మధు, మసూద్,ఆంజనేయులు,లింగం కుమార్, కార్యవర్గ సభ్యులుగా మ్యాకల గంగాధర్,శేఖర్,అనిల్,సాయికుమార్,అరవింద్,అంజయ్య, ప్రసాద్,శ్రీహరిలను ఆర్ఎంపి పి.ఎం.పి.సంఘ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మిత్రుల సహకారంతో,సంఘ పెద్దల సహకారం సమిష్టి కృషితో సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ పరిధి లోపల పనిచేసుకుంటూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ గ్రామాలలోని ఆర్.ఎం.పి ఈఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

## జెడ్.పి.హెచ్.ఎస్ బాలుర ధర్మసాగర్ లో సభార్డినేట్

# భద్రయ్య పదవీ విరమణ అభినందన సభ



ధర్మసాగర్ నవంబర్ 4 ( తెలంగాణ పత్రిక): జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో ఆఫీసు సబర్డినేట్ గా పనిచేసిన భద్రయ్య పదవీ విరమణ అభినందన సభ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు . 4దశాబ్దాల పాటు వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాలలో పనిచేసిన భద్రయ్య సేవలను ఉపాధ్యాయులు బంధుమిత్రులు కొనియాడారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ పనిచేసిన ప్రతిచోట భద్రయ్య ఉపాధ్యాయులు విద్యార్థుల అవసరాలు తీర్చుటలో అలుపెరుగని శ్రమతో తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించారు అన్నారు. భద్రయ్య బంధుమిత్రులు తనతో పని చేసిన సహ ఉద్యోగులు భద్రయ్యతో ఉన్న సాన్నిహిత్యాన్ని పంచుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవితా దేవి సురేష్ పద్మజ రాజమ్మ కిరణ్మయి రామకృష్ణ ప్రసన్న సుధీర్ రెడ్డి విశ్రాంత ఉపాధ్యాయురాలు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య కుటుంబానికి ఫోటోగ్రాఫర్ల చేయూత



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 04:మిర్యాలగూడ ప్రెస్ మరియు సీనియర్ ఫోటోగ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య అకస్మాత్తుగా గత నెలలో బైక్ యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగిందివారి యొక్క కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ఎంతో కొంత ఆర్థిక సాయం చేయాలనే దృక్పథంతో ఫోటోగ్రాఫర్లు కొంతమంది ముందుకు వచ్చి వారికి తోచిన సాయం ఇవ్వడం జరిగింది, ఈ యొక్క మొత్తం అమౌంట్ 26,600 లను దశ దిన కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ నాగయ్య సతీమణి మరియు వారి కుమారులకు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పురంజానయ్య మానసనాగరాజు రాయల్ ల్యాబ్ కొత్తపల్లి సైదులు సల్ల ఈశ్వర్ చందు వీరు సైదులు మరియు తదితర ఫోటోగ్రాఫలు పాల్గొన్నారు.

# నెక్కొండ మాజీ వైస్ ఎంపిపి ని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట నవంబర్ 4( తెలంగాణ పత్రిక (ప్రతినిధి)వరంగల్ జిల్లా నెక్కొండ మాజీ వైస్ ఎంపిపి,మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు ధోనికెలా సారంగపాణి గౌడ్ మాతృమూర్తి కీశే. సతెమ్మ దశ దిన కార్యక్రమం చంద్రుగొండ గ్రామం లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం నకు హాజరైన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కీశే. సత్తెమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆమె కుమారుడైన సారంగపాణి గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా సలహాదారులు మాచర్ల ఐలుమల్లు గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, నెక్కొండ మండలం మోకుదెబ్బ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లింగాల వెంకట్ గౌడ్, గౌడ పరపతి సంఘం డివిజన్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, గంధం చంద్ర మౌళి గౌడ్, లింగాల అనిల్ గౌడ్, దొమ్మటి పురుషోత్తం గౌడ్, ముత్యాల కుమార్ గౌడ్, కక్కెర్ల ఐలయ్య గౌడ్, కారింగుల సురేష్ గౌడ్, అంబాల రాంగోపాల్ గౌడ్, పులి ప్రసాద్ గౌడ్, వెంకటేశర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతోటి కుటుంబాన్ని పరామర్శించిన

# మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరిశ్రీను

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 4):** ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు కు చెందిన అంతోటి ఆనంద్ కుమార్ కుటుంబాన్ని సోమవారం మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పరామర్శించారు. గత నెల 21న ఆనంద్ కుమార్ అకాల మరణం చెందారు. సోమవారం పెద్ద కర్మ కార్యక్రమానికి వెళ్లి ఆనంద్ కుమార్ కు,దాసరి శ్రీను నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి సానుభూతి తెలిపి,పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాలమహానాడు సంఘం నాయకులు కరాటే వేణు,చింతమల్ల గురుమూర్తి,జమ్మి వీరబాబు,పాలపాటి మిన్ను,ఎర్ర వెంకన్న,దామల అశోక్,అంతోటి నవీన్ ఉన్నారు.



# మహాధర్నకు వెళ్లే మాజీ సర్పంచులు ముందస్తు అరెస్టు..




**గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్4:**గ్రామాల అభివృద్ధి కొరకు ఎంతో కష్టపడి గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచులు వారు చేసిన పనులకు బిల్లులు రాక చాలా రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు ఇట్టి విషయంపై హైదరాబాదులో జరగబోయే మహాధర్నకు బయలుదేరిన సర్పంచులను ముందస్తుగా గంభీరావుపేట్ మండల పోలీసులు అరెస్టు చేశారుఅరెస్ట్ అయిన వారిలో నర్మల ఎడబోయిన రాజు, లక్ష్మీపూర్ లకావత్ రాజు నాయక్, రాజేశ్వర్ రావు కాలనీ పిట్ల సతీష్, మల్లుపల్లి గడ్డి హరీష్, జగదాంబతండా బాల్య నాయక్, రాజుపేట ఆలేసత్యం, కొలమద్ది కేశవరావు, పొన్నాలపల్లి పొన్నాల నారాయణ, నాగంపేట దోమకొండ ఎల్లం లు ఉన్నారు

# బీఈడీ అభ్యర్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి'



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 4):** –బీఈడీ అభ్యర్థులకు ఎస్జీటీ అవకాశం కల్పించాలని ఖమ్మం జిల్లాలో కొంతమంది అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కోటాలో ఎస్జి టి వారికి 20 శాతం మాత్రమే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు టెట్ పరీక్షలో బయోసైన్స్ వారికి మాథ్స్ సబ్జెక్టును తొలగించాలని చెప్పారు బిఈడి స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు న్యాయం చేకూరాలని తగినన్ని పోస్టులు వారికి కూడా కేటాయించాలని అభ్యర్థులు వాపోయారు

# రేషన్ షాప్ డీలర్ల పోస్టులు భర్తీ

## ఈనెల 6 నుంచి చేపట్టనున్న ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 04:**మిర్యాలగూడ డివిజన్ పరిధిలో రేషన్ షాపు డీలర్ల పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సోమవారం తెలిపారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 30 రేషన్ షాపులలో డీలర్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు నేటి నవంబర్ 4 నుంచి ఈనెల 18 వరకు అర్హులైన అభ్యర్థులు ఆయా మండల తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 6 నుంచి చేపట్టనున్న ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు ఆధార్ కార్డు ద్వారా ఇంటి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది కావున ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండాలని కోరారు.రేషన్ డీలర్ల నియామకంలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని అన్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియామక ప్రక్రియ రాత పరీక్ష ఇంటర్వ్యూల ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు మిర్యాలగూడ మండలం కిష్టాపురం రాయిని పాలెం జంక్ తండా సిత్యా తండా మిర్యాలగూడ పట్టణంలో శాంతినగర్ బాపూజీ నగర్ వేములపల్లి మండలం తిమ్మారెడ్డి గూడెం రావులపెంట మాడుగుల




పల్లి మండలం చెరువుపల్లి 2 గజలాపురం కన్నెకల్ అడవిదేవులపల్లి మండలం ముల్కచర్ల దామచర్ల మండలం కొండ్రపోల్ పర్తు నాయక్ తండ నిడమనూరు మండలం బంకాపురం, ఎంజి క్యాంప్ మార్త వారి గూడెం త్రిపురారం మండలం సత్యనారాయణపురం గంటరావు క్యాంపు బడాయి గడ్డ త్రిపురారం 2 కంపసాగర్ అనుముల మండలం పాలెం చింతగూడెం పెద్దవూర మండలం పిన్నవూర తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి 2 అల్వాల జమ్మన్నకోట గ్రామాల రేషన్ డీలర్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు పదవ తరగతి పాసై 18 నుంచి 40 సంవత్సరాల వయసు కలిగి అదే గ్రామానికి చెందిన వారై ఉండాలని సూచించారు మిగతా వివరాల కోసం సంబంధిత తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా సూచించారు.

# తాజా మాజీ సర్పంచుల అరెస్టు లను తీవ్రంగా ఖండించిన ఎర్రబెల్లి

**పాలకుర్తి,నవంబర్04 (తెలంగాణ పత్రిక):**పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని దిక్కు మాలిన చర్య అనిమాజీ మంత్రి ఎర్రబెల్లి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగారు తెలంగాణ ధ్యేయంగా ముందుగా పల్లెలు బాగుండాలని చెప్పేసి కెసిఆర్ పల్లెప్రగతి, ప్రకృతి వనం,రైతు వేదిక లు అనే కార్యక్రమాలు మొదలు పెట్టినపుడు, అభివృద్ధిలో తాము కూడా భాగస్వాములు కావాలని ముందుపడి ప్రతీ గ్రామ పంచాయతీని అభివృద్ధి బాటలో పెట్టిన సర్పంచ్ లను సోమవారం రోజు అరెస్ట్ చేయడం దుర్మార్గకమైన చర్య అన్నారు.పల్లెలు బాగుండాలని



తండాలని గ్రామ పంచాయతీలుగా చేసిన కెసిఆర్ గారు నాటి సర్పంచ్ లకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటే, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలలు గడిచిన చిన్న చిన్న పనులు చేసిన మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా వారిని అరెస్టులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు న్యాయం అన్నారు.నాడు తెలంగాణకి పల్లెప్రగతిలో భాగంగా దేశవ్యాప్తంగా ఎన్నో అవార్డులు తెచ్చి పెట్టిన సర్పంచ్ లను అవార్డులతో సత్కారించిన నాటి ప్రభుత్వానికి పూర్తిగా వ్యతిరేకంగా గ్రామాల్లో ప్రజాసేవ చేయడానికి ముందు పడి పనిచేసిన మాజీ సర్పంచులను నేటి ప్రభుత్వం అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు.ముఖ్యమంత్రి ని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్ కు వస్తే వారిని అడ్డుకోవడం,అక్రమంగా నిర్బంధించడంఅప్రజాస్వామికంఅన్నారు.అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తున్నది.ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచులను అరెస్టులు చేయడమేనా?బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచులకు మాత్రం బిల్లులు చెల్లించకపోవడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు.అక్రమంగా నిర్బంధించి, అరెస్టులు చేసిన మాజీ సర్పంచులు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు .

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి-కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-4-తెలంగాణ పత్రిక:-** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడినన్ని తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.



టార్పలీన్, ధాన్యపు బస్తాలను కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని సూచించారు. తూనికలు కొలతల శాఖ తూకపు యంత్రాలకు స్టాంపింగ్ చేసి సంబంధిత సర్టిఫికెట్లను అందజేయలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర గణనలో పారదర్శకత పాటించాలి..

## తహసిల్దార్,ఎంపీడీవో,ఎంఈఓ

**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 4:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే సమగ్ర కుల గణనలో పారదర్శకత పాటించాలని తహసిల్దార్ కోని చింతల రాజు, ఎంపీడీవో బాలరాజు,ఎంఈఓ రాందాస్ ఎన్యుమారేటర్లకు సూచించారు. ఈనెల 6 నుంచి నిర్వహించే సమగ్ర సర్వే పై 8 ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు వివోఏలకు నెల్లికుదురు రైతు వేదికలో సోమవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల యొక్క సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ తదితర స్థితిగతులను తెలుసుకొని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడానికి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 6 నుంచి 8 వరకు టెన్యుమారేటర్లు నిర్దేశించిన



గ్రామాలలో కుటుంబాలను గుర్తించాలన్నారు.9 నుంచి కులగ గణన సర్వే ఉంటుందని చెప్పారు. పలు అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలతో కూడిన శిక్షణ, క్లారిటీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే పై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం






**మెదక్ (కౌల్చారం ప్రతినిధి)నవంబర్ 04 తెలంగాణ పత్రిక** కౌల్చారం మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో గఫర్ మియా సోమవారం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్వో గఫర్ మియా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక విద్యా రాజకీయ, కుల గణన సర్వే పై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 56 ప్రశ్నలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించామని అన్నారు. ఈనెల ఆరవ తేదీ నుంచి ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి.ఏపీ మహిపాల్ రెడ్డి. డిప్యూటీ ఎమ్మార్వో నాగవర్ధన్. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేతకీ ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్...

**జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 04** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని కార్తీక మాస సోమవారం సందర్భంగా కేతకీ సంగమేశ్వర ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలూ నిర్వహించిన బీసీ సంక్షేమ శాఖ డిడి జగదీశ్వర్..ఇట్టి కార్యక్రమంలో స్థానిక బీసీ వెల్ఫర్ హాస్టల్ వార్డెన్ శారద, రజక సంఘం నాయకులు శివకుమార్,దత్తు పాల్గొన్నారు.



# గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

## -డాక్టర్ శ్రీలక్ష్మి

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక)** :గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్, ముఖ్య పర్యవేక్షణ అధికారి డాక్టర్ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం కొడకండ్లలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేసే కార్యక్రమాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. గాలికుంటు వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే క్రమంలో ప్రభుత్వం అవగాహన పరుస్తూ ఉచితంగా నివారణ టీకా కార్యక్రమం చేపట్టినట్లు స్పష్టం చేశారు. నెల రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుండగా, గాలికుంటు వ్యాధి ఆప్తస్ అనే వైరస్ తో వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వ్యాధి ఒక పశువు నుండి మరొక పశువుకు గాలి ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువులకు నోటిలో, గిట్టల మధ్య పుండ్లు కావడంతో పశువు బలహీనపడి మేత మేయక పోవడం, పాల దిగుబడి, ప్రత్యుత్పత్తి తగ్గడం, గర్భస్రావం కావడం, ఎద్దులలో పనిచేసే సామర్థ్యం తగ్గడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ వ్యాధికి పూర్తి చికిత్స లేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు



వ్యాధి నివారణ టీకాలు క్రమం తప్పకుండా పశువులకు వేయించాలని వివరించారు. కాగా కొడకండ్లలో 159 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేసినట్లు గజ్వేల్ పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. గాలికుంటు టీకా కార్యక్రమంలో సింగాటం పశు వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మీ సేవలందించగా, సిద్దిపేట జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కొండల్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, విఎల్ఓ సంజీవ్, కిరణ్, శంకర్, గోపాలమిత్ర క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాలి

## హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న

**హుస్నాబాద్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 04(తెలంగాణ పత్రిక)**మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, పట్టణ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన లక్షా యాభై వేల చేప పిల్లలను చెరువులో వదిలామని తెలిపారు. చేప పిల్లలను జాగ్రత్తగా పెంచుకుని జీవనోపాధి పొందాలని మత్స్యకారులకు సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్



గౌడ్, వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పున్న లావణ్య సది తోపాటు పలువురు మత్స్యకార్మిక సంఘం నాయకులు మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలి

## -నంగునూరు తహసిల్దార్ సరిత

**నంగునూరు, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్థిక, ఉపాధి, విద్య, కుల గణన నమోదు సర్వేను అధికారులు తప్పనిసరిగా ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని నంగునూరు తాసిల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నాడు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 6 నుండి మండలంలోని 24 గ్రామాల్లో నిర్వహించే నమోదు పక్రియకు ఆయా గ్రామాలకు అధికారులను నియమించినట్లు తెలిపారు. సిద్దిపేట ఆర్డిఓ ఆదేశాల మేరకు అధికారులను నియమించడం జరిగిందని, వారి వారి నియమాకాలకు అనుగుణంగా ఆయా గ్రామాల్లో క్షుణ్ణంగా సర్వే




నిర్వహించి నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకుగాను 24 గ్రామాలకు 24 మంది సూపర్వైజర్ లను, 116 మంది ఎనిమీరేటర్స్ ను నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు అదనంగా 17 మందిని నియమించినట్లు తెలిపారు.

# ఇంటింటి సర్వేపై శిక్షణ తరగతులు

## - నోడల్ ఆఫీసర్ (తహసిల్దార్) ఆరీపా

**మర్కుక్, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):**మండల కేంద్రంలోని రైతు వేదికలో నోడల్ ఆఫీసర్, తహశీల్దార్ ఆరీపా ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై సోమవారం ఎన్యుమరేటర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే చేయుటకు సర్కిల్ వారీగా ఎన్యుమరేటర్ లకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయించిందని అన్నారు. ఇంటింటికి తిరిగి కుటుంబ సర్వే వివరాలను పకడ్బందిగా



నిర్వహించాలని వారు సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బాలకిషన్, ఎంపీడీవో అబ్జాలుద్దీన్, ఎన్యుమరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి జనం నీరాజనం

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక)** :బీజేపీ పార్టీని జనం విశేషంగా ఆదరిస్తున్నారని, స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదుకు యువకులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ముందుకు వస్తున్నారని గజ్వేల్ మండలం బీజేపీ పార్టీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ పేర్కొన్నారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు కాగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని స్పష్టం చేశారు. గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ ముఖ్య బీజేపీ నాయకులతో సభ్యత నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని రానున్న స్థానిక ఎన్నికలలో ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం 100 సభ్యత్వాలు పూర్తి చేసుకున్న నాయకులకు క్రియాశీల సభ్యత్వం ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భీమ్ కుమార్, శక్తి కేంద్ర ఇంచార్జ్ షణ్ముఖ గౌడ్, బూతు అధ్యక్షులు శ్యామ్ కుమార్, బీజేపీ సినియర్ నాయకులు ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను చెల్లించాలని

# రాష్ట్ర సర్పంచ్ ల జేఏసీ పిలుపుమేరకు చలో

## సర్పంచులకు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు

తెలంగాణ పత్రిక నవంబర్ 04 రాయికోడ్ హైదరాబాద్ పోరు బాటకు బయలుదేరుతున్న రాయికోడ్ మండల తాజా మాజి సర్పంచ్ లను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు అరెస్ట్ అయిన వారిలో మండల్ సర్పంచుల హనుమంతు, బీ ప్రవీణ్ కుమార్ , బీ శంకర్ కిష్టారెడ్డి ,తదితరులుఉన్నారు..ఈ సంధర్భంగా మాట్లాడుతూ గ్రామంలో గ్రామ ప్రథమ పౌరులుగా ఉన్న సర్పంచ్ లను అరెస్ట్ చేసి రాయికోడ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం తగదని, పెండింగ్ లో ఉన్న సర్పంచుల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు....



# కనీసం రూ. 7 వేల కోట్లు అవసరం నిధుల సర్దుబాటుపై ఆర్థిక శాఖకు సీఎం ఆదేశాలు

**తెలంగాణ పత్రిక బ్యూరో హైదరాబాద్:–** రైతులకు పంట పెట్టుబడి సాయం (రైతు భరోసా)ను ఈ నెలాఖరు నుంచి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. నిధులను సర్దుబాటు చేయాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖను సీఎం రేవంత్? రెడ్డి ఆదేశించినట్లు సమాచారం. ఎప్పటి మాదిరిగానే ఒక ఎకరా నుంచి మొదలుపెట్టాలని.. డిసెంబర్? నెలఖారు వరకైనా సరే రైతుల ఖాతాలకు నిధుల జమ పూర్తిచేయాలని స్పష్టం చేసినట్లు తెలిసింది. వాస్తవానికి దసరా తర్వాత నుంచే రైతు భరోసా పంపిణీ చేయాలని తొలుత ప్రభుత్వం భావించింది. కానీ అప్పటికే రుణమాఫీ కోసం రూ.18 వేల కోట్లు రైతులకు రిలీజ్? చేసింది. దీంతోపాటు మరికొన్ని స్కీములకు నిధులు సర్దుబాటు చేయాల్సి వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దసరా నుంచి అనుకున్న రైతు భరోసాను ఈ నెలాఖరు నుంచి మొదలుపెట్టాలని, ఇందుకోసం నిధులను సర్దుబాటు చేయాలని ఆర్థిక శాఖను సీఎం రేవంత్?రెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. రైతుల విషయంలో ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వబోమని ప్రభుత్వం చెబుతోంది. డిసెంబర్? నెలలో స్థానిక ఎన్నికల కంటే ముందే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేస్తామని ఆయన అన్నట్లు సమాచారం. ప్రతి 10 రోజులకు రూ.1,500 కోట్ల నుంచి 2 వేల కోట్ల చొప్పున జమ చేసేలా 45 రోజుల్లో కనీసం రూ.7 వేల కోట్లు జమ చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. దీంతో ఇప్పుడున్న లెక్కల ప్రకారం.. ఏడెనిమిది ఎకరాల రైతులకు అంటే దాదాపు 96 శాతం మందికి రైతుభరోసా అందుతుంది. దుబారాగా లేకుండా మార్గదర్శకాలు రైతుబంధు స్కీమ్?లో భారీగా నిధులు దుర్వినియోగం అవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. గత సర్కార్? హయాంలో.. రాళ్లు, రప్పల భూములు, గుట్టలు, హైవేలు, రోడ్లు, వెంచర్లు, భూసేకరణ కింద పోయిన భూములకు వేల కోట్ల రూపాయలు రైతుభరోసా కింద వృథాగా చెల్లించినట్లు తేల్చింది. 2018 నుంచి 2023 వరకు రాళ్లు రప్పలు, రోడ్లకు ఇతరత్రా వాటికి ఏకంగా రూ.25 వేల కోట్లు చెల్లించినట్లు గుర్తించింది. దీంతో రైతు భరోసాకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే కేబినెట్? సబ్? కమిటీని ఏర్పాటు చేసి ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలనే దానిపై జిల్లాల్లో సభలు నిర్వహించి అభిప్రాయ సేకరణ చేసింది. చాలామంది రైతులు 10 ఎకరాల వరకు పెట్టుబడి సాయం ఇస్తే సరిపోతుందని తెలిపారు. మరికొంతమంది రైతులు ఏడున్నర ఎకరాల వరకు ఇవ్వాలని సూచించారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న కేబినెట్? సబ్? కమిటీ ఇప్పటికే లిమిట్? ఎంతవరకు పెట్టాలనే దానిపై మార్గదర్శకాలకు సంబంధించిన డ్రాఫ్ట్ నోట్?ను రెడీ చేసింది. రైతులు, రైతు సంఘాలు, వివిధ పార్టీల అభిప్రాయాలు ఇప్పటికే తెలుసుకున్నందున.. అవసరమైతేనే అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అసెంబ్లీ సమావేశాలను కూడా ఈ నెల మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నప్పటికీ శాసనమండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్? విదేశీ పర్యటనలో ఉండటంతో వారు తిరిగిరాగానే అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. దానికి తగ్గట్టు రైతు భరోసా మార్గదర్శకాలపై చర్చించే అవకాశం ఉంది. ఈ మార్గదర్శకాలపై త్వరలోనే సీఎం రేవంత్? రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చర్చించనున్నట్లు సమాచారం. రైతులు, రైతు సంఘాలు, వివిధ పార్టీల అభిప్రాయాలు ఇప్పటికే తెలుసుకున్నందున.. అవసరమైతేనే అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అసెంబ్లీ సమావేశాలను కూడా ఈ నెల మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నప్పటికీ శాసనమండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్? విదేశీ పర్యటనలో ఉండటంతో వారు తిరిగిరాగానే అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. దానికి తగ్గట్టు రైతు భరోసా మార్గదర్శకాలపై చర్చించే అవకాశం ఉంది.

**నిధుల సర్దుబాటు ఈజీ అయ్యేలా..!**




ఎప్పటిలాగే ఎకరా నుంచి పెట్టుబడి సాయాన్ని జమ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. అట్ల 45 రోజుల్లో రైతు భరోసాను పూర్తి చేయాలనుకుంటున్నది. ప్రతి వారం, పది రోజులకు ఒకసారి ఏక మొత్తంలో రూ.1,500 కోట్ల నుంచి 2 వేల కోట్లు జమ చేయాలని యోచిస్తున్నది. దీంతో నిధుల సర్దుబాటు కూడా ఈజీ అవుతుందని భావిస్తున్నది. స్థానిక ఎన్నికల కంటే ముందే పెట్టుబడి సాయం కూడా కంప్లీట్? చేయాలని చూస్తున్నది. ఇదిలా ఉంటే, వ్యవసాయేతర భూములకు ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుభరోసా ఇవ్వొద్దని ప్రభుత్వం డిసైడ్? అయ్యారు. వ్యవసాయ భూముల్లో వెంచర్లు చేసి ప్లాట్లుగా మార్చిన వాటికి నాలా కిందనే పరిగణించనున్నారు. రోడ్లు, ఇరిగేషన్, ఇండ్లు ఇతరత్రా వ్యవసాయేతర భూములకు మళ్లిన వాటిని రైతు భరోసా లిస్ట్?లో నుంచి తీసేయాలని నిర్ణయించారు. దీంతో చాలా వరకు నిధుల దుర్వినియోగం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. రాష్ట్ర వ్యవసాయ శాఖ సాగు లెక్కల ప్రకారం 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. దుబారానుకట్టడి చేస్తే.. పెట్టుబడి సాయం కోసం దాదాపు 7వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు.

## పార్టీలకు అతీతంగా ఎస్సీల వర్గీకరణ కొరకు మాదిగలు ఉద్యమించాలి

### -ఆత్మీయ సమ్మేళనంలో నాయకులు

హన్మకొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 04 (తెలంగాణ పత్రిక) రాజకీయ పార్టీలకు అతీతంగా మాదిగలందరు ఎస్సీ ల వర్గీకరణ కొరకు ఉ ద్యమించాలని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టు వద్ద గల కే ఎల్ ఎన్ కన్వెన్షన్ లో మాదిగ, మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఖాసీం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారధ్యంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యమే ధ్యేయంగా 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి భారతదేశంలోని అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఏడుగురు జడ్జిల ధర్మాసనం తో కూడిన చంద్ర చూడ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేత ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైనదని జడ్జిమెంట్ వెలువడవడం జరిగిందని తెలిపారు. ఆగస్టు 1 తేదీన వచ్చినటువంటి జడ్జిమెంట్ ను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశంలో నేనే ఈ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.




ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లు కడియం శ్రీహరి, అడ్డూరి లక్ష్మణ్ కుమార్, సంపత్, కంభంపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే లు కొండేటి శ్రీధర్, ఆరూరి రమేష్, తాటికొండ రాజయ్య, ఆరెపల్లి మోహన్, మాజీ జడ్పీ చైర్మన్ సుదీర్ బాబు, బిఆర్ఎస్ నాయకులు సంగాల విక్టరీ బాబు, ముత్తయ్య, భరత్ భూషణ్, దేవరకొండ అనిల్,ఎంఆర్ పిఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, బొట్ల బిక్షపతి మాదిగ, పుట్ట రవి మాదిగ,రాష్ట్ర అధ్యక్షులు నరేష్, ఎంఆర్ పిఎస్ నాయకులు బిర్రు మహేందర్ మాదిగ, ఆరెపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎంఆర్ పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి
### -రైస్ మిల్లర్స్ అండర్ టేకింగ్ త్వరితగతిన అందజేయాలి -కొనుగోలు సమస్యలతో రైతులెవరు రోడ్లమీదకు రావద్దు





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 04:** తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు, మిల్లర్స్ అండర్ టేకింగ్, డిఫాల్ట్ మిల్లుల సమస్యలు సమస్యలపై అధికారులతో సమీక్షించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ. సోమవారం ధాన్యం కొనుగోలు సమస్యలపై జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో సంబంధిత అధికారులతో మంత్రివర్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు కొనుగోలు సమస్యలతో ఎటువంటి ఇబ్బందులు పడకూడదని రైస్ మిల్లర్స్ అండర్ టేకింగ్ త్వరితగతిన సబ్మిట్ చేసి ధాన్యం దిగుమతి చేసుకోవాలని, తెలిపారు. లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యం మన జిల్లాలో దిగుమతి సాధ్యం కాదు కాబట్టి బయట జిల్లాలకు పంపించేలా అధికారులు మంత్రివర్యులు దృష్టికి తీసుకుపోగా సంబంధిత కమిషనర్ తో సంప్రదించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు డిఫాల్ట్ మిల్లులకు సంబంధించి అన్ ఫాల్ట్ బియ్యం పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని 25 బ్యాంకు గ్యారంటీ ఇప్పించాలని, మంత్రివర్యులకు ఈ సమావేశంలో మిల్లర్లు వినతి పత్రం సమర్పించారు. మంత్రివర్యులు 10 బ్యాంకు గ్యారంటీ ఇచ్చేలా సంబంధిత నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను. మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవులు రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, పౌరసరఫరాల అధికారులు, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, డీఎస్ఓ సురేష్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ హాస్టల్లో పెరిగిన మెస్ చార్జీలకు అనుగుణంగా మెనూ పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### సబ్ కలెక్టర్ కు వినతి...ఎస్ఎఫ్ఐ

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 04:**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెరిగిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుతున్న హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచడం జరిగింది గత మెస్ చార్జీలు తక్కువగా ఉండటం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ ఛార్జీలను గతంలో 1వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 రూపాయలు 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు 1100 రూపాయలు ఇంటర్మీడియట్ పీజీ విద్యార్థులకు 1500 రూపాయలతో భోజనం అందిస్తున్నప్పుడు వారానికి రావాల్సిన మెనూ లో గుడ్లు, స్నాక్స్, అరటి పండ్లు, ప్రతిరోజు రాకుండా పౌష్టికారమైన భోజనం అందించడంలో ఈ మెనూ సరిపోవడం లేదని ఉద్దేశంతో ఇప్పుడు 1వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులకు 1330 రూపాయలు 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు 1540 ఇంటర్ పీజీ విద్యార్థులకు 2100 తో



మెనూ పెంచడం జరిగింది. పెంచిన మెనూ ప్రకారం ఫర్ క్యాపిటల్ ఆధారంగా మెనూను తయారుచేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు అదేవిధంగా హాస్టల్లో ట్యూటర్లను నియమించాలని కోరారు మెనూ పాటించకుండా టూటర్లను నియమించకుండా హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మనీ నాయక్ అనిల్ సాయి సూర్య రవి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధ మహాసభ కమిటీ ఎన్నిక

**గుడిహత్నూర్ :** భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ రాష్ట్ర మరియు ఆదిలాబాద్ జిల్లా శాఖ సభ్యులు భారతీయ బౌద్ధ మహాసభ కమిటీని తెలంగాణ దినపత్రిక నవంబర్ 4 మండల కేంద్రంలోని బౌద్ధ నగర్ లో ఎన్నుకున్నారు. గుడిహత్నూర్ గ్రామ అద్యక్షుడి గా కిషన్ బుద్దె, ప్రధాన కార్యదర్శి గా శంకర్ మాతన్కర్, కోశాధికారి గా నరహరి బుద్దె, ఉపాధ్యక్షులుగా సిద్దార్థ్ కాంబ్లే, మహిళ అధ్యక్షురాలుగా వాగ్మారే మీనాబాయి లను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ప్రభాకర్ గడపాలే, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్, జిల్లా కోశాధికారి మరియు కేంద్రీయ శిక్షక్ కాంతారావు వాగ్మారే ,కృష్ణ కుమార్ సోన్ కాంబ్లే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన కిషన్ బుద్దె మాట్లాడుతూ తనను ఎంతో నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చిన జిల్లా,రాష్ట్ర కార్యవర్గాన్ని కి ధన్యవాదాలు తెలిపారు. బౌద్ధ ధమ్మ వ్యాప్తికి అన్ని విధాల కృషి చేస్తామని




అన్నారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ మెమోరియల్ మండల అధ్యక్షులు మాజీ జడ్పిటిసి మస్కే మాధవ్, గోవింద్ బుద్దె, మాధవ్ ససానే, ఉత్తం, తదితరులు డికె ఆనంద్ ఏక్ నాథ్ ఉత్తం సర్కాలే శంకర్ మారుతి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా లక్ష దీపోత్సవం

### -కార్తీకదీపం వెలిగించి మొక్కులు చెల్లించుకున్న మహిళలు
### -భక్తులతో పోటెత్తిన సోమేశ్వర ఆలయం బి దేవాదాయ శాఖ నుండి మహిళలకు వాయనం అందజేసిన అర్చకులు





**పాలకుర్తి, నవంబరు 04(తెలంగాణ పత్రిక):** శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా మొదటి సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సోమేశ్వర స్వామికి అభిషేకాలు అర్చన నిర్వహించారు. ఆలయంలో సాయంత్రం లక్ష దీపోత్సవం కార్యక్రమంలో మహిళలు పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి మొక్కలు చెల్లించుకున్నారు. లక్ష దీపోత్సవంలో పాల్గొన్న పాల్గొన్న మహిళలకు ప్రమిదలు నూనె, ఒత్తులు, పసుపు కుంకుమ, గాజులు జాకెట్ ముక్క, పండ్లు తాంబూలం, స్వామివారి ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు. ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సూపర్డెంట్, కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే పై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం





తెలంగాణ పత్రిక నవంబర్ 04 రాయికోడ్ మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జగదీష్ . ఎంపీడీవో ఎంఎం షరీఫ్ కలిసి సోమవారం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్వో గఫర్ మియా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక విద్యా రాజకీయ, కుల గణన సర్వే పై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 56 ప్రశ్నలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించామని అన్నారు. ఈనెల ఆరవ తేదీ నుంచి ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీ ఓ అంజలీదేవి, ఐకెపి ఎపిఎం నర్సింలు ఏపీఓ రమేష్, సూపర్డెంట్ నరసింహారెడ్డి ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్ శ్యాము ఉ పాధ్యాయులు యాదుల్ శీను రమేష్ శోభ పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభించాలి

**తుంగతుర్తి : నవంబర్ 4. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:** షేక్ జానీ. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం లో గత మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గారి ప్రభుత్వం లో అప్పటి తుంగతుర్తి శాసనసభ్యులు గౌ.శ్రీ.డా.గాదరి కిషోర్ కుమార్ అన్న ప్రతి పాదనలో 100పడకల ఆసుపత్రి 45 కోట్ల రూపాయలతో మంజూరి చేసి అప్పటి మంత్రులు హరీష్ రావు. జగదీష్ రెడ్డి చేతుల మీదుగా శంకు స్థాపన చేసుకోవడం జరిగింది. తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే హడా ఉడిగా పనుల ప్రారంభం చేపట్టి ఆరంభ శూరత్వం లాగ చేసి మధ్య లోనే పనులు ఆపేశారు. 8 నెలలైన తిరిగి ప్రారంభీంచ నందున మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి మేయిన్ రోడ్డు పై ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి గేటుముందు మోకాళ్ళ పై నిలబడి నిరసన తెలియ చేస్తూ ఆగిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి లో మందుల కొరత. డాక్టర్ల కొరత నివారించాలని. డిజిటల్ ఎక్స్ రే. అంబులెన్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని నిరసన తెలియ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంచ అయిన 100 పడుకల ఆసుపత్రి నిర్మాణం మధ్యలో ఆగి పోవడం వలన ప్రజలు నిరాశకు గురౌతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండాగాని రాములుగౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, కొండగడుపుల నాగయ్య, జెక్కి సతీష్, తుం బిక్షం, అబ్బగాని ఉప్పలయ్య, గుండగాని నరసయ్య, నరేష్





నాయక్, గోపగాని శ్రీనివాస్, ఉప్పుల నాగమల్లు, మల్లెపాక రాములు,గుడిపాటి వీరయ్య, పోలేపాక సోమయ్య, గునిగంటి యాదగిరి,గుండ్ల వెంకన్న,మాన్సింగ్ నాయక్, పులుసు ఉప్పలయ్య,కొల్లూరి మహేందర్,మల్యాలా రాములు, జటంగి రవి, గుగులోతు రవి నాయక్, అన్నెబోయిన సురేష్,తునికి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇవ్వకుంటే ఇంటి నిర్మాణానికి అడ్డుపడుతున్నాడు

## - ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 4. తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణిలో సామల కవిత దామోదర్, తాము నిర్మించుకునే ఇంటి పక్కన ఉండే ఆకుల నాగరాజు పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సామల కవిత దామోదర్ లు మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 36 వార్డులో తాము కొత్తగా ఇంటి నిర్మాణం చేస్తున్నామని, ఇంటి పక్కన గల ఆకుల నాగరాజు అతని భార్య వారి ఇద్దరు కుమారులు దాడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వారికి 6 లక్షలు రూపాయలను ఇవ్వాలని ఆకుల నాగరాజు డిమాండ్ చేసారని అన్నారు. అందుకు నిరకరించడంతో మమల్ని ఇబ్బందిలకు గురిచేస్తున్నారు. ఇంటి పని చేసే మేస్త్రి లను బూతుమాటలతో తిట్టడం తో ఎందుకు తిడుతున్నారని అడగడంతో తనపై ఆకుల నాగరాజు అతని కుటుంబ సభ్యులు నలుగురు తనపై దాడి చేశారని ఆరోపించారు. అందుకే ప్రజావాణి లో పిర్యాదు చేశాము అన్నారు. ఇల్లు నిర్మించినప్పటి నుండి ప్రతిరోజు కావాలని గొడవ చేస్తున్నాడని, డబ్బులు ఇవ్వకపోతే ఇంటి నిర్మాణం జరగకుండా చేస్తామని



బెదిరిస్తున్నారని అన్నారు. నన్ను కాదని నువ్వు ఎక్కడికి వెళ్ళినా తిరిగి మళ్లీ నా దగ్గరికి రావాల్సిందేనని అంటున్నాడని వాపోయారు. మా దగ్గర మేము ప్లాట్ కోన్నటువంటి ఇంటి పేపర్లు ఉన్నాయని దాని ప్రకారమే మున్సిపల్ నుండి పర్మిషన్ తీసుకొని ఇల్లు కట్టుకోవడం జరుగుతుందని దయచేసి జిల్లా కలెక్టర్ అధికారులు తమకు న్యాయం చేయగలరని, నాగరాజు ఫ్యామిలీ ద్వారా మాకు ప్రాణహాని ఉందని మాకు న్యాయం చేయాలని ఆ ఫిర్యాదులో కోరానన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దాతృత్వం...లక్ష రూపాయల విరాళం

## కార్తీక మాసం లో దానం కోటి జన్మల పుణ్యఫలంఫరూక్ నగర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

**విరాళంతెలంగాణ పత్రిక,** షాద్ నగర్ నవంబర్ 5సంపాదించిన డబ్బునంత బ్యాంకుల్లో దాచి పెట్టుకునే వాళ్ళనే చూసాం కానీ అన్నా మీ అవసరం ఉంది అని అడగ్గానే లక్షల్లో విరాళం ఇస్తున్న ఏకైక వ్యక్తి, షాద్ నగర్ నియోజక వర్గానికే మాణిక్యం లాంటి వ్యక్తి మా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అని జానంపేట ప్రజలు అత్యంత సంతోష పడుతున్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జానంపేటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి లక్ష రూపాయల విరాళం తో పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ



మహెూత్సవంలో జరుగు పూజాదికాల ఖర్చులు కూడా భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ పిల్లి శేఖర్, గంధం ఆనంద్,బిక్ష పతి, చెరుకు శివ, లక్ష్మి నరసింహ, మెడిగ వీరేష్, కుడుముల శివ, ఎన్. మహేష్, సుశాంత్, శివరాజ్, వెంకటేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు

## సాధ్యమైనంత వరకు రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 5 మహబూబ్నగర్ జిల్లా. రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్ప కనపడక ధాన్యము కుప్పకు ఢీకొని చనిపోయిన సంఘటనలు ఎన్నో జరిగాయని రైతులకు తెలియ,చేశారు. ఎస్పీ జానకి మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా వరి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు



తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# 40% పెరిగిన వసతి గృహాల డైట్ కాస్మోటిక్ చార్జీలను వినియోగించుకోండి

## విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్





**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 04 తెలంగాణ పత్రిక** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పరిధిలో గల ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ సందర్శిస్తూ ప్రభుత్వం 40% పెంచిన కాస్మోటిక్ డైట్ చార్జెస్ ను ప్రతి ఒక్క విద్యార్థి ఉపయిగించు కుంటూ మంచి క్రమశిక్షణతో ఎప్పటికి అప్పుడు తమను తాము మానసికం గా గాను దృఢత్వం గా గాను చదువు విషయం లో ముందుగా రానించాలని ఆడపిల్లలకు స్టేట్ గవర్నమెంట్ సెంట్రల్ గవర్నమెంట్ అన్ని రంగాలలో మంచి అవకాశాలను కలిపిస్తుందని ఇటువంటి అవకాశాలను విద్యార్థిని విద్యార్థినిలు అందరూ సద్వినియోగం చేసుకుంటూ ఒక ఐఏఎస్ గాని ఐపిఎస్ గాను కావాలంటూ ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ (%బాజొ%) గంగ సుధా మేడం విద్యార్థిని విద్యార్థినిలు పేరెంట్స్ పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న యువనేత గోపిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు"

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ ):**-రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న యువనేత గోపీని మరియు అతని కుటుంబ సభ్యులను ఓదార్చరు త్వరలోనే గోపి కోలుకొని ఆయురారోగ్యాలతో మన మధ్యలో అన్ని రకాల కార్యక్రమాల్లో పాలుపంచుకుంటారని తనకు మీరంతా ధైర్యాన్ని కలిగించి అండదండగా ఉండాలని ఈ యొక్క ఆపత్కాల సమయంలో తనకెంత ఊరటని కలిగించాలని తన ఆరోగ్యం కుదుటపడి మన అందరి మధ్యలో ఉంటారని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కలిగించిన నేనున్నానని ధైర్యాన్ని కలిగించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రూరల్ మండలం ఎం.వి. పాలెం లోని అతని ఇంటివద్ద పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



# ఘనంగా బాపు రెడ్డి సంతాప సభ

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 04 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో %=డదీ% అతిథి గృహంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు బాన్స్ వాడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఇంచార్జ్ డాక్టర్ జె బాపు రెడ్డి ఇటీవల మరణించిన సందర్భంగా ఈరోజు తెలంగాణ మలి దశ ఉద్యమకారులు అభిమానులు నాయకులు స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళ్లు అరిపించుకోవడం జరిగింది అనంతరం సంతాప సభ నిర్వహించిన బాపు రెడ్డి తెలంగాణ ఉద్యమం లో టి ఆర్ ఎస్ పార్టీ నీ బలోపేతం చేసి తెలంగాణ ఉద్యమానికి ఎంతో తోడ్పాటు అందించి కార్యకర్తల కు ఉద్యమకారులకు బాసటగా నిలిచారాని కార్యక్రమం పాల్గొన్న నాయకులు ఉద్యమకారులు గుర్తుచేసుకున్నారని తెలంగాణ మలి దశ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు మన్నె చిన్న సాయిలు తెలిపారుఈ కార్యక్రమం లోతెలంగాణ మలి దశ ఉ



ద్యమ కారుల ఫోరమ్ నాయకులు కొత్త కొండ భాస్కర్ మజీద్ మాధవ్ యాదవ్ స్వరూప కాలువ శ్యాం ఉడుత గంగాధర్ ఎర్రవటి సాయిబాబాచందు మన్నె చిన్న సాయిలు కృష్ణ మారుతి మహేష్ భీం సింగ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 4( తెలంగాణ పత్రిక):**కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పబ్బతి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మృతుని భార్య సుగుణమ్మ, కుమారులు సుధాకర్, ప్రభాకర్,కర్ణాకర్ లను పరామర్శించి వెంకటయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట గాజుల రవి, పబ్బతి ప్రశాంత్ గౌడ్, చాగంటి రాము,పబ్బతి సారంగం,చాగంటి శ్రీనివాస్,తండ సంపత్, కంచ కటయ్య,పబ్బతి రవీందర్,పబ్బతి సత్యనారాయణ, ముదురుకోల సందీప్, పలుస రాకేష్,గుడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతి చెందిన కానిస్టేబుల్ సురేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 04 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణానికి చెందిన కానిస్టేబుల్ సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. 22 సివిల్ బ్యాచ్ కు చెందిన మెన్ వుమెన్ బ్యాచ్ తరపున పోలీస్ కానిస్టేబులు రూపాయలు 90000 ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నగదును మృతుని భార్యకు అందజేసినట్లు బ్యాచ్ సభ్యులు తెలిపారు. తోటి మిత్రుని కోల్పోవడం ఎంతో బాధగా ఉందని తమ వంతుగా సహకారాలు అందిస్తున్నామన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే మంచి మిత్రుడు నీ కోల్పోవడం బాధగా ఉందన్నారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో 2002 బ్యాచ్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ లు ఉన్నారు.

# స్కూల్ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి

## ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పుట్టల.సందీప్ మాదిగ

**తెలంగాణ పత్రిక వేములవల్లి నవంబర్ 04:**వేములవల్లి గ్రామపంచాయతీ పరిధిలో రావు వారి గూడెం ప్రాథమిక పాఠశాల కు సంబంధించిన స్థలాన్ని మాలికాంత రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెండు గుంటలు భూమినీ కబ్జా చేయడం జరిగింది. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కు వినతి పత్రం అందించడంతో వెంటనే కలెక్టర్ స్పందించి స్కూల్ స్థలం కబ్జా చేసిన విషయంపై సమగ్ర నివేదిక తెప్పించుకొని న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు



పుట్టల. సందీప్ మాదిగ ఎస్సీ ఎస్టీవిద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులుకట్టెల శివకుమార్ వల్లబ్దాస్ నాగయ్య వల్లబ్ దాస్ సాయి దైద రవి తదితరులు పాల్గొన్నారు.

# సంస్మరణ సభల పోస్టర్ ఆవిష్కరణ..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 4:సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అమర వీరుల సంస్మరణ సభ పోస్టర్ను సోమవారం నెల్లికుదురులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ తొర్రూరు డివిజన్ నాయకులు ఇరుగు నాగన్న మాట్లాడుతూ విప్లవోద్యమంలో నవంబర్ నెలలోఅనేకమంది విప్లవకారులు అసువులు భాసా రని అందుకే ఈ మాసంలో1నుంచి9వరకు అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటామన్నారు. అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పునరంకితులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు యాకన్న, సాయిలు, అశోకు, రమేష,యాకయ్య ,విజయ,రాములు, ప్రసాద్,గిరి పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాటు చెయ్యాలి

**- జిల్లాలో 37 సెంటర్లు.. 13,408 మంది అభ్యర్థులు**
**- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 04 (తెలంగాణ పత్రిక): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాటు చెయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సంభందించి చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా రిజినల్ కో ఆర్డినేటర్ విపి. రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిజిపిఎస్ సి గ్రూప్-3 పరీక్ష నిర్వహణ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో 37 సెంటర్లలో 13,408 మంది అభ్యర్థులు గ్రూప్ 3 పరీక్ష రాయనున్నారని, సబ్జెక్ట్ ల వారీగా మూడు పేపర్లు నవంబర్ 17న ఉదయం 10 గంటల నుండి 12:30వరకు జనరల్ స్టడీస్%డ% జనరల్ అబిలిటి పేపర్-1, మద్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5:30గంటల వరకు హిస్టరీ-పోలిటి-సోసైటి పేపర్-2, నవంబర్ 18న ఉదయం 10గంటల నుండి 12:30 గంటల వరకు ఎకానమీ డెవలప్మెంట్ పేపర్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అధికారులకు సూచించారు. మొబైల్ పోన్ లు ఎవ్వరికి అనుమతి లేదని, ఇన్విలెటర్లు సైతం గేట్ బయటనే పెట్టాలన్నారు. జిల్లా కేంద్రంలో 4 రూట్లుగా విభజన చేసి.. రూట్ అధికారులు మీకు కేటాయించిన పరీక్ష కేంద్రాలను ఒక రోజు ముందే చూసుకొని పరీక్ష రోజు స్ట్రాంగ్ రూం నుండి పరీక్ష పత్రాలను సెంటర్లకు చేర్చడం, తీసుకెళ్ళడం విత్ పోలీస్ ఎస్కార్ట్ సహయంతో పూర్తి బాధ్యత మీదే ఉంటుందని చెప్పారు. పరీక్ష సమయానికి అరగంట ముందే గేటు మూసివేస్తారని.. బయోమెట్రిక్ ప్రాసెస్ పూర్తిగా ఆప్ లైన్లో చేయబడుతుందన్నారు. సెంటర్ కి ఎవరెవరు అలాట్ అయిన అభ్యర్థుల వివరాలు మాత్రమే బయోమెట్రిక్ టాబ్ లో ఉంటాయని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లో చేతికి మెహంది లాంటివి ఉండకుండా చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని, కేవలం సాధారణ చేతి గడియారం మాత్రమే అనుమతి ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థులు బంగారు అభరణాలు, వెండి చైన్లు ఉంటే ఇంటి దగ్గరే పెట్టి రావాలని, అలాగే వస్తే లోపలికి అనుమతి ఉండదన్నారు. పరీక్ష కేంద్రం వద్ద రెండు ప్రదేశాల్లో చెక్ చెస్తారని.. ఏ సెంటర్లో అయిన కొంత మంది అభ్యర్థులు పరీక్ష రాయకుండా ఏదైన సమస్య తలెత్తిన, మాల్ ప్రాక్టీస్ కి పాల్పడిన వెంటనే ఆయా ఫ్లైయింగ్ స్క్వాడ్ మిగితా వారికి పరీక్ష రాయడంలో



ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలని.. వినని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కంటి చుపు లేని వారికి అవసరమైన టిజీపీఎస్సి మార్గదర్శకాలు ప్రకారం స్క్రైబ్ లను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. నవంబర్ 16,17,18 ముడు రోజులు ఎలాంటి కరెంట్ కోతలు లేకుండా చూసుకోవాల విద్యుత్ శాఖ అధికారులకు, ప్రతి సెంటర్ వద్ద ఒక ఆశా ఎఎన్ఎం తో కూడి హెల్త్ సంబంధిత సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, ఆర్టీసి అధికారులు స్పెషల్ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు పరీక్ష కేంద్రం చుట్టూ 144సెక్షన్ అమలు మరియు చుట్టు ప్రక్కన ఎలాంటి వాహనాలు పార్కింగ్ అలాగే పరీక్ష కేంద్రం చుట్టూ గట్టి బందోబస్తు, ఫ్రిస్కింగ్ ప్రక్రియ, పోలీస్ ఎస్కార్ట్ అందించాలని పోలీస్ నోడల్ ఆఫీసర్ అడిషనల్ డీసీపీ(ఏఆర్) సుభాష్ చంద్రబోస్ కి తెలిపారు. అందరు అధికారులు సమన్వయంతో టిజిపిఎస్సి గ్రూప్-3 పరీక్ష నిర్వహణను విజయవంతం చేసేలా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

## చౌక ధరల దుకాణము ప్రారంభం

**రాజన్న సిరిసిల్ల జిల్లా లిచౌక ధరల దుకాణము ప్రారంభం**



ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 4: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం లోని బొప్పాపూర్ గ్రామంలో చౌక ధరల దుకాణం బత్తుల స్వరూప ప్రారంభించారు. బొప్పాపూర్ గ్రామంలో ఇప్పటికే రెండు చౌక ధరల దుకాణాలు అందుబాటులో ఉండగా జనాభా దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం రెవెన్యూ ఆదేశాలతో మూడవ చౌక ధరల దుకాణం బొప్పాపూర్ లో ప్రారంభించారు ప్రజలు ఇట్టి సౌకర్యాలను వినియోగించుకోగలరు

## మాజీ సర్పంచుల అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నాను

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



షాద్ నగర్ నవంబర్ 5 తెలంగాణ పత్రిక ఏడాది కాలంగా అడిగిన పెండింగ్ బిల్లులు ఇవ్వక పోవటంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని, పెండింగ్ బిల్లులని వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచులను అరెస్ట్ చేయటం సరికాదు. శాంతియుత నిరసనని పోలీసులతో అణగదొక్కడం దుర్మార్గం. షాద్ నగర్ నియోజకవర్గ మరియు రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన మాజీ సర్పంచులని వెంటనే విడుదల చెయ్యాలి, అలాగే వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులని కూడ జాప్యం లేకుండా విడుదల చెయ్యాలి..

# ప్రజలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్న మల్లు నాగార్జున రెడ్డి

**తుంగతుర్తి : నవంబర్ 4. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:** షేక్ జానీ. తుంగతుర్తి ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూనే,సమసమాజ స్థాపనకు ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో ఏర్పాటుచేసిన పార్టీ 8వ మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు పేద ప్రజలు ఉ న్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని అన్నారు. కార్మిక ప్రజావ్యతిరేక మతోన్మాద నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా హక్కుల సాధనకై సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశంలో భూ సమస్యను ఎజెండాగా చేసుకొని తమ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించి రైతులు శ్రామిక వర్గం పక్షంగా పోరాడుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి మతోన్మాదం,నిరుద్యోగం, అవినీతిని పెంచి పోషిస్తూ దేశంలో ప్రజాస్వామ్యం, పౌర హక్కులు పై దాడులు చేస్తుందని అన్నారు. కార్పొరేట్ సంస్థలు పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం రైతులు, దళిత బలహీన వర్గాల ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ హక్కులు హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సూచించారు. ఎన్నికల సమయంలో అమలుకు సాధ్యం కానీ హామీలు ఇస్తూ, గెలిచిన అనంతరం హామీలను విస్మరిస్తున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో ఓటర్లు ఎన్నికలు ముగిసిన తర్వాత దొరలు గుర్తుకొస్తారని పేర్కొన్నారు.ఎన్నో త్యాగాల చరిత్ర కలిగిన సిపిఎం ను తెలిసో తెలియకో వీడిన పూర్వ కమ్యూనిస్టులందరు తిరిగి మాతృ సంస్థలో చేరాలని కోరారు.బూర్జువా వర్గ పార్టీలు అధికారం కోసం లేని పోనీ వాగ్దానాలు చేసి అధికారం లోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు అమలు చేయలేక గుప్పి గంతలు పడుతున్నాయని ఆయన అన్నారు.సిపిఎం అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్నారని అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కుల మత ప్రాంతీయ విభేదాలు సృష్టించి ప్రజల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని అన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని,పేదల కొనుగోలు శక్తి తగ్గి కార్పొరేటు ఆదాయలు రెట్టింపు అయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందాలని



సూచించారు.లేకుంటే పోరాడక తప్పదనారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ కోట గోపి కందాల శంకర్ రెడ్డి పులుసు సత్యం అరవపల్లి మండలాధ్యక్షులు శ్రీనివాస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి విజయమ్మ పల్లా సుదర్శన్ ఒరుగంటి అంతయ్య ఎనగందుల విష్ణుమూర్తి ఎల్లయ్య యాదగిరి దేవరాజ్ వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందించడం జరిగింది



బాన్సువాడ ఆర్ సి నవంబరు తెలంగాణ పత్రికనిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నియోజకవర్గం వర్ని మండలం పాత వర్ని గ్రామములో ఒక నిరుపేద కుటుంబం కొక్కొండ వెంకటి ఆకస్మాత్తుగా మరణించడం తో వారి కుటుంబానికి 5,000/ రూపాయలు మానవతా దృక్పదం తో ఆర్థిక సహాయం అందించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జంగమ సమాజ్ కార్యదర్శి,వర్ని సొసైటీ డైరెక్టర్ గంగప్ప,ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ చొక్కం వీరయ్య,వార్ మెంబర్ అనంత్ రావు,పిల్లి దత్తు,సంపతి చిట్టి తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల గణన లో జిల్లా వ్యాప్తంగా ఉన్నయాదవ కుటుంబాలు పాల్గొనాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 4. తెలంగాణ పత్రిక**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన లో జిల్లా వ్యాప్తంగా ఉ న్నయాదవ కుటుంబాలు పాల్గొనాలని యాదవ కులానికి తెలియజేస్తున్నాను యాదవయువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కగా ఎలాంటి తప్పులకు తావు లేకుండా అన్ని వివరాలు క్షుణ్ణంగా అడిగి కరెక్ట్ గా నమోదు చేయాలని ఆ విధంగా సంబంధిత అధికారులకు శిక్షణ ఇచ్చి ఈ కులగణనకు పంపాలన్నారు. ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని కుటుంబ వివరాలు తీసుకోవాలని ఆర్థిక పరిస్థితులు ఉపాధి అవకాశాలు విద్య మొదలు అంశాలలో క్షుణ్ణంగా సజావుగా ఈ కుల గణన చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ కుటుంబాలు తమ వివరాలు కచ్చితంగా నమోదు చేసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణంలో యాదవ కుటుంబ సభ్యులు వారి కుటుంబ వివరాలు ఆర్థిక పరిస్థితి విద్య ఆరోగ్య పలు అంశాలపై కచ్చితంగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సర్వే ద్వారా మన సంఖ్య మన కుటుంబ ఆర్థిక వ్యవహారాలు విద్య ఉపాధి అంశాలు మొదలైనవి అంశాలపై సర్వేలో పొందుపరచడం జరుగుతుందన్నారు. దీనివలన ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వారికి ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం చేయడం జరుగుతుంది. కుటుంబ వివరాలు కచ్చితంగా మీ దగ్గరికి వచ్చి అధికారులకు ఇచ్చి అన్ని వివరాలు వెల్లడించాలని కామారెడ్డి యాదవ సంఘం కోరడం జరిగింది దీనివలన రాబోయే తరాలకు విద్య విషయంలో గాని స్వయం ఉపాధి విషయంలో గానీ ఉద్యోగాల విషయంలో గాని ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసి మనకు రావాల్సిన వాటా సంక్షేమ పథకాలు స్వయం ఉపాధి ఉ ద్యోగ అవకాశాలు సాధించుకోవచ్చని అన్నారు. కాబట్టియాదవ సామాజిక వర్గం కుటుంబ సభ్యులు కచ్చితంగా కులగనులలో పాల్గొని



వాళ్ళ కుటుంబ వివరాలు పొందుపరచుకోగలరని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లవాడ యాదవ సంఘం అధ్యక్షుడు అశోక్ యాదవ్, కార్యదర్శిసరేష్ యాదవ్, అశోక్ నగర్ యాదవ్, సంఘ ప్రధాన కార్యదర్శి మురళి యాదవ్, వెంకట్ యాదవ్, కిషన్ యాదవ్, రమేష్ యాదవ్, రాజు యాదవ్, ప్రకాష్ యాదవ్, భాను ప్రసాద్ యాదవ్, శేఖర్ యాదవ్, వెంకట్ యాదవ్, చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ ను సాధించి తీరుతాం

**- చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్**

**చేర్యాల, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):**చేర్యాల రెవెన్యూ డివిజన్ అయ్యేంతవరకు పోరాటాలు చేస్తామని చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన సమితి జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ అన్నారు. సోమవారం చేర్యాల పట్టణంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలతో కలిసి జేఏసీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ కావడం ఎంతో అవసరమని అన్నారు. ఈ విషయంలో సమావేశంలో పాల్గొన్న వారి యొక్క సలహాలు సూచనలను ఆయన స్వీకరించారు. భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఈనెల రెండవ వారంలో ప్రభుత్వ పెద్దలు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను కలిసి చేర్యాల భౌగోళిక పరిస్థితులను వివరించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను వివరించి వినతి పత్రాలను సమర్పించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 30న అంగడి బజారు వద్ద గల అంబేద్కర్ విగ్రహం సమీపంలో 1000 మందితో సంకల్ప దీక్ష చేపట్టనున్నట్లు ఇందులో జేఏసీలో భాగస్వాములైన సంఘాలు, అన్ని వర్గాల నాయకులు ప్రజలు, ప్రజా సంఘాలు కుల సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. డిసెంబర్ నెలలో చేర్యాల పట్టణంతోపాటు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో విద్యార్థులతో పాటు ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. జనవరి నెలలో పట్టణ కేంద్రంతో పాటు వివిధ మండల కేంద్రాలలో, గ్రామాలలో వంటావార్పు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాలన్నింటిలో జేఏసీలో భాగస్వాములు అయినా సంఘాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు కుల సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు పుర్మా ఆగం రెడ్డి, కామిడి జీవన్ రెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, తోకల ఉమారాణి, మల్లిగారి యాదయ్య, మంచాల



చిరంజీవులు, దాసరి శ్రీకాంత్,ఆడె పు నరేందర్, గద్దల మహేందర్, పందిళ్ళ నర్సయ్య, మేక మల్లేశం, పాల లక్ష్మీనారాయణ, తడక లింగమూర్తి, సింగపాక కుమార్, మన్నె సత్య వర్ధన్, బందారి కనకయ్య, బుట్టి బిక్షపతి, గోపు ఆరోగ్య రెడ్డి, కత్తుల భాస్కర్ రెడ్డి, జంగిలి యాదగిరి, బాలరాజు, గుస్సరాందాసు, అంబాల రాము గౌడ్, పిల్లి చంద్రం, పర్వతం చంద్రయ్య, రామగళ్ళ నరేష్, బండి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి ప్రసాద్, గుజ్జుక రమేష్, కనకయ్య, ఎల్లయ్య, రమేష్, షేక్ అలీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా గ్రంథాలయం చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన సుహాసిని రెడ్డి ని శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్



నర్సాపూర్ (ప్రతినిధి నవంబర్:04( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన సువాసినీ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మొహమ్మద్ నగర్ మాజీ ఉపసర్పంచ్ ఫరూక్ అలీ గారు,కాంగ్రెస్ నాయకులు కృష్ణ సత్య గౌడ్, పెంటయ్య, అశోక్ తదితరులు మెదక్ గ్రంథాలయం లోనీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిస్వార్థంగా ప్రజలకు పోలీస్ సేవలు అందించడమే మన కర్తవ్యం

**ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్**
**ఎస్పీ ని మర్యాదపూర్వకముగా కలిసిన 2009 బ్యాచ్ పోలీస్ సిబ్బంది**

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 4( తెలంగాణ పత్రిక)**2009 లో పోలీస్ కానిస్టేబుల్స్ గా భర్తీ అయ్యి చిత్తశుద్ధి తో ప్రజలకు పోలీస్ సేవలు అందిస్తూ 15 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..15 సంవత్సరాలు ఎలాంటి మచ్చ లేకుండా నిజాయితీగా నిస్వార్థంగా ప్రజలకు పోలీస్ సేవలు అందించారు. ఇలానే సేవలు అందిస్తూ పదోన్నతులు పొంది ఇంకా పై స్థాయికి



వెళ్లాలని ఆకాంక్షించారు. 15 వసంతాలు పూర్తి చేసుకున్నాందుకు శు భాకాంక్షలు తెలియజేసారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**దుబ్బాక తహసిల్దార్ సంజీవ్ కుమార్**

దుబ్బాక ప్రతినిధి,నవంబర్04(తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ,కుల సర్వేలో భాగంగా సోమవారందుబ్బాక తహశీల్దార్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దుబ్బాక మండల పరిధిలో (79)ఎన్యూమరేషన్ బ్లాక్ లు, మున్సిపాలిటీ పరిధిలో (55) బ్లాకులు గుర్తించడం జరిగిందన్నారు. ఈ సమావేశమంకి జిల్లా కేంద్ర మాస్టర్ ట్రైనర్ సర్వే ఏ విధంగా చేయాలి,ప్రభుత్వం నిర్దేశించిన నమూనాల వివరములు ఎలా పూరించవల్సినవో విషయములో పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ శర్మ,ఎంఈఓ ప్రభుదాస్,మున్సిపల్ కమీషనర్ రమేష్,ఎంపీఓ నరేందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు



పాల్గొన్నారు.

# సమాజాన్ని విద్యాపరంగా చైతన్య పరచడంలో గ్రంథాలయాల పాత్ర కీలకం

### ఆ దిశగా గ్రంథాలయాలను ముందుకు తీసుకెళ్లింది పాత్రికేయుల ప్రపంచం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ మెదక్ గ్రంథాలయ చైర్మన్ గా చిలుముల సుహాసిని రెడ్డి గారిని ప్రమాణ స్వీకారం చేయించారు







మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 04 తెలంగాణ పత్రిక సోమవారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, నూతన గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, నరసాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్, డి పి సి కార్యదర్శి సుప్రభాత రావు, సంబంధిత అధికారులతో కలిసితో కలిసి మంత్రివర్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా గ్రంథాలయ చైర్మన్ గా చిలుముల సుహాసిని రెడ్డి మంత్రివర్యులు సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. పుష్పగుచ్చాలతో శాలువాలతో మంత్రివర్యులు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చిలుముల సుహాసిని రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ నూతనంగా గ్రంథాలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుముల సుహాసిని రెడ్డి వారికి మంత్రివర్యులు శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావడానికి విద్యావంతమైన సమాజానికి ప్రధాన పాత్ర పోషించేది లైబ్రరీ లేనని చెప్పారు.మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని చెప్పారు ప్రతి వ్యక్తి అమ్మాయిలే గాని అబ్బాయిలు గాని, జీవితంలో మిమ్మల్ని ముందుకు నడిపేది ఒక పుస్తకం మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. ఈనాటి సమాజంలో సెల్ఫోన్లకు బానిసలు అయ్యి పుస్తకాలు చదివేవారు కనపడటం లేదని, ప్రతి ఒక్కరూ లైబ్రరీకి వెళ్లి ఒక మంచి పుస్తకం చదివి విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ రోజుల్లో మన పిల్లలను విద్యావంతులు అవడం ఎంత ముఖ్యమో సంస్కారవంతులు అవ్వడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు సంస్కారం లేని విద్య గుడ్డివిద్యానని సమాజంలో సంస్కారం పెద్ద పాత్ర పోషిస్తుందని అనే భావన కలగాలన్నారు. మన పిల్లల్లో బాలురకు సమానంగా బాలికలు విద్యలో ముందుంటున్నారని విద్యావంతులు విద్యాధికులు అవుతున్నారే గాని సంస్కారవంతులు కాలేకపోతున్నారనే భావన నాలో భావోద్వేగాన్ని రేకత్తిస్తుందని చెప్పారు. లక్ష్మీదేవి సరస్వతి దేవిని ఫాలో కావలె తప్ప సరస్వతి దేవి ఎప్పుడు కూడా లక్ష్మీదేవిని ఫాలో కాలేదని మన సమాజంలో ప్రతి ఒక్కరూ సరస్వతీ పుత్రుడు కావాలనదే నా తపన అని లైబ్రరీలో చదివే పిల్లలను ప్రశ్నించినప్పుడు ఉన్నత చదువులు చదువుతున్నాం ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ బి ఫార్మసీ, ఎం ఫార్మసీ ప్రిపేర్ అవుతున్నామని చెప్పడం చాలా సంతోషం అన్నారు. రాజకీయం అంటే ప్రజలు సర్వం సేవ జవాబుదారీతనం మన పూర్వీకులు మనకు మనకు అందించిన మేరకు ఈ రకంగా ఆదర్శవంతులు కావాలి అని అన్నారు. రాజకీయాలు అంటే ఓట్లు ఎన్నికలు కొనుగోలు కాదని రాజకీయ అంటే నా భవిష్యత్తు నా కుటుంబం నా పిల్లల భవిష్యత్తు రాబోవు ఐదు సంవత్సరాల్లో ఎలా ఉండబోతుందని ఆలోచన శక్తి మనకు ఉండాలంటే సమాజ స్ఫూర్తి ఉండాలని సమాజ స్ఫూర్తి ఉండాలంటే సంస్కృతి లో మార్పు ఉండాలని తల్లిదండ్రులు పునరాలోచన రావాలన్నారు. అలాంటి మార్పుకు పునాది పుస్తకం అని చెప్పారు. సి ఎస్ ఆర్ ఫండ్ కింద రకరకాల పుస్తకాలు తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ మన లైఫ్ లైబ్రరీలో చదువుకోవడానికి ఉంచుతున్నామన్నారు మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని చెప్పారు మన చరిత్ర మన త్యాగజనుల చరిత్ర మన పిల్లలకుతెలియపరచాలన్నారు ఐదు శాతం లిటరసీ అంటే ఏ పరిస్థితుల్లో ఉన్నాం అనే విషయాన్ని కొస్తే, ఈ అంశంలోమార్పు సత్తరించుకోవాలన్నారు.ధర్మం, న్యాయం, తిరుగుబాటు చేసే శక్తి ఉండే మనలో ఆనాటి రాచరిక వ్యవస్థ ఏ రాజైన ఎవరైనా ప్రజాస్వామ్య ప్రజలను గొంతు నొక్కే పరిస్థితి చేస్తే కచ్చితంగా సమాజంలో తిరుగుబాటు బయటికి వస్తుంది అని చెప్పారు. లైబ్రరీ మూమెంట్ జర్నలిస్టు ప్రధాన పాత్ర పోషించారు అని అన్నారు. 77 స్వతంత్ర ఉద్యమంలో మన తెలంగాణ ఉద్యమం ప్రాంత ప్రీతి, భాషా ప్రీతి, దేశ ప్రీతి సిద్ధాంత రూపంలో మార్చుకుని సమాజాన్ని ముందుకు నడిపించేది 10 ధర్మాన్ని 10 విప్లవాన్ని 10. తిరుగుబాటుతనాన్ని సమాజ నిర్మాణంలో ముఖ్యపాత్ర కూడా 10. ప్రస్తుత సమాజంలో 10 అనేది తగ్గుతుందని ఆందోళన ఎందుకంటే మనలో స్వార్థం పెరుగుతుంది సమాజంలో అవసరాలు మారుతున్న ఆలోచన విధానం సమాజ మార్పులు భావజాలాలు సభవాన్ని సమాజాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. గత 250 సంవత్సరాల క్రితం ప్రపంచ చరిత్రలో రకరకాల సిద్ధాంతాలు రాజకీయ వ్యవస్థ ఉన్నప్పుడు సిద్ధాంతాలకు రూపకల్పన చేసిన 250 సంవత్సరాలు లైబ్రరీ మూమెంట్ చాలా గొప్ప ప్రధాన పాత్రగా మిగిలిపోతాయన్నారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన శిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ పరాయి పీడనలో భారతదేశం మగ్గుతున్నప్పుడు ఆనాటి మేధావి వర్గం ప్రజలను విద్యావంతులు చేసినప్పుడే వారి వారి హక్కులు సమస్యలు తెలుసుకోగలుగుతారని ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో విద్య యొక్క చాలా ప్రాముఖ్యత ఉందని అర్థం చేసుకొని మేధావులు గ్రంథాలయం పేరిట విరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం ప్రజలను చైతన్యం చేసి దేశభక్తిని పెంపొందించి స్వతంత్రచ్చును స్వాతంత్ర కాంక్షను పోరాడే శక్తిని పోరాటపడి నింపారని చెప్పారు. గ్రంథాలయాలు ప్రాముఖ్యత పెరిగిందని సమాజంలో విద్యావంతమైన వారు భవిష్యత్తుకు ముందుకు వెళ్లే ప్రక్రియలో భాగంగా యువకులు, మహిళలు ఈ గ్రంథాలయాలో చదివే పుస్తకాల వలన చాలా లాభం జరిగిందని పేర్కొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ. యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని శాసనసభ్యులు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. మెదక్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రివర్యులు సలహాలు సూచనలతో ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం సేకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
### రైతులు అధైర్య పడవద్దు
### మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్(టోని)




**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 04**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ..మండల కేంద్రంలో ధాన్యం సేకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గత పది సంవత్సరాలుగా రైస్ మిల్లులకు ఇచ్చిన ధాన్యానికి బియ్యం రికవరీ సక్రమంగా జరగక రాష్ట్ర ప్రభుత్వంపై 11 వేల కోట్ల భారం పడిందని దోచుకున్నోడికి దోచుకున్నంత విదంగా గత ప్రభుత్వ వ్యవహరించిందని అలాగే రైస్ మిల్ నుంచి రికవరీ చేస్తూ రైస్ మిల్లలకు ఆర్వో ఇచ్చే విధానాన్ని ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని తంగళ్ళపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఐకెపి మరియు పాక్స్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని ధాన్యం రాకను గమనిస్తూ మరికొన్ని కేంద్రాలు ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని దాన్యంలో తేమ శాతం సరిగా ఉండేటట్లు చూసి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని గ్రేడ్ రకానికి క్వింటాల్కు 2320 రూపాయలు సాధారణ రకానికి 2,300 రూపాయలు పొందాలని ఇట్టి అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకుంటూ రైతులు పట్టా పాస్ బుక్ లతోపాటు ఆధర్ లింక్ ఉన్న పాస్ బుక్ ని అందించి ధాన్యం అమ్ముకోవాలని ఈ ప్రభుత్వం మూడు రోజుల్లో మీ ఖాతాలో పైసలు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై అనుకూలంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పనిచేస్తుందని అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొసలి కన్నీరు పెడుతూ గత పది సంవత్సరాల కాలంలో అకాల వర్షాల వల్ల వడగళ్ల వాన వల్ల రైతు నష్టపోయిన ఏ ఒక్కనాడు నష్టపరిహారం అందించలేదని ఈ ప్రభుత్వం యాసంగి పంటలు నష్టపోయిన రైతులకు పదివేల రూపాయలు అందించిందని అలాగే గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ వడ్లు కొనుగోలు చేస్తలేదని లేనిపోని అపనిందలు వేయడం మానుకోవాలని అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి సమావేశంలో జిల్లా నాయకులు లింగాల భూపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు పొన్నాల పరుశురాం, ఆరెపల్లి బాలు, మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, మండల నాయకుడు గుగ్గిల శ్రీకాంత్ గౌడ్, జలంధర్ రెడ్డి, బాలసాని శ్రీను, కొత్త రవీందర్, హెల్పుల సాయి, ప్రసాద్, మహిపాల్ రెడ్డి, బాబు, అలీ, అభినయ్ గౌడ్, దేవరాజ్, బండి పరశురాం, మిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం సిపిఐ పార్టీలో చేరికలు..




**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవమర్ 4:**మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన బండారి వెంకన్న,కోమటిపల్లి కి చెందిన ధారావతు వీరు సోమవారం ఎం సి పి ఐ పార్టీలో చేరారు. ఆ పార్టీ కేసముద్రం మండల కన్వీనర్ మద్రిపల్లి మొగిలి పార్టీ కండువా కప్పి వీరిని ఎం సి పి ఐ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కాగా సంబంధిత వెంకన్న,వీరు గతంలో ఇతర కమ్యూనిస్టు పార్టీలలో పనిచేశారు. ఎం సి పి ఐ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న తీరు పట్ల ఆకర్షితులై ఆ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని గెలిపించాలి

**తుంగతుర్తి : నవంబర్ 4. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి :** షేక్ జానీ.టీఎస్ యు టిఎఫ్ -రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)తుంగతుర్తి మండల కేంద్రంలోని వివిధ గురుకులాలు, ఉన్నత పాఠశాలలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్సీ శ్రీ అలుగుబిల్లి నర్సిరెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటుతో మరోసారి గెలిపించాలని కోరుతూ తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని గురుకులాలు ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కే. జంగయ్య గారు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ పక్షపాతి, విద్యారంగం మీద పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి, నిజాయితీ, నిబద్ధత గల వ్యక్తి అయిన ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలుగుబెల్లి నర్సిరెడ్డి లాంటి వారు ప్రస్తుత విద్యారంగ పరిస్థితులలో చాలా అవసరం అని అన్నారు. ప్రభుత్వానికి ప్రశ్నించే వ్యక్తి, నిరంతరం విద్యారంగం బాగు కోసం తపించే వ్యక్తి అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించి శాసనమండలికి పంపాలని అన్నారు.. జిల్లా అధ్యక్షులు నన్నబోయిన సోమయ్య గారు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యావ్యవస్థ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆరేళ్లుగా నిరంతరం ప్రభుత్వంతో పోరాడి సాధించారని మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింత శ్రమించి ఉపాధ్యాయుల పక్షాన పోరాడతారని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలకు వెళ్లిన సందర్భంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనునిత్యం విద్యారంగా పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల హక్కుల కోసం కొట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లినర్సిరెడ్డి గారి యొక్క పనితీరును గుర్తు చేశారు. తప్పనిసరిగా మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుల్ల వెంకటయ్య, జిల్లా కార్యదర్శి మల్లెపాక రవీందర్, తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు ఎడ్ల గోపయ్య సీనియర్ ఉపాధ్యాయులు అల్లి నాగయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు జోగులూరి దేవరాజ్ గారు పాల్గొన్నారు.






## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ కార్యకర్తల చేయూత



**చేర్యాల, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):**మండలంలోని శభాష్ గూడెం గ్రామానికి చెందిన సుంకోజు రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆరు వేయిల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజు మృతి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు ఇంటర్నేషనల్ ర్యాంకులు



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్-04 (తెలంగాణ పత్రిక):**సమ్మర్-2024 లో ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్, బెంగుళూరు వారు నిర్వహించిన ఒలంపియాడ్ ఎగ్జామ్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 6 వ తరగతి విద్యార్థులు పెద్ది సాయితేజ - 48 వ ఇంటర్నేషనల్ ర్యాంక్, చాట్ల శ్రీమాన్ -62 వ ఇంటర్నేషనల్ ర్యాంక్, మొహమ్మద్ రెహాన్ -62 వ ఇంటర్నేషనల్ ర్యాంక్, 8 వ తరగతి విద్యార్థిని ఉట్నూర్ చక్రిక - ఇంటర్నేషనల్ 83 వ ర్యాంకులు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా విద్యాధికారిణి జి.మాధవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఒలింపియాడ్ పరీక్షలను రాయడం వల్ల నేటి పోటీ పరీక్షల విధానం, ప్రశ్నలు అడిగే పద్ధతి తదితర భవిష్యత్ కి ఉపయోగపడే ఎన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. పోటీ పరీక్షలు రాసిన అనుభవం ఎక్కువగా లేకపోయినా, ఒలింపియాడ్ ఎగ్జామ్ ని చాలా బాగా రాసి, ఇంటర్నేషనల్ స్థాయి ర్యాంకులు సాధించడం అనేది గొప్ప విషయం అన్నారు. ఈ తరహా పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని,మెడల్స్, ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి వారికి సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం చేశారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు భవిష్యత్ పోటీ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేలా, ఒలింపియాడ్ పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండడం వల్లనే మా పాఠశాల పిల్లలు ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ పి. ఎం.షేక్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని ఆర పోయవద్దు

### - ఇతరుల మరణానికి కారణం కావొద్దు
### - జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ వెల్లడి



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):**రైతులు పండించిన వడ్లను రోడ్లపై ఆరపోయ వద్దని, ధాన్యాన్ని ఆరపోసి ఇతరుల మరణాలకు కారణం కావద్దని సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ హెచ్చరించారు. సోమవారం కమిషనర్ అనూరాధ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం ఆరపోయడం వల్ల వాహనదారులు, మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోతున్నారని, బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం ఆరపోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు వడ్ల కుప్పలకు ఢీకొని చనిపోవడం జరుగుతుందన్నారు. రోడ్లపై ధాన్యం ఆరపోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపారు.

# తేమశాతం తెలిపే యంత్రాల్లో గోల్మాల్ బోర్లం సొసైటీ

## ఒకే చోట,ఒకే ధాన్యం తేమశాతం తెలిపే మిషన్లో వేరు వేరు శాతం చూపిస్తున్న వైనం




**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 04 తెలంగాణ పత్రిక**వరి కోతలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్న సమయంలో బోర్లం గ్రామ సొసైటీ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనపడుతుంది తేమ శాతం నిర్ధారించే మీటర్లను వాడడంలో నిర్లక్ష్యం వహించి రైతులను ఇబ్బంది పెడుతున్నారు ఎప్పుడో తెచ్చిన మిషన్లను వాడుతూ రైతు కంట కన్నీరు కారణమవుతున్నారు అధికారులు ముందే సిద్ధం కావాల్సిన తరుణంలో నిర్లక్ష్యం వహించి తేమశాతం నిర్ధారించే మిషిన్లు ఇప్పుడు తెప్పిస్తున్నామంటూ సమాధానం ఇస్తే ఎలా అని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ముందే కష్టాల ఊబిలో కురుకపోయిన అన్నదాతను బయటకు లాగి, అన్నదాతకు అండగా నిలవాల్సిన మార్కెట్ కమిటీ లు ధాన్యం తేమశాతం చూపించే యంత్రాలు అన్నదాతలను గోల్మాల్ చేస్తున్నాయి. ఒకవైపు అరగాలం శ్రమించి పండించిన పంట, అకాల వర్షాల వల్ల దెబ్బతిని ఉన్న నాలుగు గింజలైన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అమ్ముకొని గిట్టుబాటు ధర పొందుదామని ఆశించిన రైతులకు ,మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ధాన్యం తేమశాతం చూపే యంత్రామాయచేస్తున్నాయి.. ఒకవైపు తరుగు తీయకూడదు అంటూ అధికారులు ఆదేశించినప్పటికీ, తరుగు మాత్రం తీస్తూనే ఉన్నారు. ఇది ఇలా ఉంటే కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం శివారులో సాయి రెడ్డి అనే రైతు తన ధాన్యం బోర్లం మార్కెట్ కమిటీకి అమ్మడానికి సిద్ధం కాక, ధాన్యం తేమశాతం చూడడానికి సంబంధిత శాఖ అధికారులు సోమవారం వచ్చారు. వారి వద్ద రెండు తేమశాతం యంత్రాలు ఉన్నాయి. ఒకే చోట ఒకే ధాన్యం తీసుకొని రెండు తేమశాతం యంత్రాల్లో వేసి తేమశాతం చూడగా ఒక యంత్రంలో 17.7 శాతం తేమ ఉన్నట్లు చూపెడుతుండగా, మరొకటి 20.4 శాతం తేమ ఉన్నట్లు చూపడం పట్ల అన్నదాతలు తేమశాతం మిషన్ల పనితీరుపై తీవ్రంగా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకే చోట ఉన్న ధాన్యం ఒక యంత్రం ఒక విధంగా తేమ శాతం చూపిస్తుండగా, మరొకటి ఎక్కువగా తేమ శాతం ఉన్నట్లు చూపడం వెనుక అంతర్యం ఏమిటని అధికారులు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఒకే చోట అధికారులు తీసిన ధాన్యం ఒక్కొక్క యంత్రంలో ఒక్కొక్క రకంగా తేమశాతం చూపడం వల్ల రైతులు మండిపడుతున్నారు.తేమశాతం యంత్రాల పనితీరు ఇలా ఉంటే, కొలతల మిషన్ పరిస్థితి ఏ విధంగా ఉందో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# తాజా మాజీ సర్పంచ్ ల అరెస్ట్



**చందుర్తి మండలం.తెలంగాణ పత్రిక. నవంబర్ 04**తెలంగాణ వ్యాప్తంగా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే .సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్లి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న తాజా మాజీ సర్పంచ్ లు.కానీ అన్ని మండలం జిల్లాల్లో ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేసి వివిధ స్టేషన్లకు తరలించారు. అప్పులు తెచ్చి కుప్పలు చేసి గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు.ఆయా పనులకు సంబంధించి బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వస్తున్న మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం సరికాదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు 10 నెలల నుండి తిరుగుతున్నారని అయినా పట్టించుకోలేదని,అరెస్ట్ లకు భయపడేది లేదని ఈ సందర్బంగా వారు చెప్పుకొచ్చారు.

# జపాన్ సకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి మంచిర్యాల విద్యార్థిని ఎంపిక

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




భారత ప్రభుత్వం, సెక్రటరీ ఆఫ్ ఎడ్యుకేషన్-న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో జపాన్‌లో నిర్వహించే సకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి మంచిర్యాల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యాసింగ్ ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి విద్యార్థినికి నగదు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు జపాన్‌లో జరుగన్ను సకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థిని ప్రయాణ ఖర్చులు, వసతి అన్ని సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని, విద్యార్థిని సొంత ఖర్చులకు గాను సాదుల ప్రవీణ్ కుమార్-వనజ దంపతులు అందజేసిన 5 వేల రూపాయలు, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు అందించిన 2 వేల రూపాయలు, కస్తూరిబా బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి స్వప్న అందించిన 2 వేల రూపాయలతో కలిసి మొత్తం 9 వేల రూపాయలను విద్యార్థిని విద్యాసింగుకు అందించడం జరిగిందని తెలిపారు. విద్యాసింగ్ చిన్న వయసులో అద్భుత అవకాశాన్ని చేజిక్కించుకుందని, అంతర్జాతీయ సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో పాల్గొననుందని, అక్కడ విశిష్టతలు, నూతన ఆవిష్కరణలను పరిశీలించి తన తోటి విద్యార్థులందరికీ తాను నేర్చుకున్న అంశాలను వివరించాలని తెలిపారు. ఈ పర్యటనలో శాస్త్రవేత్తలతో ముఖాముఖి, చర్చలలో పాల్గొనడం, స్పేస్ స్టేషన్, సైన్స్ కేంద్రాలను వీక్షించి, వారు కనుగొన్న సైన్స్ విషయాలను నేర్చుకోనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, కస్తూరిబా బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## -రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

## -ప్రజావాణికి 50 ఫిర్యాదులు



**ఇబ్రహీంపట్నం నవంబర్ 04 (తెలంగాణ పత్రిక):**-ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ%-%43,ఇతర శాఖలకు -07 మొత్తం 50 దరఖాస్తులు అందాయి అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహాశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# టి ఎన్ జి ఓ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా నాగవెల్లి రంజిత్ కుమార్.

## తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అధ్యక్షులుగా రంజిత్ కుమార్ ఎంపిక

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 4( తెలంగాణ పత్రిక)**తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్( టి పి ఎస్ సి ఓ) రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా నాగవెల్లి రంజిత్ కుమార్ ఎన్నికయ్యారని టి ఎన్ జి ఓ రాష్ట్ర అధ్యక్షులు ,తెలంగాణ ఉద్యోగుల జాక్ చైర్మన్ మారం జగదీశ్వర్ ప్రకటించారు.టి ఎన్ జి ఓ భవన్ -నాంపల్లి హైదరాబాద్ లోజరిగిన ఎన్నికల్లో గెలుపొందారని ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది, ప్రస్తుతం ఆయన కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శి గా పని చేస్తున్నారు.గత 18 ఏళ్లుగా జిల్లా మరియు రాష్ట్రంలో ని పంచాయతీ కార్యదర్శుల సమస్యల పై అనేక పోరాటాలు చేయడం,వారి కుటుంబాలకు అండగా ఉంటున్నారు. వారి పోరాటానికి గుర్తింపు గా జిల్లా అధ్యక్షులు గా, రాష్ట్ర నాయకులుగా కూడా గతంలో పని చేయడం జరిగింది.రాష్ట్ర నాయకుడుగా



మరోసారి ఎంపిక కావడం పట్ల మహబూబాబాద్ జిల్లా టి ఎన్ జి ఓ అధ్యక్షుడు లు వడ్డెబోయిన టి జి ఓ అధ్యక్షులు ఎండి రఫీ మరియు జిల్లాలో ని పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేసారు

# పకడ్బందీగా కులగనన సర్వే నిర్వహించాలి

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి ఎంపీడీవో స్వరూప.





**కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 04. (తెలంగాణ పత్రిక.)**కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలోని రైతు వేదిక నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పై ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి ఎన్యుమరేటర్లకు సూపర్వైజర్లకు అందరికీ ఎంపీడీవో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది దీనిలో భాగంగా నవంబర్ 6 7 8 తేదీలలో ఇండ్ల జాబితాను తయారు చేయడం మరియు తొమ్మిదవ తేదీ నుంచి సర్వే అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమానుల వివరాలు సేకరించి సర్వే చేసిన ప్రతి ఇంటికి యజమాని వివరాలతో కూడిన స్టిక్కర్ ఇంటి డోర్ కు అతికిస్తారు సర్వే నిర్వహణ సమయంలో అధికారులు ఎలాంటి పొరపాటు లేకుండా కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ఇంటి వివరాలు నమోదులో ఆయా కుటుంబ సభ్యుల పేర్లు వారి పని చేసే వివరాలు మరి వయస్సు ఆధార్ నెంబర్లు ఫోన్ నెంబర్లు వారి వైవాహిక స్థితి విద్యార్హతలు వారికి సంబంధించిన భూమి వివరాలు ఇలా మొత్తం 56 ప్రశ్నలతో కూడినటువంటి ఫార్మాట్ ని బుక్ లైట్ లో సూచించిన విధంగా కోడ్స్ నమోదు చేస్తూ ఫార్మాట్ నింపవలసిందిగా ఎన్యుమరేటర్స్ కి తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి చరణ్ దాస్ తాసిల్దార్ రమేష్ వివిధ గ్రామాల సూపర్వైజర్లు.హాజరవడం జరిగింది.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాలయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కార్తీకమాస దీపోత్సవం




**కొమురవెల్లి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):**సోమవారం కార్తీకమాసం మూడవ రోజు ప్రదోశ కాలంలో శ్రీస్వామి వారి సన్నిధి మహమండప ఆవరణలో దీపోత్సవంలో భాగముగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు దీపాలు వెలిగించి ధన్యులయ్యారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధానాఅర్చకులు, అర్చకులు శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తుల ఎదుట ప్రత్యేక పూజలు జరిపి దీపప్రజ్వలన చేసి భక్తులద్వారా దీపోత్సవం జరిపించారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి మహాదేవన్ మల్లికార్జున్ సహా కార్యనిర్వహణాధికారి, స్థానిక ఎస్సై రాజు, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొని అన్నీ సమకూర్చి భక్తులకు సేవలందించినారు. అనంతరం కార్యక్రమంలోపాల్గొన్న సుహాసినులందరికి తాంబూల ప్రసాదములు అందించారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న మేడిపల్లి పోలీస్ సిబ్బంది

## అభినందించిన జిల్లా ఎస్.పి, డి.ఎస్.పి, సి.ఐ




**మేడిపల్లి, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెటుపల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఈ రోజు ఉదయం మేడిపల్లి కేంద్రంలో పి.ఎన్.ఆర్ గార్డెన్ వద్ద గంజాయి తరలిస్తున్న నిందితుడు సయ్యద్ యూసుఫ్ (22) జగిత్యాల పట్టణం ఉప్పరిపేటకు చెందిన వ్యక్తిని మేడిపల్లి పోలీస్ ఎస్సై శ్యామ్ రాజ్ సిబ్బంది అనిల్ కుమార్, చంద్రశేఖర్, భగవాన్ లు పట్టుకొని అరెస్టు చేసి, నిందితుడి వద్ద నుండి 165 గ్రాముల గంజాయి, ఒక స్కూటీ, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని మేడిపల్లి, భీమారం మండల పరిసర గ్రామ ప్రజలకు, యువతకు, ఎవరు కూడా చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, వాటికి అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఎవరైనా గంజాయిని త్రాగిన, కొన్న, అమ్మిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా గంజాయి గురించి ఎవరైనా సమాచారం తెలియజేస్తే వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలపడం జరిగింది. గంజాయి నిందితుడిని పట్టుకున్న మేడిపల్లి ఎస్సై శ్యామరాజ్, సిబ్బందిని, ఎస్.పి అశోక్ కుమార్, మెటుపల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వర్ రావు, సి.ఐ సురేష్ బాబు అభినందించారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 4:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం లోని గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ నూతన గృహప్రవేశం చేయగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. మర్రి శ్రీనివాస్ మరియు తన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో నిండు నేరాలు చల్లగా ఉండాలని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దీవించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దొమ్మాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుబండారి బాల్ రెడ్డిసద్ది లక్ష్మారెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సాహెబ్, గోగూరి శ్రీనివాస్ రెడ్డి, పందిర్ల సుధాకర్, కేతిరెడ్డి జగన్ రెడ్డి, మేడిపల్లి దేవానందం, షేకు గౌస్ బాయ్, చీటి లక్ష్మణరావు, వర్స కృష్ణారి, గుండారపు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## - రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట నవంబర్ 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణానికి చెందిన బొలుగొడ్డు సుకన్య - కుమారస్వామి దంపతుల కుమారుడు అశోక్ కుమార్ - రమ్య శ్రీ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డిఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి జె వై ఎం అచ్చ దయాకర్ , యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విష్ణున్ , బీజేపీ నాయకులు సామల ప్రవీణ్ ,యువ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమ భవాని శంకర్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు...

# కోటిలింగాల దేవస్థానం లో గోదావరి హారతి....





తెలంగాణ పత్రిక (వెల్గటూర్) నవంబర్ 4శ్రీ కోటేశ్వర స్వామి దేవస్థానం కోటిలింగాల గ్రామం వెల్గటూర్ మండలం జగిత్యాల జిల్లా యందు ఈరోజు కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని దేవాదాయ శాఖ ఉన్నత అధికారులు ఆదేశానుసారం దేవాలయంలో దీపోత్సవ కార్యక్రమం మరియు మహా గోదావరి హారతి నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు ఎం రాజమౌళి గారు కార్యనిర్వానాధికారి అర్చకులు సిబ్బంది మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు